ఆంధ్రసచిత్రవార
పత్రిక

కూరలు కూరలు అన్నీ కూరలే!



9-8-'63
25 నయాపైస



షన్ మా జీలా నాజ్.

ఉత్తరాలు

ముఖచిత్రం

కొన్ని వారాలపాటు ముఖచిత్రంగా సినిమా తారల ఫొటోలు ప్రచురించటం కన్న దేవతల యొక్క ఫొటోలు ప్రచురించటం నా అభిప్రాయం.

నాగరాజ్ (బళ్లారి)

*   *   *

2—8—63 తేదీ ఆంధ్రసచిత్రవార పత్రిక యందు ముఖ చిత్రంగా వేసిన సాధన 'ఎక్సలెంట్'గా ఉన్నది. మొదట దానిని చూసి ఆమిళతార ఎమ్. ఎన్. రాజం అని పొరపడ్డాను నేను తరువాత హిందీతార 'సాధన' అని తెలిసింది.

గుండుమళ్ల వెంకటరామారావు (శ్రీకాకుళం)

*   *   *

ప్రసిద్ధతార కుమారి జమున ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా మున్నది. చాలా బాగున్నది. జమున ఏ ఫోజులో చూచినా చాలా బాగా కన్పించుతున్నది. కుమారి జమున నా యిష్ట తార.

శ్రీమతి పి. ఆర్. మాల (పొంపేట)

కథలు

"మృదంగ" గారు రచించిన "తొలగిన స్వర్గం" కథలో దిగువ విషయాలు కొంచెం అసందర్భంగా అగుపిస్తున్నాయి.

1. ఎల్. డి. గుమాస్తా స్కేలు స్టేజి 96 ఎలా వచ్చింది. (ఆరంభంలో) కృష్ణారావు బి. ఎ వాడు కాబట్టి అలవెన్సుల మినహా జీతం వందతో ఆరంభం అవాలి.

2. మేకలు పువ్వులని "అందులోనూ ఒకరి తలలోనివి" చోరవచేసి సంపాదించి తినటం అన్న విషయం యదార్థానికిగాని .... కథలలో గాని ఇంత వరకు వినలేదు... కనలేదు. పై రెండు వేసు అన్నట్టు అసహజంగానే ఉన్నాయని మీరూ ఏకీభవిస్తారా .... ?

ఆర్. వి. సుబ్రహ్మణ్యం (శ్రీకాకుళం)

*   *   *

మూరెళ్ల హనుమంతరావుగారు వ్రాసిన "సౌంసింగు" అను కథ చదివిన పిమ్మట ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోయాను. ఈవారం ప్రచురించిన కథలలోకెల్లా ఈ కథ నన్నెంతో ఆకర్షించినది.

ఎస్. నరసింహారావు (తిరుమల)

ఉత్తరాల్లో

ఉత్తరాలలో పంచ భూతాలు, పంచ పాండవులు, ద్రౌపదులు, ప్రబుద్ధులు, అందరు ఎందు కొస్తున్నారు ? ఇలాంటి ఉత్తరాలు ఎందుకు వ్రాయాల్సొచ్చిందో అర్థంగాదు.

సూర్యనారాయణ (విజయనగరం)

నక్షత్రకుని ననుగుడు

మన రాష్ట్రపతి డా. రాధాకృష్ణగారు మధుర దేవాలయ కుంభాభిషేక మహోత్సవ ప్రయాణము గూర్చి నక్షత్రకుడుగారు ననిగిన ననుగుడు నిజంగా అలనాడు హరిశ్చంద్రుని నక్షత్రకుడు ననిగినట్లుగానే ఉన్నది (12—7—63 పత్రిక). మనది సెకులర్ రాజ్యం అన్నారు. మన దేశంలో అన్ని మతాలూ సమాన గౌరవంతో ఉన్నమాట వాస్తవమే ! హిందువులకు మత సహనము ఎక్కువ. ఎదుటి మతాన్ని గూర్చి అసహనంగా ఏ హిందువుడూ ప్రవర్తించడు. స్వతంత్ర భారతదేశంలో భారతీయుడు తన దైవాన్ని దర్శించడానికి కూడా పన్ను చెల్లించవలసి వస్తోంది. మన భారతదేశంలో అన్ని మతాలూ సమాన మైనప్పుడు ఈ మతం ఒక్క దానిమీదనే ఎందుకు విధించాలి ? అయినా భారతీయులు సహనంతోనే అంగీకరించారు. ఏ వ్యక్తికైనా వారి వారి మతాభిమానం పోదు. పోకూడదు ! కాని మత సహనం మాత్రం ముఖ్యం ! అటువంటప్పుడు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణగారు ఒక హిందువుగా దేవదర్శనానికి వెళ్లడంలో తప్పేమిటో బోధపడ లేదు. నక్షత్రకుడుగారి ననుగుడు చూస్తే అసలు హిందూదేశానికి యీ పేరే సూర్చేయ లేమో ననిపిస్తోంది. ఎందుచేతనంటే ఈ పేరు ఒక మతాన్ని సంబోధిస్తోంది గనుక. అసలు ఆ సెకులర్ అనే పదంవల్లే గొంతునొప్పి వచ్చిందేమో ! కొంచెం సరిగ్గా ఆలోచించి చూస్తే ఆ నొప్పి పోవచ్చు. ఏమైనా నక్షత్రకుడు గడుసు ఏవిధంగానైనా ననగవచ్చు.

చర్ల గోపీకృష్ణ (కుర్దువాడి) ★

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు.
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
*
శుక్రవారం: 9-8-63
శోభకృన్నామ సం॥ శ్రావణ మాసం॥ బహుళ చవితి
సంపుటము 55 సంచిక: 49
స్థాపితము:
1908
*
ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా. రూ. 13.00 ఇతర దేశాల ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు- రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)
*
విడిప్రతి: 25 న.పై.
సంవత్సర చందా: 13-0-0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



నటి సుజాత. (ఫొటో: ప్రభాకర్)

మనలోమాట

ఈ వారం కూడా తెరమీదకే వెళ్లాము! శ్రీమతి అంజలీదేవితో ఇంటర్వ్యూ వ్యాసం వెయ్యడం ఇప్పటికి కాని వీలు కాలేదు.

* * *

వచ్చేవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక బాల బాలికలకు ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. శ్రీ జయదేవబాబు వేసిన ఒక బొమ్మల కథ, చిన్నపిల్లల కథ ఒకటి, దశావతారాల ప్రత్యేక ఫొటో శీర్షిక - దానిని సేకరించినవారు ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకు సుపరిచితులే కాని, పేరు ఇప్పుడు తెలుపడం లేదు!- ఇంకా బొమ్మల నుడికట్టు మొదలయిన శీర్షికలు ఈ సంచికలో ప్రచురిస్తున్నాము...ఇవిగాక తెరమీద-తెర వెనుక, సీరియల్ కథలు మొదలైన మామూలు శీర్షికలన్నీ సాధ్యమైనంతవరకూ వేస్తాము.


* * *

ఈ వారం వనితాలోకంలో పప్పుకూరలకు సంబంధించిన రకరకాల కూరల గురించి, వి. హేమలతా కైలాసంగారి వ్యాసం ఒకటి వేశాము. అది మా పఠితలకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము.

ఇక రెండో వ్యాసం 'శ్రీవారి తత్వం తెలుసుకోడం ఎలా?' అనేది మా పఠితలకు ఎంత ఉపయుక్తంగా ఉంటుందో మేము ఊహించలేము.


* * *

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో 'తామర కొలను' 'వెండి మబ్బు' నవలలేగాక యితరమైన కొన్ని కథలను కూడా రచించిన ప్రఖ్యాత కన్నడ రచయిత్రి 'త్రివేణి' (శ్రీమతి అనసూయ) గారు మైసూర్ ఆస్పత్రిలో బిడ్డను కని; జూలై 29వ తేదీన కీర్తిశేషులయ్యారు. 'శర్వాణి' అనువాదాల ద్వారా పాఠకులకు సుపరిచితులైన యీ రచయిత్రి కన్నడంలో 20 నవలలు రాశారు. 'తామరకొలను' నవలకు సాహిత్య అకాడమీ అవార్డు కూడా వచ్చింది. త్రివేణిగారి భర్త శ్రీ ఎస్. ఎన్. శంకర్‌కు వారి కుటుంబానికి మా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నాము.



'ఏమబ్బీ! ఏం వ్యాధి కుదరాలని నువ్వు యోగాభ్యాసం చేస్తున్నావు?'
'ఆకలి బాధ కుదరాలని స్వామీ!'

విషయానుక్రమణిక


నిర్బంధ పొదుపు
మీద వినోబా
విసురు...!
తాత్కాలిక
బంధం
కలిసి కట్టుగా
వుండాలి!
ఆమాట
కాస్త మీవాళ్ళ
కూడా చెప్ప
రాదుటండీ!

వాయిస్ ఆఫ్ అమెరికా రేడియో ఒప్పందం
కేంద్ర వ్యవసాయ సంఘం తొలి నివేదిక

శ్రీ కృష్ణ

గుప్తా—శాస్త్రి, కైరాన్—నహార్‌ల బలాబల పరీక్ష, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం, 'వాయిస్ ఆఫ్ అమెరికా'—అంటే ఎక్కువ శక్తి వంతమైన మీడియం వేవ్ ట్రాన్స్మిటర్‌కై ఒప్పందం—ఈవారం ఇక్కడ పదిమంది మాట్లాడుకునే విశేషాలు.

'వాయిస్ ఆఫ్ అమెరికా' వాళ్ళు వాళ్ళ రేడియోలో మనని ప్రచారం చేసుకోనిస్తున్న కాలంకు బదులుగా మన మీడియమ్ వేవ్ ట్రాన్స్మిటరును వాళ్ళకు ఒప్పచెప్పటం ఈ ఒప్పందం ఉద్దేశ్యం. ఇలాంటి విశేషం మనకు స్వాతంత్ర్యం రాకముందు కాని, వచ్చింతర్వాత కాని జరగటం ఇదే మొదలు. ఈ ఒప్పందం ఏ పద్ధతులపైన జరిగింది ఏవిధంగా ఇంతకాలదాకా వచ్చింది, ప్రభుత్వం వివరించకపోవటంవల్ల, తమకు తోచినట్లు వూహాగానాలు చేసేందుకు ప్రజలకు, పత్రికలకు అవకాశం కలిగించినట్లయింది. ఒక రకమైన వార్తను బట్టి ప్రధాన మంత్రి పూర్తి ఆమోదం మీదనే ఈ ఒప్పందం జరిగిందని చెప్పాలి. తాను అతి మురిపెంగా పెంచుకొంటున్న తటస్థ విధానమనే 'పంచకళ్యాణికి' వావు దెబ్బగా తయారయ్యే ఈ ఒప్పందానికి ప్రధానమంత్రి ఎలా అంగీకరించినట్లు? ఈ లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక.

మరి రష్యాకు గూడా ఇలాంటి ప్రతిపాదనే చేసిందంటున్నారు. అంటే ఉదాహరణకు కలకత్తా ఆకాశవాణి కేంద్రం రోజూ ఓ మూడు గంటలపాటు అమెరికా ప్రచారానికుపయోగిస్తే, మరొకటి (ఇదీ ఉదాహరణకే సుమండీ) ఏ కొచ్చిన్ కేంద్రమో రష్యా ప్రచారానికుపయోగిస్తుందన్న మాట. అంటే భారత గడ్డమీద లోలోపల కుమ్ములాట ప్రారంభమవుతుందన్న మాట.

ప్రసార సమాచార శాఖ ఉపమంత్రి ఇటీవల నాగపూర్, హైదరాబాద్‌లలో పత్రికా విలేఖర్లతో గోష్ఠి జరిగినప్పుడు, పై ఒప్పందం పొదుపు కారణం దృష్ట్యా చాలా అవసరమంటూ సమర్థించారు. సిద్ధాంతరీత్యా ఈ ఒప్పందానికి ప్రతిఘటన ఎదురౌతుందని ఆ మహాశయుడు చేసిన ప్రకటన ప్రధాన మంత్రి బుర్రలో కాస్త కొత్తదనాన్ని కలిగిస్తుందేమో! అయినా పొదుపును గూర్చి శ్రీ కేస్కర్ పాఠం చెప్పట మేమిటి! ఆయన ఇటీవలనే సకుటుంబంగా ఒక మూల నుంచి ఇంకో మూలకు మొత్తంమీద దక్షిణ భారత దేశమంతా పర్యటించి వచ్చాడు. అసలాయన ఇప్పటికి మూడుసార్లు దక్షిణాదిని, పాపం ఒక్కొక్కసారిగా మాత్రం మన దేశంలో తూర్పు, పశ్చిమ, మధ్య భారతాలకుపోయినా కాశ్మీర్‌ను దర్శించకుండా వచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రదక్షిణాలు చేసే ఉపమంత్రులలో ఈయనకే అగ్రతాంబూలం.

వరే మళ్ళీ ట్రాన్స్మిటరు ఒప్పందానికి వద్దాం.

55 వ పేజీ చూడండి



మాస్కోలో అణ్వస్త్రపరీక్షల నిషేధంపై జరిగిన చర్చల సందర్భంలో తీసిన చిత్రం. చరిత్రాత్మకమైన ఒప్పందం ఈ చర్చలద్వారా చేకూరింది. అమెరికన్ ప్రతినిధివర్గం నాయకుడు అవిరెల్ హారిమన్ ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు —యు. పి. ఐ]

సరాగమాల

వి ఎ కె రంగారావు

కృష్ణజయంతి సమయానికి కృష్ణ గీతాలు.

"రాధ హృదయం రాగ నిలయం
మాధవుని దేవాలయం
పరవశించే రాధ పిలుపు
ప్రేమ జగతికి మేలుకొలుపు
సుధలు చిలికే రాధ పలుకు
పృధివితే పన్నీటి చినుకు
కధలు తెలిపే రాధ కనులు
మధుర భావాల గనులు
సోయగాల రాధ హాసం
సృష్టికే నీ రాజ్యం
ప్రణయ మంతా రాధ స్వంతం
రాధయే మాధవుని స్వంతం
సాటిలేనిది వారి బంధం
ప్రేమనే ఆదర్శ గ్రంధం."

ఇంత చక్కటి సాహిత్యం అన్నిరకాల పాటలు

నా మ రూ పా లు -12



అసలు చిత్రం ఆంధ్ర సచిత్ర వారపత్రికకై తీసినది.

వినవచ్చే సినిమాలలోనే అరుదు. ప్రైవేటు రికార్డు లలో ఇంకా అరుదు. కాబట్టి ఇటువంటి పాటలు ప్రైవేటు రికార్డులుగా యెప్పుడైనా విడుదల అయితే సంబరం చేయాలనిపిస్తుంది. పై పాట, క్రిందిపాట కొలంబియా వారికి జానకి పాడింది. జి. ఇ. 37539 రచన రాజశ్రీ. సంగీతం ఎమ్మెస్ శ్రీరామ్.

పై పాట వరుస బారుకేసి రాగంలో మద న్మోహమని ఒక మన్మోహన కృతికి దగ్గరగా నున్నది. అయినంత మాత్రాన దీని అందానికేమీ కొదవ రాలేదు. శ్రీరామ్ ఈమనివారి నీడన పొందిన ఫక్తు శాస్త్రీయ శిక్షణ ఈ రాగపు కమ్మని ఛాయల్లో గుబాళిస్తున్నది. కాని దీనికి ప్రత్యేకంగా శ్రీరామ్‌ని అభినందించనవసరంలేదు. ఇంత అంద మయిన సాహిత్యానికి ఈదురుగాలిని వరస కట్టి మన్నా ఇంపుగానే కదుతుంది. ఇక రచనకు కూడా రాజశ్రీ గురించి గొప్పగా చెప్పుకోనవసరంలేదు. రాధాకృష్ణుల మధుర బావం మనసులో స్పదించాలే గాని, ఆ స్పందనకు తగిన అందాల మాటలు పాటగా అవే అమరుతాయి.

రెండవ ప్రక్క కూడ సాహిత్యం ఉత్తమంగా ఉంది. రాజశ్రీయే.

"యమునా తీరాన నీ వేణుగానం
ఎద కదిలించేటి ఎనలేని మధురం"

మంచిదే. ఆ మాధుర్యాన్ని వర్ణించ శుష్క ప్రయత్నం చేయక యెనలేని దన్నాడు కవి. ఇం తటి చక్కటి పలుకులే ఈ పాట అంతటా వినిపిస్తాయి

"మృదువీక్షణం జాబిలి కిరణం
నీ శుభ చరణం నీ రాధ శరణం"

ఇంత ఆహ్లాదకరంగా వ్రాయబడిన ఈ పాటకు నిండుగా, హృదయ మయూరం పురివిప్పి ఆనంద నృత్యం చేసే రాగిణి వరుసను అమర్చిన శ్రీరాం అభినందనీయుడు ఒకొక చరణం మధ్యనున్న హాద్య సరళిని వింటుంటే మనసే మద మరా ళమై మందగతుల నాడుతుంది. వసంత కోకి లమై కంఠమెత్తి పాడుతుంది. తప్పక విని ఆనందించవలసిన రికార్డు.

మొదటిపాటకు జానకి యెంచిన శ్రుతి కొంచెం యెక్కువైంది. అంటే ఆమె కంఠానికని లేదు. అసలు ఆమెకు హెచ్చైన శ్రుతి ఉండ టమే అసంభవం అనిపిస్తుంది. అంతటి స్థాయిలో కూడ అవలీలగా ఆమె కంఠం లీలలు చూపు తుంది గనుకనే ఒకోసారి అవసరమైన దానికన్నా ఓ శ్రుతిపైనే పాడటం అలవాటైనది కాని యెంత తారస్థాయికి వెళ్లినా తొట్రుపడటం గాని, తడుముకోవటంకాని, ఆయాసపడటం గాని ఉండదు. రెండవ పాటలో ఈమె గళ మధు రిమ ఎల కోయిల పిలుపులో, చిన్నతనంపు ప్రావులో, అంటూ మామిడి చిగురు వగరుతో పోల్చవచ్చును అన్నిరకాల అందాలు ఆనందాలు ఇందులో దాగి ఉన్నాయి.

పై రెండుపాటలు వ్రాసిన రాజశ్రీ కొన్ని నెలల క్రిందట విడుదలైన "పరువు ప్రతిష్ఠ"లో "ప్రభుగిరిధారి" "ఇలా ఇలా జీవితం" పాటలు వ్రాశారు. ఇప్పుడు మన కవసరమైనది "ప్రభు గిరిధారి" అన్న భజన.

ఈ పాటను పెండ్యాల పీలూరాగ పరిమళ భరితం చేయగా ఆ పరిమళాన్ని కుసుమ కోమలంగా

తవ స్వన మధురిమతో వెదజల్లింది సుశీల. పీలూ రాగంలో హిందూస్థానీ భజనలు, ముఖ్యంగా మీరావి, చాలా ఉంటాయి. భక్తిగీతాలకు ఈ రాగం చాల అనువుగా ఉంటుంది. ఈ పద్ధతిలోనే పెండ్యాల పై భజనకు వరస వేశారు. పెండ్యాలే పీలూతో మరొక రాగాన్ని కలిపి కొంత శృంగారాన్ని ధ్వనింపజేశారు. ఆ పాట యేదో గుర్తు ఉందా ? "తిమ్మరుసు"లోని "లీలా కృష్ణ నీ లీలనునే తెలియనుగా" అన్నది.

ఈ "ప్రభుగిరిధారి" పాటలో శృంగారం యేమాత్రంలేదు. అంతా నిర్మల భక్తి భావమే. రాజశ్రీ రచనలోగాని, పెండ్యాల వరసలోగాని అనవసరమైన నగిషీలు లేవు. ఈ నిరాడంబరత సన్నివేశానికి యెంతైనా తగి ఉన్నది. నిరాశల నిశిలో అల్లాడుతున్న ప్రాణి భగవంతుని ఆసరా కోరేటప్పుడు భాషాభేషజానికిగాని సంగీత శాస్త్రానికిగాని ప్రాధాన్యత నివ్వరు. ఈ భక్తి రసాన్ని మొదట్లోనే పర్యటించటానికని పెండ్యాల ఒకే ఒక సంగతిని ఆదిలోనే పెట్టారు. "గిరిధారీ" అన్న తరువాత. అక్కడ సుశీల కంఠంలోను నిండిన తీయందనం.

"కండ చక్కెరకులేదు పిండి వెన్నెలకు లేదు
ఎండు ద్రాక్షలో లేదు కొండతేనియలో రాదు"

పోల్చితే ఆ భక్తి భావంతోనే, మీరా హృదయంతోనే పోల్చాలి. ఆమె కంఠానికి అలానే విలువ కట్టాలి. రెండవ ప్రక్క అతి సాధారణమైన పాట ఉంది.

* * *

"అనురాగం" చిత్రంలో భానుమతి నాలుగు పాటలు పాడింది. నాలుగేళ్లపాటు ఆమె పాటలు వినాలని ఉవ్విళ్లూరుతున్న ఆంధ్ర ప్రజానీకం పుణ్యం పండింది. సన్నివేశానికి తగినట్లు ఆత్రేయ వ్రాసిన "ప్రేమపిచ్చి" ఒక పాట. దీనికి రెండవ ప్రక్క 'సన్నజాజి తీవలోయ్' జతపరచి ఒక రికార్డుగా విడుదల చేశారు. నెం. ఎన్. 6977. మరొక రికార్డులో ఒక ప్రక్క రెండు భక్తిగీతాలు, వాటి వెనుక మరల "సన్నజాజి తీవలోయ్" వేసి నెం. 69778గా విడుదల చేశారు.


భక్తి గీతాల్లో మొదటిది "శరణంభవ కరుణామయి కురుదీన దయాళు." ఇది శ్రీ నారాయణ తీర్థులవారి రసమయ రచన శ్రీ కృష్ణలీలా తరంగిణి లోనిది. ప్రజల నోటనున్న దేవగాంధారి రాగంలనే భానుమతి ఈ పాటను ఆమె స్వంత మాధురులు కొన్ని లేకపోలేదు. రెండవ భక్తి గీతం శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల రచన. భూపాల రాగంలో ఉన్న మేలుకొలుపు, "విన్నపాలు వినవలె వింతవింతలు, పన్నగపు దోమతెర పై కెత్తవేలయ్యా" అన్నది. ఈ పాటను పదేళ్లకు ముందే రేడియోలో భానుమతి పాడింది. అప్పట్లో ఈ పాటకు వరస శ్రీ బాలాంత్రపు రజనీ కాంతారావు కట్టినట్లు గుర్తు. మేలుకొలుపు గనుక భూపాల రాగంలో వీరే చేశారో, లేక ఈ రాగం అన్నమయ్య కీర్తనల లోనే సూచింపబడి ఉందో తెలియదు.

ఈ పాటలు రెండూ జనబాహుళ్యంలో ఉన్నవే భానుమతి మరల సినిమాలో పాడినందువలన మరింత


49 వ పేజీ చూడండి



"అమరశిల్పి జక్కన్న' లో సరోజాదేవి.




స్టాకిస్టులు: మెస్సర్స్ ధర్మపిర్ అండ్ కం., ముదునూరువారి వీధి, గాంధీనగరం, విజయవాడ-3.





పరిమళ జవాజి మరియు జాస్మిన్ అగరు బత్తీలుకూడ ఆహ్లాదము కలిగింపగలవు.





NAVIN






నగరంలో రాష్ట్రపతి మకాం:
ప్రాజెక్టుల శంఖుస్థాపనకై ప్రధాని రాక

ఉత్సవాలు, ప్రారంభోత్సవాలు, రజతోత్సవాలు, సమ్మేళనాలు, సంరంభాలు ఇవి ఈనాటి రాజధానిలో విశేషాలు. అందులోనూ, వీటిలో పాల్గొన్నవారు, అధ్యక్షత వహించినవారు, ప్రారంభించినవారు సామాన్యులుకారు. అతిరథులు, మహారథులూను, అందువలన కూడా, వీటికి ప్రాముఖ్యత హెచ్చింది. స్థాయి పెరిగింది. భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు, హైదరాబాదులో మూడు వారాలపాటు మకాం చెయ్యటానికి విచ్చేసి ఉన్నారు. బొలారంలో ఉన్న రాష్ట్రపతి నిలయం, వారి అధికార నివాసం. వారు వచ్చిన మర్నాడే భారత రిపబ్లిక్ ప్రధాన మంత్రి, పండిట్ జవహర్‌లాల్ వచ్చారు. కేంద్ర మంత్రులయిన లాల్‌బహదూర్‌శాస్త్రి, బెజవాడ గోపాలరెడ్డి గార్లుకూడా హైదరాబాదుకు తప్పనిసరిగా వచ్చారు. ఇక రాజధానిలో కావలసినంత హడావుడి. కార్యక్రమాల వత్తిడితో అందరూనూ సతమతమయి పోతున్నారు. పండిట్ నెహ్రూ వచ్చి రావటంతోనే వూపిరి ఆడని కార్యక్రమాలు, సాలార్‌జంగ్ మ్యూజియమ్ నూతన భవనాలకు శంకు స్థాపన చెయ్యటం, ఆ నాడే సాయంత్రం పూట ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగానికి ప్రారంభోత్సవం. ఈ మధ్యలో తెలుగు విజ్ఞాన సర్వస్వం, ఏడవ సంపుటిని ఆవిష్కరించటం. పండిట్‌జీ వస్తున్నారని తెలిసి, ఆయన దర్శనం చేసుకోవటానికని, వీధులనిండా తండోపతండాలుగా జనం, ఈ నాడు కూడా గంటల తరబడి నిలబడిపోతున్నారంటే, ఆ వ్యక్తి యొక్క మహోన్నత మైన ఆకర్షణ, ఆయనపట్ల, ప్రజలకున్న గౌరవాభిమానాలు వ్యక్తమవుతున్నాయి. బాగా అలసిపోయి ఉన్నాడు. వృద్ధాప్యం బరువుగా ఆయన మీద కూర్చున్నట్లు కనిపిస్తోంది. అయినా సహజమైన తేజస్సు, గాంభీర్యం కుంగలేదు. ఉపన్యాసం చేస్తున్నప్పుడు మాత్రం, మనిషి బాగా నీరసించినట్లుగానే కనబడుతున్నాడు. నిమిషాలమీద యిక్కడ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఆంధ్ర ప్రజానీకాన్ని యెన్నాళ్లబట్టో ఆందోళన పెడుతున్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రారంభోత్సవం చెయ్యటానికి శంఖుస్థాపన చేయుటానికి ఇక్కడి నుంచి రైలులో బయలుదేరి వెళ్లారు. ఇది నిజంగా ఆంధ్రదేశానికి హర్షదాయకం.

ఇక రవీంద్ర భారతిలో రెండు రోజులపాటుగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఆంధ్రశాఖ రజత జయంతి మహోత్సవాలు అతి వైభవంగా జరిగినాయి. ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుంచి, హిందీ భాషాభిమానులు, ప్రచారకులు హాజరయ్యారు. ఇంకా, కేరళ, తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్నించికూడా, ప్రచారసభ తాలూకు సిబ్బంది కూడా వచ్చారు. ఎప్పుడో 1936 సంవత్సరంలో, హిందీ ప్రచారానికి ఆంధ్రశాఖ పని ప్రారంభించింది. యథాశక్తి ఇన్నాళ్లబట్టీ, భాషా ప్రచారంలో కృషి చేస్తూనే వస్తోంది. ఏటేటా ఏభైవేల విద్యార్థులదాకా, హిందీ ప్రచార సభ నిర్వహిస్తున్న వివిధ పరీక్షలకు, హాజరవుతున్నారంటే సామాన్యమైన విషయంకాదు. ఇది కేవలం హిందీ ప్రచారకుల నిస్వార్థ సేవకు, భాషా ప్రచార దీక్షకు నిదర్శనం, దీనికి వారెంతైనా అభినందనీయులు. ఈ నాడవుతే హిందీ భాష, అధికార భాష స్థాయికి వచ్చింది. దాంతో ఈ భాషకు విశిష్టమైన ప్రాముఖ్యత ఆపాదించబడుతోంది. ఇది సహజమే ! ఈ ఉత్సవాల్లో అనేక మంది ప్రచారకులకు సన్మానాలు చేశారు, ఎంతో మంది గంభీరోపన్యాసాలు చేశారు. హిందీ ప్రచార మండలి సమ్మేళనంలో, వివిధ ప్రతినిధుల అభిప్రాయాలు ఆమోదించబడిన తీర్మానాలు పరిశీలిస్తే, ఒక్క విషయం మాత్రం స్పష్టంగా స్ఫురిస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి హిందీ భాషమీద ఉన్నంత మోజు, ఆదరణ, హిందీ భాషా ప్రచారకుల మీద ఉన్నట్లు కనబడదు. ఇంతా కష్టపడి హిందీ పాఠాలు చెపుతుంటే, ఉపాధ్యాయులకు మాత్రం తగిన ప్రోత్సాహం అనుకున్నంతగా లభించటం లేదని తెలుస్తోంది. ఉత్సాహంతో హిందీ పరీక్షలు ప్యాసయినవాళ్లు తర్వాత ఏం చెయ్యాలో అర్థంకాక అయోమయావస్థలో ఉండిపోతున్నారు. కనీసం వీరు హిందీ పూర్తిగాను మరిచే పోకముందే వారికేదైనా భాషావ్యాప్తికోసం అవకాశం ఇచ్చి తీరాలి. లేకపోతే వీరు గడిపిన శ్రమంతా వృథాగా చివ్వరికి ప్రచారసభవారు ఇచ్చిన సర్టిఫికేట్లు మాత్రం మిగిలిపోతాయి.

ఈ విషయాన్ని ఈ ఉత్సవాలకు, అధ్యక్షత వహించిన, కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖా మాత్యులు లాల్‌బహదూర్ శాస్త్రి గారే ప్రస్తావించారు. పైగా హిందీ ప్రచారం ఇంకా బాగా జరగాలంటే, ఇప్పటికంటే ఇంకా యెక్కువ 'పీరియడ్స్' పెట్టాలని కూడా సూచించారు. ఇలాంటి ఉత్సవాలు జరిగే సందర్భంలో, ఏ సంస్థయినా, మంత్రి వర్యుల్ని ఆహ్వానించటం, చివ్వరకోదరఖాస్తు, ఆర్థిక సహాయం కోసం పెట్టుకోవటం రివాజు, అప్పుడేమో వారు, గంభీరోపన్యాసం చేస్తూ, ప్రభుత్వం, ఆర్థిక సహాయం చెయ్యటం మొదలు పెట్టిందంటే, సహజమైన సృజనాత్మక శక్తి నశిస్తుంది, అందువలన

—55 వ పేజీ చూడండి



హైదరాబాద్‌లో ప్రధాని శ్రీ నెహ్రూ సాలార్‌జంగ్ మ్యూజియం చూసినప్పటి చిత్రం

కథ కాని కథలు

తమ్ముని తెలివి

మేము అనగా లక్ష్మణ్, లాల్, వెంకట్, ముగ్గురము హాస్టలులో ఒకే గదిలో వుంటున్నాము. ఒకరోజు సాయంత్రము ఆరు గంటల వేళ హాస్టలులో కరంటుపోయినది. ఎనిమిదిగంటలవరకు చూచి, యింక ఈ రాత్రికి కరంటు రాదనుకుని క్రొవ్వువత్తులు వెలిగించుకుని చదువుకుపక్రమించినాము. ఆరోజు బాగా ఉక్కపోస్తూంది. అంతలో మా నాన్నగారూ తమ్ముడు మా గదికి వచ్చినారు. వచ్చి కూర్చున్న తర్వాత మా తమ్ముడు "అన్నయ్యా ఉక్కపోస్తూంది. ఫాను వెయ్యరా" (మా గదిలో టేబిల్ ఫాను ఉంది) అన్నాడు మేమంతా నవ్వు మొహాలు పెట్టి వాణ్ణి చూస్తున్నాము.

వాడు మా ముఖాలు చూచి ఏదో తెలుసుకున్నట్లుగా 'మీరంతా ఎందుకు నవ్వుతున్నారో నా కర్థమయిందిలే' అన్నాడు. "ఎందుకు నవ్వుతున్నాము?" అని అడిగినాను. వాడు "ఫాన్ వేస్తే క్రొవ్వొత్తులు ఆరిపోతవని మీరు ఫాను వెయ్యలేదు. ఆ సంగతి తెలియక ఫాను వెయ్యమన్నానని నవ్వుతున్నారు మీరు" అన్నాడు.

గుడివాడ లక్ష్మణరావు (ఏలూరు)

* * *

నాథా!?

ఒకనాడు నేనూ, నా స్నేహితుడు నాథం, లింగపల్లిలోవున్న మా బావగారి రూమ్‌కు వెళ్లాము. నాథాన్ని అందరూ "నాథ్" అని పిలుస్తారు. మా బావగారికి ఒక డ్రామా కంపెనీ వుంది. మేము వెళ్లేసరికి రూమ్ ముందర నాథం స్నేహితుడు కలిసాడు. అతనితో మాట్లాడుతూ నాథం అక్కడే నిలబడ్డాడు.

నేను రిహార్సల్సు జరుగుతూంటే లోపలికెళ్ళి చూస్తూ కూర్చున్నాను. వారు శ్రీకృష్ణ తులాభారం డ్రామా ప్రాక్టీసు చేస్తున్నారు. సత్యభామ పాత్రధారిణి శ్రీకృష్ణుని "నాథా" అని సంబోధించగానే అక్కడ మాట్లాడుతూ ఉన్న నా స్నేహితుడు తననే పిలిచారనుకొని 'ఎందుకండీ పిలిచారు?' అని అడిగాడు.

అందరము గొల్లున నవ్వసాగాము. అసలు సంగతి అర్థము చేసుకొని అతడు కూడా నవ్వసాగాడు.


కె. నర్సింహాచార్యులు (హైదరాబాదు)

* * *

"ఇస్కోడుపేట"

మా ఊరు కొత్తూరు. తాతగారివూరు శ్రీకాకుళం. నేను చిన్నతనమునుండి తాతగారింటి వద్దనే పెరుగుతూ అప్పుడప్పుడు మా వూరు వెడుతూ వుంటాను. ఒకసారి సెలవులకు మా వూరు వెళ్తూ వుండగా మార్గములో ఒక వూరు వస్తుంది. ప్రయాణీకులందరు "ఇసుకోడుపేట"కు టిక్కెట్లు అడుగుట పరిపాటి అయింది. ఆ వూరు ఎచ్చట వున్నదా అని ప్రతి పర్యాయము తెలుసుకొనుటకు ప్రయత్నిస్తూ తుదకు ఎచ్చట వున్నది తెలుసుకోలేకపోయితిని. మరి ఒకసారి ఆవూరు ఎచ్చటవున్నదని పట్టుదలతో బస్సునిలిచే ప్రతిచోట బోర్డు చదువుతున్నాను. మా వూరు దగ్గరకు వస్తుందనగా 'ఇసుకోడుపేట' అని చెప్పి ప్రయాణీకులు దిగినారు. అంత వెంటనే నేను బోర్డు చదువగా 'స్కాట్ పేట' అని వున్నది. అప్పుడు 'స్కాట్ పేట' ను ప్రజలందరు 'ఇసుకోడుపేట' గా మార్చినారని నాలో నేను, మా వూరు వెళ్ళిన ప్రతిసారి నవ్వుతునే వుంటాను.

వైశ్యరాజు వెంకటరమణరాజు (శ్రీకాకుళం) ★





వీరాజీ

జరిగిన కథ

పద్మావతి తల్లి జయమ్మ అనుమతితో శాస్త్రులు పోయి ఎమ్మేకి అప్లికేషన్ పెట్టి గుంటూరు నుంచి బెజవాడలో భాస్కరం—నేస్తం పద్మావతి తన నేస్తం సురేఖను భాస్కరానికి పరిచయం చేస్తుంది. భాస్కరం పిన్ని జానకమ్మగారు కూతురు వసంత పెళ్ళిచేద్దామని, తర్వాత భాస్కరం పెళ్ళి చేద్దామని, ప్రయత్నాలు చేస్తోంది. సురేఖవాళ్ళ దొడ్డమ్మగారిదీ బెజవాడే. చదువు వంక మీద భాస్కరం పెళ్ళికి విముఖత చూపుతూంటాడు. కాని జానకమ్మగారి ముచ్చటవేరు. ఆమెకు అధికారం, ప్రేమా - రెండూ ఎక్కువ. ధనమ్మ రాఘవేంద్రరావులు సంతతను ముకుందరావుకు చేసుకోడానికి చూశారు. భాస్కరం విముఖతను పసిగట్టిన వసంత భాస్కరాన్ని నిలదీస్తుంది. జానకమ్మగారి బలవంతాన పెళ్ళిచూపులకని వెళ్ళి అక్కడ సురేఖను చూసి హతాశుడైపోయాడు. ధనమ్మ భాస్కరాన్ని సురేఖకు చేసుకోవాలని తీర్మానించుకుంటుంది. జానకమ్మగారు భాస్కరం విముఖతకు ఆరాతియ్య జూస్తుంది. ధనమ్మ పంతం పెరుగుతుంది. జయమ్మ, పద్మావతి గురించీ, శాస్త్రులు చదువు గురించి ఆందోళనగా గతంతలు పోస్తూంటుంది.

(గత సంచిక తరువాయి)

జయమ్మకి దేవుడు చెంపకే చారెడేసి కన్ను లిచ్చేడు. చక్కని అవయవ సౌష్ఠవం అమరిందామెకు.

పద్మావతి కంటె నాలుగేళ్ళు చిన్నదిగా ఉన్నప్పుడే జయమ్మకి ప్రపంచం తెలిసిపోయింది. బ్రతుకు అందులోను ఆడదాని బ్రతుకు దానిలోని సాధక బాధకాలు పూర్తిగా అవగతమైపోయాయి.

సంగీతం నేర్పించలేదు తల్లీ, తండ్రీ ఆపిల్లకు. చదువులు సరేసరి. బానిస దేశంలో ఆడ పిల్లల చదువులు— వెనకపడ్డ జాతుల అభివృద్ధి .... ముందుబడ్డ జాతుల నిరోధన యిత్యాది సమస్యలు సమస్యలు కానేకావు. అలాంటివి లేనే లేవు.

జయమ్మ చదువుకి ఎలిమెంటరీ బళ్ళోనే స్వస్తి వాచకం ఐపోయింది. ఆపిల్ల చాలా చురుకైనది అని మాత్రం అందరూ అనేవారు. బళ్ళో ఎవరు సూదిలో దారం ముందు వేస్తే అన్న పందెంలో ఆ పిల్లది ఫస్టు. పరుగెత్తడంలో జయమ్మకి సరి గజాల వెనకనే ఎవరు ఉరకాలన్నా .... ఐతే అది బాల్యం. ఆనక ఆడపిల్ల చురుకుతనంకన్నా ఆకర్షించగలిగేది యవ్వనం. అదే ఆ పిల్ల పరువైన తండ్రి గుండెల కుంపటి. అసలు పరువు మర్యాదలు తప్ప అప్పులేగాని ఆస్తిపాస్తులు లేని కుటుంబాన జన్మించినట్లయితే ఆ యవ్వనమే అతగాడి మనోవ్యాధి. ఒక అయ్యచేతను — వాడెంత పనికిమాలినవాడైనా కాళ్ళు కడిగి పెడితేనేగాని నిద్రపోలేరు తల్లీ తండ్రీ.

జయమ్మ తల్లీ దండ్రీ చురుకైన జయమ్మని యింట బుసలు కొడుతూ తిరిగే నాగుబాములాగే చూసేవారు. ఎప్పుడే కొంప ముంచుతుందోనని దేవుడి దగ్గర మెల్లిగా చెప్పుకొనేదా పిల్ల తల్లి. రెక్కాడితేగాని డొక్కాడని సంసారంలో ఆడపిల్లల్ని ఎందుకురా ? భగవంతుడా ! సృష్టించావని వాపోతున్న రోజు లవి.

అయితే అప్పటికే రామమోహనరాయలు పేరు జనం మరచిపోయారు. దాని అవసరం తీరిపోయింది. వీరేశలింగం పంతులుగారి మీద కత్తులు నూరడం పోయింది. ఎదిగిన ఆడపిల్లలుంటే ఆ కుటుంబాలకు వెలి అన్నది నానుడి మాత్రంగానే ఉంది. విధవా వివాహాల వినికిడి మాత్రం లేదు కనకనా ?

కాని జయమ్మను అందాల కన్నెగా చేస్తూ వచ్చిన పదహారేళ్ళూ చేసిన ఉపకారమేమీ లేదు పైగా యవ్వనం ఆ పిల్ల జఘనోపరి భాగంలోనూ, ముతుక జాకెట్టు లోపలా, తన ప్రతాపం చూపించసాగింది.

అందమైన ఆడపిల్లని తన్నుకుని ఎగిరిపోదామనే ఉదార పురుషులే గాని తట్టుకుని భరించడామూ అనే ఆశయం (?) గలవాళ్ళెవరూ లేకపోయారు. ఈ సమస్య పద్మావతి నాటికీ ఉన్నదే గద ? కాని అది జయమ్మ కథను మరోరకంగా త్రిప్పింది.

జయమ్మ తల్లి పోరు పడలేక తండ్రి సమ్మంధాలు వెతగ్గా వెతగ్గా అప్పుం కథలో లాంటి సమ్మంధం ఒకటి కుదిరింది.

[illegible]

దీపం లాంటి యిల్లాలు గతించి నాలుగు సంవత్సరాలే అయ్యింది. అది కూడా ముఖ్యమైన వివాహానికి కావల్సిన అర్హతలలో నిదే కదామరి .....

వయస్సువిషయకమైమాట అబద్ధం చెప్పకూడదూ అనుకుంటేగాని "వైవాహికంబు" అందు అసత్యం శ్రేష్ఠమైనది, శుభప్రద మైనదిను గనక నలభయ్యో పడిలో "రాజా" లా ఉంటూ డన్నారు నలుగురూ.

జయమ్మ చురుకైనది, బలమైనది గనక ఒప్పుకొన్నాడే గాని .... "ఇంతకంటే రంభలు అరడజను మంది యింటి చుట్టూ తిరిగితే 'సామ్మన్నా' అని వరుడివంక వాళ్ళు చెప్పుకున్నారు.

జయమ్మ యిద్దరు మగాళ్ళు కలిపి సాయం పడతారూ అనిపించే బిందెను అవలీలగా చంక నెత్తుకుని ఒకనాడింటికి వచ్చేసరికి తనకి పెళ్ళి అన్న ఆ అశుభవార్త కాస్తా స్థిరపడిపోయింది.

"అమ్మా ! వాడికి దృష్టి ఆనదే నువ్వో నేనో కూడా పెళ్ళికూతురు .... ఎవరనీ తెలియదో" అన్నది జయమ్మ. ఆ పిల్లకి కాబోయే భర్త పాదాలను మాత్రమే తల్చుకోవాలని తెలియదు.

"ఓసిసి ! ఎంతమాటన్నావే" నని వాళ్ళ అమ్మ మాత్రం తక్షణం లెంపలు వేసుకుంది. అంతలో కూతుర్ని గుండెల కదుముకుని కన్నీరు పెట్టుకుంది.

"తల్లీ ! తల్లిని అని కాదు గాని పాటి ఆడదాన్నిగా చెబుతున్నా .... ఆడజన్మ అంటేనే అడకత్తెరలో పోక్క అనుకో .... ఏ జన్మలో నోముకున్న ఫలమో ఐతే తప్ప మనకి తగినవేమీ దొరకవు. దుఃఖం కంటే సాయం, ధైర్యం కంటే మిత్రం మన స్త్రీ జాతికి లేవనుకో .... నామాట విని ఈ సమ్మంధానికి ఒప్పుకో .... ఆ మూడు ముళ్ళూ పడకపోయాయా ?.... మీ నాన్నగారు జంధ్యాలు తెంపుకు పోతారన్న" ది—ఆవిడ చెప్పినదాంట్లో నిజా నిజాలకన్నా జయమ్మకి తనకు పెళ్ళి తప్పదన్న సత్యమే అర్థం అయింది.

ఆపిల్ల గుండెల్లో రాయి పడింది.

కట్టలు తెంచుకువచ్చే దుఃఖాన్ని అపుకుంటూ, గదిలోకి పారిపోతూ సాంబమూర్తి కళ్ళల్లో పడ్డది.

సామర్లకోట వస్తే, పిల్ల యింటికి వచ్చి "ఏం అక్కమ్మా" అని జయమ్మతల్లినీ "ఏం బావగారూ" అని జయమ్మ తండ్రినీ పలకరించకుండా [illegible]

సాంబమూర్తిదీ, జయమ్మ తండ్రి పాపయ్యదీ ఒకే వూరు. సాంబమూర్తి వయస్సులో బాగా చిన్నవాడు. ఆటు తర్వాత పాపయ్య సామర్లకోట రాక మునుపే సాంబమూర్తి కుటుంబం గుంటూరు తరలిపోయింది.—ఐనా ఆ ఇద్దరికీ స్నేహం ఉన్నది.

సాంబమూర్తి, పాపయ్యను చాలా గౌరవంగా చూస్తూ ఉండేవాడు. ఒకసారి సాంబమూర్తిని వాళ్ల వూర్లో మునిమాపు వేళ కట్లపాము కాటేసింది. అదే వేళకి అటు వస్తూ ఉన్న పాపయ్య అమాంతం ఆ కుర్రాణ్ణి భుజాన వేసుకుని అక్కడికి రెండు కోసుల దూరంలో ఉన్న తన మేనమామ గారింటికి పరుగు పరుగున తీసికెళ్లాడు. తన మేనమామ చేత మంత్రం వేయించాడు.

ఆనాడు తన ప్రాణ దానం చేసిన పాపయ్య మేనమామ కూతురే పాపమ్మ. ఆ పిల్లే ఆటుతర్వాత పాపయ్య అర్ధాంగి, జయమ్మ తల్లీను.

అందుకనే పాపమ్మ అంటే సాంబమూర్తికి అంత విశ్వాసం.

జయమ్మ పెద్దమనిషైన తర్వాత కొన్ని దూరంగా మెసలుతున్నదే గాని, అదివరకూ మామయ్యా అంటూ చెవులు పట్టుకుని ఆడించేది. ఆ పిల్లమీద సాంబమూర్తికి విపరీతమైన వాత్సల్యం.

ఆపిల్ల ఎందుకు ఏడుస్తున్నదో—కనుక్కోవాలని "ఏవమ్మాయ్! ఏడుస్తున్నావం" టూ సాంబమూర్తి ఆమెతో గదిలోకి వెళ్లేడు.

"ఇంకేముంది! పెళ్లి చేసుకోవే అంటే ఆపిల్ల అలా మంకుతనం పోడుతున్నది. నీవైనా చెప్పు నాయనా" అన్నది జయమ్మ తల్లి వంట యింటి వించే.

సాంబమూర్తి కుక్క మంచంలో కూలబడి ఏడుస్తున్న జయమ్మ తల నిమిరేడు. కళ్లు తుడిచేడు.

"ఛా! వంటి పిల్ల లాగ ఏడుస్తారా? నీ కష్టం తీర్చిందికి నేను లేనూ .... లే! నీ బాధ ఏమిటో నాకు చెప్పు"—

జయమ్మకు సాంబమూర్తి ఓదార్పుతో మరింత దుఃఖం పొంగివచ్చింది.

"ఇలాగ ఏడుస్తూ ఉంటే .... నేను చేయగలిగేది ఏమీ ఉండదమ్మాయ్! అవతల మళ్లీ అదుగో మీ నాన్న వచ్చేస్తాడు ...." ఈ మాటలు సాంబమూర్తి రహస్యంగా అన్నాడు. "ఈలోగా చెప్పు. నేను నీకు సాయం చేస్తా" నన్నాడు.

"నిజంగానా మామయ్యా"— ఆపిల్ల గుండెల్లో కొంచెం ఆశ ఉదయించింది.

"నిజం .... లే .... ఏడుపు మాని .... అవతల సంగతి చెప్పు ...."—అప్పటికి సాంబమూర్తి ఉద్దేశంలో జయమ్మ ఎవరినేనా ప్రేమించి ఉంటుందనే అనుమానం ఉన్నది.

"ఒట్టు?" అన్నది జయమ్మ గుక్కిళ్లు దిగమింగుకుని.

ఆపిల్ల కళ్లల్లోకి, వాటి వెనుక లోతుల్లో దాగిన నైర్మల్యానికి కరిగిపోయిన సాంబమూర్తి "ఒట్టూ .... !" అన్నాడు.

44 వ పేజీ చూడండి



కూరలు

కూరలు అన్నీ కూరలే!

వి. హేమలతా కైలాసం.

ఉప్పూ కారం సమంగావేస్తే ఏ కూరైనా రుచిగా ఉంటుంది. కొన్ని రకాల కూరలు సూక్ష్మంగా ఎలా చెయ్యాలో చెబుతాను.

"పప్పూ అన్నం పది కబళాలు తింటే పులు పెందుకురా బుగ్గిలోకి" అనే సామెతవల్ల పప్పు ఎంత బలవర్ధకమైన ఆహారమో తెలుస్తోంది. ముద్దపప్పు వండడం అందరికీ తెలుసు. కానీ ఆ పప్పే ఒక్కోసారి ఉడకక తిప్పలు పెడుతుంది. ఓ చిటికెడు సోడా ఉడికే పప్పులో వేస్తే తొందరగా ఉడుకుతుంది. "స్టౌ"మీద పప్పు మెత్తగా ఉడకదనే "పిచ్చిభ్రమ" ఉన్నవాళ్లకి కూడా ఈ చిట్కా పనిచేస్తుంది. ముద్ద పప్పేకాక పప్పుతో రకరకాల కూరలు చేసుకోవచ్చు. పప్పుతో పొడి పొడిగా గాని గరిటెకి జారుగా గాని వండుకోవచ్చు.

పప్పుతో పొడికూరలు

బీరకాయ, పొట్లకాయ, క్యాబేజి అరటికాయ, అనపకాయ, దోసకాయ, వంకాయ, గుమ్మడికాయ చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. క్యాలీఫ్లవర్ గోరుచిక్కుడు మొదలైనవి చిన్నచిన్న ముక్కలుగా గిల్లుకోవాలి. బచ్చలికూర, తోటకూర, మెంతికూర, చింతచిగురు మొదలైన ఆకుకూరలు పురుగులు లేకుండా చూసి కడిగి తరుక్కోవాలి.

కందిపప్పులో కొంచెం నీళ్ళుపోసి రెండుపొంగులు వచ్చాక తరిగివుంచుకొన్న ఏ కూరముక్కలైనా వేసి వుడకనియ్యాలి. వార్చినందువల్ల విటమిన్సు పోతాయి. కనుక నీరు సమంగా సరిపోయేట్టు పోసి పప్పుబద్ద మెత్తబడ్డాక కూరంతా వేరే పళ్లెంలోకి తీసికోవాలి.

గిన్నెకాలేసి నూనెవేసి సరిపడా ఎండుమిర్చి ముక్కలు ఆవాలు, చిన్న ఇంగువ పలుకు వేసి, కాసిని పచ్చిమిరపకాయ ముక్కలు, ఓ రెబ్బ కరివేపాకు దూసివేసి చిటపటలాడాక వుడికించి వుంచుకొన్న పప్పుకూర, వుప్పువేసి కలిపి మూతపెట్టి ఐదు నిముషాలుపోయాక దింపుకోవాలి. ఇష్టంవున్నవారు ఇంగువ బదులు వెల్లుల్లి రేకులువల్చి వేసుకోవచ్చు పోపులో.

కూర వడియాలు వుంటే ముందు వేయించి తీసుకొని కూరపోపులో వేశాక కలుపుకోవాలి.

గరిటెజారుగా పప్పు

టమేటా, దోసకాయ, మామిడికాయ, వెలక్కాయ మొదలైనవి ముక్కలు తరుక్కోవాలి. చింతచిగురు, గోంగూర, పాలకూర, చుక్కకూర మొదలైన ఆకుకూరలు శుభ్రంచేసి తరుక్కోవాలి.

పప్పు మెత్తపడ్డాక ఓగ్లాసుడు నీళ్ళుపోసి ఎనిపి, తరిగిన ముక్కలు కాని ఆకుకూర కాని వేసి, చిటికెడు పసుపు, సరిపడా వుప్పు, నాలుగు పచ్చిమిరపకాయలు, కాస్త కరివేపాకు వేసి వుడుకుతోంటే దింపి, పోపువేసి కలిపి మళ్లీ "స్టౌ"మీద పెట్టి ఐదు నిముషాలుపోయాక దింపుకోవాలి. కూరముక్కల బదులు పప్పులో పోపువేసి కాస్త చల్లారాక సరిపడా పులుపుకి, నిమ్మ, నారింజ దబ్బకాయల రసాలు పిండుకోవచ్చు.

పై రెండు విధాలుగా పెసరపప్పుతో కూడా వండితే బాగుంటాయి. శెనగపప్పుతో పొడికూరలా వండుకొని, ఇంగువ వెల్లుల్లి బదులు మిరియాలు కొట్టివేస్తే బాగుంటుంది.

పాలూ, బెల్లం కూరలు

వంకాయ, చిక్కుడు, బీరకాయ, పొట్లకాయ, అనపకాయ, బెండకాయ, గుమ్మడికాయ, తోటకూర కాడలు, ములక్కాడలు, కమ్మటి కూరలా పోపులోవేసి బెల్లం తరిగివేసి, ఓ అరగ్లాసు పాలుపోసి వుడుకుతోంటే కాస్త వరిపిండి చల్లి ఐదునిముషాలు వుంచి దింపుకోవాలి.

వుప్మా కూరలు

బంగాళాదుంపలు, అరటికాయ, పెండలం, కంద, క్యాబేజీ చెక్కుతీసి ముక్కలు తరిగి వుడికించి పళ్ళెంలోకి తీసుకోవాలి.

గిన్నెకాలేసి నూనెవేసి శెనగపప్పు, మినపప్పు, ఆవాలు, ఎండుమిర్చి ముక్కలు వుంటే కాసిని జీడిపప్పులువేసి వేగుతోంటే పచ్చిమిరపకాయ ముక్కలు కరివేపాకు వేసి చిటపటలాడాక వుడికించి వుంచుకొన్న ముక్కలు వుప్పువేసి, కాసిని నీళ్లు చిలకరించి కలిపి మూతపెట్టి వుమ్మగిలాక దింపుకోవాలి. యిష్టంవున్నవారు వేడితగ్గాక నిమ్మకాయ రసం పిండుకోవచ్చు.

కమ్మటి కూరలు

వంకాయ, బెండకాయ, చిక్కుడుకాయ, గోరుచిక్కుడు, అరటికాయ, దోసకాయ, అనపకాయ, కాబేజీ, క్యాలీఫ్లవర్ మొదలైన కూరలు సన్నగా ముక్కలు తరుక్కోవాలి.

శెనగపప్పు, మినపప్పు, ఎండుమిర్చి ముక్కలు, ఆవాలు వేగుతోంటే పచ్చిమిరపకాయ ముక్కలు

కూరలు

కరివేపాకువేసి వేగాక తరిగిన ముక్కలు, వుప్పు, కాసినినీళ్ళుపోసి కలిపి మూతపెట్టి మధ్యమధ్య మాడకుండా కలుపుతూ నీరు ఇగిరిపోతే నీరుపోసి ముక్క మెత్తపడ్డాక దింపుకోవాలి.

తోటకూర, బచ్చలికూర, చుక్కకూర తరిగి వుడికించి పైనచెప్పిన పోపులోవేసి కాస్త అల్లం, పచ్చిమిరపకాయలు, వుప్పు దంపివేస్తే బాగుంటుంది.

ఆవపెట్టిన కూరలు

క్యాబేజీ, పనసపొట్టు, బొప్పాసి లేతబూడిద గుమ్మిడికాయ, అనపకాయ, అరటికాయ, దోసకాయ, పులుసుకూరలా వండుకు దించుకోవాలి. ఆవాలు ఓ ఎండుమిరపకాయ, చిటికెడు వుప్పు నీళ్ళుపోసి మెత్తగా నూరి కాస్త నూనె కలిపి తీసుకొని, కూర చల్లారుతోంటే వేసికలిపి పావుగంటసేపు వూరనియ్యాలి.

ములక్కాడలు, తోటకూర కాడలు, చింతపండు పులుసు వుప్పు వేసి వుడకనిచ్చి పోపులోవేసి దింపుకోవాలి. ఆవాలు నూపప్పు, బియ్యం ఎండుమిర్చి, వుప్పువేసి రుబ్బి ఆ ముద్దని కూరలోవేసి కలిపి వూరనియ్యాలి. ఒకమాట, ఆవ చల్లారాక పెట్టాలికాని వేడిమీద వేసి కలిపితే కూర చేదు వస్తుంది. జ్ఞాపకముంచుకోండేం...

(వచ్చేవారం కారం కూరలు)

శ్రీవారి తత్వం తెలుసుకోడం ఎలా?

కొన్ని చిట్కాలు భార్యలకు మాత్రమే

సేకరణ: ఎస్. అనసూయ.

మౌనం దాచినా దాగవు—మన మొహంలోనే ఉంటాయి భావాలు అంటారు కొందరు. ముఖ్యంగా ఆడవాళ్ల మొహంలో ఇట్టే వాళ్ల మనసులోని భావాలన్నీ ప్రతిబింబిస్తాయని పురుషులంటారు కాని, మళ్ళీ ఆ పురుషులే "పూహూ......స్త్రీ హృదయంలో ఏముందో మొహం చూసేకాదు—ఆమెతో కాపురం చేసే కూడా చెప్పలేం" అని పెళ్లైన ఓ పాతికేళ్ల తర్వాత బోలెడంత నిరుత్సాహపడిపోతారు.

కాని మీ శ్రీవారి జేబులు చూసి, కొంతా చేతులు చూసి మరింత, వారి తడబాటు తత్తరపాటును అసరగా చేసుకుని ఇంకాస్త, అసలు సంగతి పసిగట్టెయ్యొచ్చును మీరు.

ముక్కు చూడండి, బొటనవేలు చూడండి: ఈ రెండు అసలు కథ చెప్తాయ్! కావాలంటే ప్రయత్నంచేసి చూడండి! వాళ్లతో చెప్పి కాదుసుమా! చెప్పకుండా ఈ 'కిటుకు'ను భద్రపర్చారి!


○ వస్తూనే కుర్చీలో కూచుని మీ శ్రీవారు మీ రిచ్చిన కాఫీ కేసి చూస్తారు. తాగడం ఆ తర్వాతలెండి. అప్పుడు వారి "హస్తములను గమనించునది." చేతులు ఒళ్లో పడేసుకుంటే బొటనవ్రేళ్లు తిన్నగా పీదకు పెట్టుకున్నారా? లేదా? చూడండి. తిన్నగా పీదకేవుంటే........"నాకు అన్నీ వచ్చాయి. ఎంతో తృప్తిగావుంది. శ్రీమతిగారూ మీరు వండ్రపుల్" అని వారి మనోభావంగా తెలుసుకోండి.

○ మీ శ్రీవారు మీకు ఏదేనా చెప్పేటప్పుడుగాని, బొటనవేలు వూపుతూ 'ఉులాలా వినూ' అనో, "అహ! అలా కాదు" అంటూ నో మాట్లాడితే, ఆ బొటనవేలు ఆ క్షణంలో వారి మనస్సుకు మీ తీక్షణ వీక్షణాలేగాదు మధురాధరాలు కూడా లెక్కచెయ్యనంత బలం ఇచ్చిందన్నమాట. అప్పట్లో వారి నెదిరించకండి.

అప్పటికి వూరుకుని మరోసారి మీ కోర్కె—బనారస్ చీరే అవనీండి కాశ్మీర్ జాకట్ అవనీండి—తీర్చుకోండి!

○ మీరు తెమ్మన్న వస్తువును మీ వారు తేరు. అడిగితే ప్రయత్నం చేశాను. దొరకలేదూ అంటారు. కాని, మీరు నమ్మరు. సాధిస్తారు. అప్పుడు నిజంగా మీవారు అబద్ధం అపద్ధర్మంగా ఆడేస్తున్నారు. అంటే ఇలా ఉంటుందా యని వాలకం. బాగా జ్ఞాపకం ఉంచుకోండి బొటనవేలు మడిచి మడిచి రెండో చేతి పిడికిటిలో దాచుకుంటారు.

"నే చెబితినిగా నమ్మాలి మరి" అంటారు. అలాగాక, మీరు నతని శ్రమను కాదని వాదిస్తున్నట్లయితే—బొటనవేలు తెరిచి పైకి విసురుతూ, "సరే చాతకాదు—దద్దమ్మనే లేలేదు.....ఏం చేస్తాం నీ ఇష్టం అనుకో. నాకేం ఖాతరా?" అంటారు. ఇక మాటాడకండి—మీరంటే వారికి భయం వాస్తి "ఎందుకేనా మంచిది" మంచి మాట లాడండి! 'వారు నిజంగా మీరు అడిగింది తెద్దామని ప్రయత్నం చేశారు!



○ మీవారు హమ్మా_నే కుర్చీలో కూలబడి ముక్కుకు బొటనవేలు ఆన్చి (గంభీరంగా) కూచుంటే వెళ్ళి పలకరించకండి! మొదట కాఫీ ఇవ్వండి. "వుహూ! తాగటంలేదు. నాకు ఈ విషయం బాగా బుర్ర పాడు చేస్తోంది" అంటారు వారు. ఏదో 'ప్రశ్న' పీడిస్తున్నదన్నది ఆ బొటనవేలే చెప్పేస్తుంది గనుక ఏ సాయం మీరు చేయకండి. లేదా దూరంగా వుండి, వారి అవసరాలనే చూస్తున్నట్లు నటించి, మానసి కోపశమనం కలిగించండి.

○ వారికి మీరు చెపుతూ ఉంటారు. బడ్జెట్ అవ సింది. లేదా ఖర్చులు అవనీండి. మీవారు ముక్కుకొన

శ్రీ వారి తత్వం

చూపుడువేలు పెట్టి కళ్ళు చిట్లించి వింటూ ఉంటే ఇక లాభంలేదు—"అమ్మాయ్! నాకు నీమీద అను మానంగా వుంది" అని అర్థం. ఆ రోజుకి పూరు కోండి! "వారికి గట్టివానవే తగిలింది."

○ లేదా వారు వేళ్ళతో ముక్కు నలుపుకుంటారు అది మరీ ప్రమాదం — అలాగ చేస్తే అర్థం అమ్మాయ్ నీ మాటలను నేను లక్ష్యపెట్టను. నాకు ఈ వ్యవహారం అస్సలు కిట్టదు. నన్ను విసిగించకు" అని భావం.

○ మీరు మీ శ్రీవారికి వారి దోషం లేదా పొర టును తియ్యగా అర్థం అయ్యేలా అరటి పళ్ళు వలిచి నట్లు చెబుతారనుకోండి. వారు ముక్కుమీద వేలితో తాళం వేస్తూ వింటారనుకోండి—ఇంకేం మీరే నెగ్గారు. "సఖీ! నాది పొరపాటు. క్షమార్హు డను" అంటున్నా రన్నమాట వారు!

○ ఇక మరీ మీ శ్రీవారు మీ మాటలు విని విని ఆట్నుంచి లేచి మీ రడిగింది కాదంటూ, మాట్లాడ తారనుకోండి. లేదా అడిగింది అవునంటూనే తన బలహీనతను చెబుతూ "ఇది నా వల్లగాదు అన్నట్లు మాట్లాడ్తా రనుకోండి. అప్పుడు చూపుడు

వేలు వూపుతూ మాట్లాడితే ఇక మీరు తగ్గటం మంచిది "ఎందుకంటే నీ ఆటలు సాగనివ్వను అదేదో నేను చెయ్యను" అన్నది ఆయనగారి అంతర్యార్థం!

మీ వారు మాట్లాడుతున్నప్పుడు ఒక పిడికిలి బిగించి మాట్లాడుతూ రెండో చేతివేలు వూపుతూంటే ఇక మొండిగా మీ మాటను తూలనాడి తన వాదంమీద నిలబడదల్చుకున్నారన్న మాట ఇక ఎవరం ఏం చేయలేం!—అది మగవాళ్ల మూర్ఖపు వైన పట్టుదలకు చిహ్నం జాగర్త!

○ ఇక చేతులు కలుపుకుని బొటన వ్రేళ్లు ఆకాశం లోకి చూపెడుతున్నట్టు పెట్టి బల్లమీద మోచేతులు పెట్టుకు కూరుచున్నారనుకోండి మీరు వారికి పోయారన్నమాట—మీకు వాదిస్తున్న వ్యవహారం లోనూ వారికి తనదే పై చెయ్యి అని తెలిసి పోయింది

"నేను నీ కంటే తెలిసిన వాణ్ణి అని దాని అర్థం" ఒప్పుకోండి

○ కాని మరో అవకాశం మీ పట్ల వుంది మీ శ్రీవారు మాట్లాడుతూ ఒక పిడికిలి బిగించి రెండో చేతిచిటికెన వేలు (ఆఖరి ఉంగరం వేలు) పైకెత్తితే "మాట వరుసకు నేను నీ కన్న గొప్పవాణ్ణి—నాదే పై చెయ్యి అని ఒప్పుకోమని" రాజీ బేరానికిదిగా రన్నమాట పది మందిలో ఇలాంటి సందర్భాల్లో వారిని మీరు కాదూ అన్నారూ అంటే మంచిది కాదు—సరే మన శ్రీవారేనని లొంగితే ఆ తర్వాత పత్ఫలితాలు సాధించుకోగలరు వారు ఏకాంతంలో "మీరే గొప్పవారని" ఒప్పేసుకోగలరులే!

○ మీ శ్రీవారు తియ్యగా మీవద్దనవ్వాలు నొక్కులు నొక్కుతారు. ఆ సాయంకాలం ఏదో వాళ్ల 'బాస్' అర్జెంట్ పని తలిగించా డంటారు అదీ ఇదీ అంటారు మొత్తానికి మీ సినీమా ప్రోగ్రాం ఎగ్గొట్టేస్తారు అలా మాట్లాడుతూ ఉన్నప్పుడు ఒక చేతి వేలును రెండో చెయ్యి పిడికిట్లో దాచుకుని మాట్లాడుతూ వుంటే వాటి ఇక నమ్మకండి—ఆయనగారు తెల్లని అబద్ధాలు ఆడేస్తున్నారు

○ ఇక వారు ఆందోళన గాభరా ఇత్యాదులను అనుభవిస్తూంటే నోటిమీద ముక్కుమీదో పదే పదే తాటిస్తారు గ్రహించండి (ఇలా స్త్రీలు చెయ్యరు) ఇక ఆఖరిన మీతో పోట్లాడుతూ ఉన్నప్పుడు మీ శ్రీవారు తనకుడి చెయ్యి పిడికిలి ఎడంచేతో పట్టుకుని నొక్కుతూవుంటే, వారు పరిస్థితులను ఎలాగైనా అదుపులో ఉంచాలని ప్రయత్నిస్తున్నారు మాట! అదుపులో వున్న ఆయన కోపాన్ని రెచ్చగొడితే ఆ పిడికిలి తీసి బల్లమీద గుద్ది మరీ తిడతారు జీవర్! బల్లమీద గుద్దుటా ఆయన తనకు తాను ధైర్యం తెచ్చుకోడానికి చిహ్నం

ఇరా —సరే! ఇవన్నీ చెప్పాను సదాని వారిని నిలదీసి అడగ్గండి ఈ వ్రేళ్ల భంగిమ లో యింత కథ ఉందని వాళ్లకీ తెలి

యదు కనుక అంతా అబద్ధమని బుకాయిస్తా
[illegible] ★

వనితా వాణి

వ్యక్తిత్వం

నేటి సమాజపు విధానాలను రచయిత్రి ఎంతో చక్కగా వివరించిరి. స్వతంత్ర భావాలు లేక వ్యక్తిత్వం అనేది లేక ఎన్నో అనచారాలు జరుగుచున్నవి అటువంటి వాటిలో రచయిత్రి వివరించిన పీటల మీద పెండ్లి ఆగిపోవడం అనేది అటువంటి వారికి బుద్ధి వచ్చేటట్టు వ్రాసిన వ్యాసం

కొమారి లక్ష్మీదేవి (కట్టమురి)

*   *   *

వ్యక్తిత్వంలేని వారిని తెల్లవారితేస్తే సాయంత్రం వరకు చూచి చూచి విసుగెత్తి పోయింది చిన్న సామాన్య సంసారే కాదు ఒక గెజెటెడ్ ఆఫీసరు అయి కూడ తల్లి కల్లబొల్లి మాటలు విని వచ్చని సంసారంతో చిచ్చుపెట్టుకొన్నవారు కూడ ఉన్నారు

వారణాసి లక్ష్మి శ్రీరామారావ్, నాముల ధనలక్ష్మి
(పాయకరావు పేట)

*   *   *

ఈ వ్యాసం చదువుతుంటే నా కొక అనుభవం గుర్తుకు వచ్చింది నా ఫ్రెండు ఒకమ్మాయి ఉండేది ఆ అమ్మాయి, నేను ప్రతిరోజూ కలిసే కాలేజీకి వెళ్ళి వచ్చేవాళ్ళం మొదట్లో రిక్షా ఎక్కుదామూ అంటే 'ఆ! ఈ కొంచెం దూరమేగా. నడిచే వెళ్దాం' అనేది ప్రతిరోజూ ఇలాగే అనేది తరువాత తెలిసింది వాళ్ళక్కు ఇష్టపడి రిక్షా ఎక్కమంటే ఎక్కుతుందని ఇదేకాదు ప్రతిసీ వాళ్ళక్క చెప్పి నట్లు చేయవలసిందే. అలా చేయకపోతే పూరుకో దట షాపింగ్‌కు వెళ్ళితే ఈ అమ్మాయి కిష్టమైనవి 'బాగున్నా'యని చూపిస్తే "నీ ముఖం నువ్వెప్పుడూ ఇటువంటివే లైక్ చేస్తావ్! వీటి మీద ఉండే ఇంట రెస్టు క్లాసు బుక్సుమీద ఉండదు" అని నలుగురిలో తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుంటుంది కాని, తన చెల్లి మనస్సెంత బాధ పడుతుందో గమనించదు తన డిగ్నిటీకి లోపం రాకూడదు. ఇటువంటి వారు అన్ని వేళలా, అందరిలో తమ వ్యక్తిత్వానికి భంగం కలుగకుండా నిలబెట్టుకోవాలని చూస్తారు. కించపరచినా తమ వ్యక్తిత్వానికి బానిసలుగా ఉండాలనిఅంటారు చదువుకున్నవారు, నలుగురిలో కలిసి మెలిసి తిరిగేవారు ఇటువంటి సంకుచిత భావాలతో ఒకరి వ్యక్తిత్వాన్ని నాశనం చేయటం ఏమంత సబబుగా ఉంటుందో చెప్పండి!

విజయలక్ష్మి (కూచిపూడి)

*   *   *

రాధా రాఘవ్ గారు వ్రాసిన "వ్యక్తిత్వం" వ్యాసం చాలా బాగుంది వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయ గోరుతున్నాను

టి గిరిధారావ్ (తా గూడెం) ★



మాస్కో: సికోనికి పార్కులో భారతీయ పారిశ్రామిక వస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిగాక **సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ఒక పూలగుచ్ఛమును గట్టిగా పట్టుకుని భారత స్త్రీలతో [illegible]**



నడుస్తున్న చరిత్ర

నిడదవోలు మాలతి.

"నవంబరు ఒకటో తారీఖు" అంది కేలండరు.

"ఆరు" అంది గోడ నున్న గడియారం. సాయంత్రం వేళ అది.

'నోటి దగ్గర పెట్టుకో'బోతున్న పాలగ్లాసు క్రిందపెట్టేసి, కల్యాణి "అమ్మయ్యో!" అంటూ ఆదరా బాదరా 'చెల్లు బోళ్లు' వేసుకోడంలో మునిగిపోయింది. వదేళ్ల తన స్కూలు చరిత్రలో ఇవాళ తను పది నిముషాలు ఆలస్యంగా వెళ్తోంది.

"అమ్మా! వెళ్తున్నా" అని కేకేసి వెళ్తున్న కల్యాణి "ఎక్కడికి" అని వంటింట్లోంచి తల్లి అడగడంతో క్షణం ఆగింది. ఈ సమయంలో తను రోజూ ఎక్కడికి వెళ్తోందో తల్లికి తెలీదా?

"స్కూలికి" అంది ఒక్క అంగలో గేటు దాకా వెళ్లి.

"కల్యాణీ!"

"టైమయిపోయిందమ్మా" అంది కల్యాణి నసుగుతూ, వెనక్కి వచ్చి, పాలు తాగడం తనకు అయిష్టం. తాగకపోతే అమ్మకి కష్టం. పోనీ అమ్మని చూసి కల్యాణి పాల గ్లాసు తీసుకుంది.

"స్కూలికి వెళ్తున్నావు కాబోలు" అంది ఆవిడ గోరుచిక్కుడు కాయలు ఈనెలు తీస్తూ, "మీ మేష్టారితో రేపట్నుంచి రాలేనని చెప్పేరా."

"ఆఁ!"

పాలగ్లాసు క్రిందపెట్టి గుమ్మానికి ఆనిన తల్లి కల్యాణివేపు చూసింది.

స్తబ్ధురాలై నిల్చున్న కల్యాణి, మెల్లిగా తేరుకొని "రేపట్నుంచి రాలేనని చెప్పనా ? ఎందుకని?" అంది నీరసంగా. వండుకున్న అన్నం తిన్నదాకా నమ్మకం లేదంటే ఇదేనా ?

"ఏం లేదు. ఉట్టినే" అంది తల్లి, కింద వద్ద పాలు తుడవడాని కుద్యుక్తురాలౌతూ, "వెళ్లి, వేగిరం రా".

కల్యాణి గుమ్మానికి ఆనుకుని నిల్చుంది. తల్లి అన్నమాటలు అర్థంకాలేదు. తనకి ఏడేళ్లప్పుడు సరిగ్గా ఇదే రోజున మొదలు పెట్టింది. జ్వరం వచ్చినప్పుడు వెళ్లింది. వాన వచ్చినప్పుడు వెళ్లింది. అలాటిది ఇవాళ "పుట్టినే "రేపట్నుంచి రాలేన"ని చెప్పి వచ్చెయ్యాలా ?

"వెళ్లొ అని చెప్తున్నాను. పదిహేడేళ్లొచ్చాయి కల్యాణీ! చెప్పినట్టు చెయ్యడం నేర్చుకో" అంది ఆవిడ బొమలు ముడిచి మళ్లీ గోరుచిక్కుడు కాయలు ఏరడంలో మునిగి. ఆవిడకి తెలుసు కల్యాణి బాధ. కాని తనూ, కల్యాణి కలిసి ఎదుర్కోలేని శక్తులు! ఆ సంగతి కల్యాణి ప్రస్తుతం గ్రహించే స్థితిలో లేదు. అందుకే ఆవిడ ఇప్పుడు కారణాలు వివరించడం, ఆ పిల్లని నమ్మించ ప్రయత్నించడం చెయ్యలేదు. అందుకే చాలామంది పెద్ద వాళ్లలాగ "ఒకొక్కప్పుడు కర్రే మంద"న్న సామెతగా "వెళ్లమ"ని శాసించింది. కల్యాణి నిల్చున్న స్థలంలోంచి కదలడానికి పదిహేను నిముషాలు తీసుకుంది. కదలినప్పుడు మాత్రం స్కూలు వేపూ వెళ్లలేదు. ఇంటి నానుకుని ఉన్న చిన్న తోటలోకి వెళ్లి బొప్పాయిచెట్టు నానుకుని నుంచుంది.

ఆ పక్కని సూదుల్లాటి సన్నజాజి మొగ్గలు విడడానికి తయారుగా ఉన్నాయి. తోట సగం వరకూ కనకంబరాలే. వాటి మధ్య నాపరాయి బల్లలా నిలబెట్టేరు. కుడివేపు వంచలో లైటు వేస్తే ఈ తోటలోకి వెలుతురొస్తుంది. ఆ రాయి మీద కూచుని, ఎన్నిసార్లో అమ్మ అడిగేది తను డ్యాన్సు స్కూల్లో నేర్చుకున్న విషయాలు. తను ఎంతో ఉత్సాహంతో ఆ అభినయాలన్నీ చేసి చూపించేది.

కల్యాణికి ఆపుకోలేని దుఃఖం వచ్చింది. ఆ నాప రాయిమీద పడుకుని ఏడిచింది. రోజంతా ఎండకి కాలి కాలి ఉన్న ఆ రాయి వేడి ఆ పిల్లకి తెలీలేదు.

పదేళ్ల కిందట మొదలుపెట్టింది. ఆవేళ ఆ రోడ్‌మీద అలా వెళ్లిపోతూ గజ్జెల చప్పుడు విని లోపలికి తొంగిచూసి "ఇక్కడ డాన్సు నేర్పిస్తారా ?" అని అడిగిందట తను. మేష్టారు నవ్వి "ఆc, నేర్పిస్తాం. ఇలారా" అన్నారుట. ఆయన ఇప్పటికీ చెప్పి నవ్వుతూంటారు ఆ అడగడం. "ఇక్కడ వంకాయలు అమ్ముతారా ?" అన్నట్టు ఉందని. ఆ వెంటనే ఇంటికొచ్చి "నేను డ్యాన్సు మేష్టారితో మాట్లాడేను. పది రూపాయలు కావాలన్నారు. సరే నన్నాను" అంది. కల్యాణి నాట్య శిక్షణ అలా ప్రారంభమైంది. లలితకళ లంటే అభిరుచిగల తల్లిదండ్రులు కనక సరేనని వెంటనే ఒప్పుకున్నారు. అప్పట్నుంచి నిన్న సాయంత్రం వరకూ నిర్విరామంగా వెళ్లగలిగింది, "రేపట్నుంచి ఎందుకు వెళ్లలేదో ?" కల్యాణికి అర్థంకా లేదు. "చెప్పినట్టు వినడం నేర్చుకోమని" చెప్పింది అమ్మ. తను ఏనాడు కాదంది అమ్మమాట ?

పిచ్చి, పిచ్చి పిచ్చిపిల్ల నిద్రపోయిన కల్యాణిని లేపి యింట్లోకి తీసుకెళ్లే వేళకి రేడియోలో ఆంగ్లంలో వార్తలు చెబుతున్నారు.

"అన్నం తిని పడుకో" అంది తల్లి.

"నేను డ్యాన్సు క్లాసులు ఎందుకు మానెయ్యాలి" అంది కల్యాణి, ఆవేశం అణచుకుంటూ.

"పెద్దదాని వయేవు. ఇంకా నాట్యాలూ, పాటకాలూ చేస్తే బాగుండదు. నలుగురి నోట్లో పడడం తప్పు. అదీకాక మనం ట్రూపులతో వూరూరా బయల్దేర తోవడంలేదు. అందుకే వద్దన్నాను. మన సంతృప్తికి ఇప్పటి వరకూ నేర్చుకున్నది చాలు." అంది ఆవిడ అనునయ స్వరంతో.

కాని కల్యాణిని మాత్రం ఆవిడ చెప్పిన ప్రతి మాటా ములుకులై పొడిచాయి. పెద్దదయిందిట! ఇంకా నాట్యాలు బాగుండవుట! నలుగురూ ఆడిపోసుకుంటారుట! ఇప్పటిదాకా నేర్చుకున్నది చాలుట! .... నలుగురూ నవ్వుతారు ?! కళంటే వీళ్లకున్న అభిరుచి ఇదేనా ? ఇందుకేనా తను ఇన్నాళ్లు తపస్సు చేసింది ? నారు పోసి, నీరు పోసి పెంచి పెద్దది చేసిన మానుని ఇప్పుడిలా మొదలంటా నరికేసి .... ఇంకా "మన సంతృప్తి" ఎక్కడ్నుంచి వస్తుంది ? పెద్దది అయినంత మాత్రంచేత సిగ్గుపడవలసిన ఈ విద్యతో తనకి చిన్నప్పుడు ఎందుకు అభిరుచి కలిగించేరు ? "చిన్నప్పుడు బట్టల్లేకుండా తిరిగేవు. ఇప్పుడు తిరుగుతావా ?" అని అడుగుతోంది తల్లి! అదేనా ఉపమానం ? నిన్న మొన్నటి వరకు తను డ్యాన్సు చేస్తుందని ఇంటికొచ్చిన వాళ్లందరికీ ఎంత గర్వంగా చెప్పుకున్నారు! తన ఫోటోలన్నీ ఇంటి గోడల నిండా, రెండు ఆల్బమ్‌ల నిండా లేవూ! డబ్బు కోసం గజ్జె కడతానని తా నెప్పుడూ అనలేదు. అది కారణం కానేకాదు. కల్యాణి గాలివాన రేపింది ఆ రాత్రి.

ఆఖరికి తల్లి కళ్ల నీళ్ల పెట్టుకునే దాకా, తండ్రి ఎన్నడూ ప్రదర్శించని కోపం చూపించే దాకా, అసలు కారణం వివరించేదాకా వెళ్లింది.

రేపు కల్యాణిని చూడడానికి ఎవరో పెళ్లివారు వస్తున్నారు! కల్యాణి తన గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది.

మంచంమీద పడుకుంది. కన్నీళ్లు రాలేదు. కణతలు పేలిపోతున్నాయి. ప్రాణం ఎందుకు పోవడం లేదో ఆపిల్లకి అర్థంకాలేదు .... పెళ్లికొడుకు వస్తున్నాడట! .... ఎవర్ని అడిగి చేస్తున్నారు ఈ ఏర్పాట్లు ? తనకి పదేళ్లు వచ్చిందగ్గర్నుంచి తనకి తానుగా ఆలోచించుకోడం నేర్పి తన వ్యక్తిత్వం నిలబెట్టుకుందుకు దోహదం యిచ్చి, ఆఖరికి తన జీవనమార్గాన్ని నిర్ణయించుకొనే సమయం వచ్చే సరికి పగ్గాలు వాళ్ల చేతుల్లోకి తీసుకున్నారు! తను అనుకున్న దేమిటి, జరుగుతున్న దేమిటి?.... మేష్టారు ఎన్ని మెలకువలు చెప్పారు! యోగానికి, నాట్యానికి ఉన్న సామ్యం...

యోగాసనాలే రమణీయకంగా ఆకర్షణీయంగా ప్రదర్శించితే నాట్యమౌతుందట. నాట్యారంభంలో చేసే అభినయానికి, ఒక్కొక్క ముద్రకీ ఒక్కొక్క దేవతని ఆపాదించి, ఆ ప్రథమ ప్రదర్శన అగ్ని, వాయు, వరుణాది దేవతలని ఆహ్వానించడమని నిరూపించిన నాటి ఆయన ఉత్సుకత నాట్యకళతో చేయవలసిన పరిశోధన గురించి చర్చించినప్పటి ఆయన పాండిత్య ప్రకర్ష, మణిపురి కథకళి నృత్యాలకీ, భరతనాట్యానికి గల తేడాలను విప్పి చెప్పినప్పటి ఆయన పరిశీలనా దృష్టి—తనని ముగ్ధురాల్నిగా చేస్తే, తను ఆ కళలోనే, తన జన్మ అంతమవుతుం దనుకుంది. "అటు వెళ్లడం చాలు. ఇహ ఇటు ప్రయాణం చెయ్యి" అని వెనక్కి లాగుతున్నారు అమ్మా, నాన్నగారూనూ! రాజహంస కాకుల్లో బతగ్గలదా ? తను సంసారం ?! కల్యాణి ఏ తెల్లవారురూమునో నిద్ర కొరిగింది.

మర్నాడు పొద్దున్న ఎంతకీ తెరుచుకోని కల్యాణి తలుపులు తల్లికి "ఇదేం అఘాయిత్యానికీ తలపడ లేదుకదా!" అనిపిస్తే, బాది బాది బలవంతాన తెరిపించింది ఆవిడ. కల్యాణి కళ్లూ, మొహం వాచి ఉండడం చూసి "ఖర్మ" అనుకుంది ఆవిడ మనసులోనే.

కల్యాణి హాల్లో సంగీతం మేష్టార్ని చూసి, "నేను సంగీతం మానేస్తున్నానండి. మీ జీతం మా నాన్నగార్ని అడిగి తీసుకోండి" అంది దృఢ స్వరంతో.

"సంగీతం ఎందుకే మానెయ్యడం" అన్న అమ్మని కల్యాణి చూడకుండానే "అది మాత్రం ఎందుకు ?" అనేసి అక్కడ్నుంచి వెళ్లిపోయింది.

లౌక్యం ఎరిగిన ఆవిడ "మీరు వారం రోజులు పోయేక రండి" అందే కాని పిల్లని గురించి ఆవిడకి అంతకన్న ఎక్కువే తెలుసు. కల్యాణి ఎప్పుడూ మళ్లీ సంగీతం మేష్టారి ముందు కూచోలేదు. ఆ సాయంత్రం తల్లి బలవంతంమీద పెళ్లికొడుకు ముందు కూచుందే కాని ఆ మనిషి ఎవరో అనేనా చూడలేదు కన్నెత్తి. వాళ్లు అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్పనూ లేదు. వాళ్లు వెళ్లిపోయేక అమ్మ నచ్చచెప్ప డానికి చూస్తే, కల్యాణి ఉరిమి చూసి తన గదిలోకి వెళ్లిపోయింది.

"అన్నానికి రావే" అంటే వచ్చి కూచుని అటూ ఇటూ అన్నం కెలికేసి వెళ్లిపోయేది.

"పాలు తాగవే" అంటే "ఏం పాలు తాగకపోతే పెళ్లి చేసుకోనన్నాడా ఆ పెళ్లికొడుకు" అనేది.

"ఇది మళ్లీ ఎప్పుడు మనుషుల్లో పడుతుందో" నని తల్లీ తండ్రీ బాధపడడం చూసి కల్యాణి పేలవంగా నిట్టూర్చింది. బలంగా గాజుపలకని కొడితే ముక్కలు చెదిరిపోవా ? ఏ ముక్కని పట్టుకుంటే ఏ ముక్క అగుతుంది ? కల్యాణి కాలేజికి వెళ్లడం మానేసింది.

అమ్మ, నాన్నగారు తన మనస్సు మళ్లించడానికి చేసిన ప్రయత్నాలు వృధా అయేయి. "అందుకే అంటారు ఏదేనా మప్పొచ్చు కాని తిప్పడం కష్టం అని" అంది అమ్మ చికాగ్గా.

ఓ ఆర్నెళ్లు పెళ్లి సంగతి ఎత్తకుండా వూరుకున్నారు. కొన్నాళ్లు అలా అయితే మెల్లిగా సర్దుకుంటుందని

కాని కల్యాణి మటుకు రోజుకో రభస తెస్తూనే ఉంది. ఆఖరికి ఒకరోజు అమ్మ కళ్లనీళ్ల పర్యంతమై "ఆనాడు అత్తగారై సాధించింది. ఇప్పుడు కూతురై సాధిస్తోంది. ఏ జన్మలో శత్రుత్వమో" అంది విసుగ్గా.

43—వ పేజీ చూడండి



జరిగిన కథ

కర్నల్ థామస్ నెవిల్, తన కుమార్తె లిడియాతో ఇటలీ యాత్రానంతరం ఫ్రాన్సు వస్తాడు. లిడియా సాహసం గల యువతి. చిత్రలేఖనం తెలుసు. 'కార్సికా' ఫ్రాన్సు ఇటలీల దరిని గల ద్వీపం. అక్కడికి వెళ్లడం కష్టనష్టాలతో కూడినదని అనా లిడియా, నెవిల్‌లు నావ కాప్టెన్ మాటతో ప్రయాణ మవుతారు. కార్సికాకు బయలుదేరారు. వారితో లెఫ్టినెంట్ "ఆర్సో డెల్లా రెబ్బియా" అనే కార్సికను కూడా వస్తాడు. కర్నల్‌కి రానురాను యువ రెబ్బియాతో పరిచయం పెరుగుతోంది. మూడు రోజుల ప్రయాణం తర్వాత వారి నౌక అజాక్సియో గల్ఫ్ సమీపించింది. వారు కార్సికా చేరారు. నెపోలియన్ ఆఫీసరు మాటలవల్ల, ఆర్సో తండ్రి హత్యకు లోనయ్యాడని లిడియా గ్రహిస్తుంది. ఇంతలో ఆర్సో చెల్లెలు కొలంబా అతన్ని వెతుక్కుంటూ అజాక్సియోకి వస్తుంది. కర్నల్‌గారి సత్రంలోనే దిగుతుంది.

6

కొలంబా, కర్నల్‌గారు, ఆయన కూతురు నిద్రపోతున్నారు కాబట్టి ఈ అవకాశం తీసుకుని చదువరికి కొన్ని విషయాలు తెలియజేస్తాను. ఆర్సో తండ్రి, కర్నల్ డెల్లా రెబ్బియాని ఎవరో హత్య చేశారన్న విషయం పాఠకునికి తెలుసు; ఫ్రాన్సులోవలె కార్సికాలో మనిషిని దోపిడీ దొంగలు చంపరు, అన్న సంగతి కూడా పాఠకునికి విదితమే; చంపేది శత్రువులు. అయితే, వైరానికి కారణం ఏమిటని అడిగితే చెప్పటం కష్టం. ఎన్నో కుటుంబాలలో ద్వేషాలు చాలా కాలంగా ఉండిపోతాయి కాని అసలు ఇవి ఎలా ప్రారంభం అయ్యాయో అందరూ మరచిపోయి ఉంటారు.

డెల్లా రెబ్బియా ఇంటిపేరు కల వంశాలవారికి ఇతర వంశాలవారందరితోనూ వైరుధ్యాలు ఉండేవి; వీరందరిలో 'బారిచిని' అనే పేరు కల కుటుంబంతో అసలే పడేది కాదు. పదహారవ శతాబ్దంలో ఒక డెల్లా రెబ్బియా యువకుడు ఒక బారిచిని కన్యను చెరచాడనీ, అందువల్ల ఆ అమ్మాయి తండ్రి అతనిని పొడిచి చంపివేశాడని కొందరంటారు. మరికొందరేమో, చెరచినవాడే బారిచిని వంశంవాడనీ, అమ్మాయి 'డెల్లా రెబ్బియా' అని అంటారు. ఏది ఎట్లాఉన్నా ఈ రెండు వంశాలవారి మధ్యా బద్ధ

స్నైతం ఏర్పడిందని చెప్పగలను. కాని, ఇక్కడ అలవాటు ప్రకారం ఒక హత్య మరొకొన్ని హత్యలకు దారి తియ్యలేదు. రెండు వంశాల వారినీ జనీవా పర ప్రభుత్వం హింసించడం వల్ల వాటికి చెందిన వారికి ఈ ప్రభుత్వాన్ని ఎదిరించడంతోనే సరిపోయింది. పోయిన శతాబ్దం చివరి భాగంలో 'నేపుల్స్'లో ఉద్యోగం చేస్తున్న ఒక డెల్లా రెబ్బియా జూదం ఆడుతూ అక్కడ ఉన్న కొందరు సైనికులతో పోట్లాట పెట్టుకున్నాడు. వాళ్లు అతన్ని 'కార్సికన్ గొర్రెల కాపరి' అని తిట్టారు; ఇతనికి కోపం వచ్చి కత్తి బయటికి తీశాడు కాని ముగ్గురితో ఒంటరిగా యుద్ధం చెయ్యలేక తిక మకి పడ్డాడు; అయితే, ఇంతలో ఒక అపరిచిత వ్యక్తి ఎవరో వచ్చి, "నేనూ కార్సికా వాడినే" అని ఇతని పక్షం తీసుకున్నాడు. ఈ అపరిచిత వ్యక్తి ఒక 'బారిచినీ'. తను కాపాడిన వ్యక్తి డెల్లా రెబ్బియా అని అతనికి తెలియదు; పరిస్థితి స్పష్టం అయిన తర్వాత వారిద్దరి మధ్యా శాశ్వత మైత్రి ఏర్పడిపోయింది. కార్సికాలో ఒకరి నొకరు హత్య చేసుకుందామని ప్రయత్నం చేసేవారు కూడా తమ దేశం వదలగానే తేలికగా కలిసి పోతారు. తమ ఊళ్లకి వెళ్ళిపోయిన తర్వాత స్నేహాలు మరిచిపోతారు. ఈ ఇద్దరి సంగతీ అంతే అయింది. తమ గ్రామం చేరుకున్న తర్వాత కొన్ని సంవత్సరాల వెంట ఒకరితో ఒకరు మాట్లాడుకోనయినా లేదు. వారి కొడుకు లిద్దరూ ఇదే 'మర్యాద' పాటించారు. ఆరోస్ తండ్రి గిల్ ఫుచ్చియో మిలిటరీలో చేరాడు; జ్యాడిస్ బారిచినీ— రెండవమనిషి— న్యాయవాది వృత్తి స్వీకరించాడు. వంశ సాంప్రదాయాలకి తోడు వృత్తులు వేరే అవటంతో ఈ ఇద్దరూ ఒకరి నొకరు చూడటం జరగనే లేదు; మాట్లాడుకునే అవ కాశం అసలే లేదు.


1809 ప్రాంతంలో జ్యాడిస్, ఒక పత్రికలో గిల్ ఫుచ్చియోకి 'వీర చక్రం' వంటిది ఏదో వచ్చిందనే వార్త చదివి, సాక్షుల ముందు అన్నాడుట: జనరల్ * * * * ని ఆశ్రయించిన డెల్లా రెబ్బియా కుటుంబానికి ఈ గౌరవం జరగ టంలో ఆశ్చర్యంలేదని. వియన్నాలో ఉంటున్న గిల్ ఫుచ్చియోకి ఇది ఎవరో చెప్పారు. అతను దానికి, న్యాయవాదిగా జ్యాడిస్ ఆర్జించిన ధనంలో ఎక్కువ భాగం ఓడి పోయిన దావాల వల్లనే, అన్నాడు; ఈ 'ఎత్తిపొడుపు'ని న్యాయవాది బారిచినీ మరిచిపోలేదు. 1812 లో పియెత్రనెరా ఊరి ప్రాంతాల 'మేయర్' పదవి ఒకటి ఖాళీ అయింది. (మేయర్ పదవి అంటే ఇక్కడివలె కాక చాలా అధికా రాలు కలది—అ॥) దీనికి బారిచినీ పోటీ చెయ్యపోయాడు కాని జనరల్ * * * * కల్పించుకుని డెల్లా రెబ్బియా మామగారికి ఇప్పించాడు. ఇదంతా గిల్ ఫుచ్చియో చేయి

—39 వ పేజీ చూడండి

వివిధ ప్రాంతాల వింతలు-18

ట్రినిడాడ్

బ్రిటిష్ పశ్చిమ ఇండియా సమాఖ్యకు రాజధాని నగర మేమిటో తెలుసా! ట్రిని డాడ్. సుమారు రెండువేల చదరపుమైళ్ల వైశాల్యంలోని సముద్రంలో ఈ పశ్చిమ ఇండియా దీవులు చెల్లాచెదురుగా ఉన్నాయి. వాటన్నిటికీ రాజధానన్నమాట ఈ ట్రినిడాడ్! ఉత్తర, దక్షిణ అమెరికాలకు మధ్య ఉంటుంది ఈ ద్వీపాల కూడలి.



ట్రినిడాడ్‌లోని ప్రముఖమైన మసీదు.

అమెరికా రాష్ట్రాలకు చాలా దగ్గర కావ టంలో ఈ దేశానికి వాటికి మధ్య చక్కటి విమాన ప్రయాణ సౌకర్యాలు ఏర్పడ్డాయి. న్యూయార్కులో విమానం మీద బయల్దేరితే ఈ బ్రిటిష్ పశ్చిమ ఇండియా దీవుల్లోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌కు సుమారు ఐదు గంటల్లో చేరుకోవచ్చు.

ట్రినిడాడ్ 16 వ శతాబ్దం నుంచి ప్రాముఖ్యంలోకి వచ్చింది. ఆ రోజుల్లో సర్ వాల్టర్ రాలీ దక్షిణ అమెరికా సరిహద్దు ప్రాంతంలోని గియానా ద్వీపాల్లో ఎక్కడో ఉందని అందరూ అనుకునే ఎల్‌డరాడో కోసం అన్వేషిస్తూ ఈ ట్రినిడాడ్‌ను స్థావ రంగా చేసుకొన్నాడు. అప్పటినుంచి దీని ప్రఖ్యాతి బాగా పెరిగింది. ఇక్కడి 18మైళ్ల దూరంలో ఉండే టొబాగో ద్వీపం దగ్గరే రాబిన్‌సన్ క్రూసో పడవ మునిగిపోయిందని అంటారు.

ఈ ట్రినిడాడ్ నగరంలో ఫ్రెడిక్ స్ట్రీట్ ఎప్పుడు వివిధ దేశాల వర్తక వ్యాపార కేంద్రాలతో, రంగు రంగుల అలంకరణాల వ్యక్తులతో ఎప్పుడూ కళ కళ లాడుతూ ఉంటుంది. చెరుకు బ్రిటిష్‌వారి ప్రాముఖ్యం ఉన్న దేశ పురోభివృద్ధికి ఆఫ్రికనులు, తూర్పు ఇండియనులు, స్పానిష్, ఫ్రెంచి, పోర్చుగీసువాళ్ళు, దేశీయమైన కరిబ్ ఇండి యన్ జాతివాళ్ళు మాత్రమే ఎక్కువగా పాటుపడుతుంటారు.

ఇక్కడ ఉండే తూర్పు ఇండియా ఆడ వాళ్లలో వృద్ధులు ఉన్న ఆభరణాలే కాళ, ముక్కు పోగులు పెట్టుకుంటారు. యువతులకు మాత్రం సర్వ సాధారణమైన వరదా ఆభరణాలతోపాటు పాశ్చాత్యమైన వర్తులుండే మోజు ఎక్కువ.

ఈ ట్రినిడాడ్ నగరంలో పాలరాతి మసీ దొకటి ఉంది. దీంట్లో ప్రార్థనా మంది రాన్ని తెలుపు, ఆకుపచ్చ రంగు పెంకులతో కప్పటంవల్ల చాలా అందంగా ఉంటుంది. ఇక్కడికి కొద్దిమైళ్ల దూరంలో ఉన్న తుణ పుణ అనే చోట ఓ హిందూ దేవాలయం కూడా ఉంది. కాని, తడవ కొక్కళ్లకు మించి వెళ్లి ప్రార్థన చేసుకోటానికి వీల్లేనంత ఇరుగ్గా ఉంటుంది.

—పెంపిల్ మానింగ్ ★



వగ కథ కావ్యం

శ్రీరమణ

శేషుకి పదేళ్ల క్రితం పది హేడేళ్లు అప్పుడే కొత్తగా కాలేజీలో చేరాడు. ఇప్పుడు భిలాయ్‌లో ఇంజనీరింగ్ సూపర్‌వైజరుగా పని చేస్తున్నాడు...... నెలకు మూడొందలలోపు జీతం అందుకుంటున్నాడు. పారిశ్రామికంగా ఎదుగుతున్న భారతదేశ పురోభివృద్ధి క్రింద వెతికి చూస్తే—దాని పునాదుల్లో ఎక్కడోనైనా శేషు స్వేద బిందువులు కన్పించక మానవు. క్వార్టర్స్‌లో ఉన్నప్పుడు సిగరెట్ కాలుస్తూ, పరుపు మీద పడుకుని, స్విచ్ ఆన్ చేసుకొనే ఓపికలేక—ఆగిపోయిన సీలింగ్ ఫేన్ వైపు — ఆలోచిస్తూ, తదేకంగా చూస్తూ ఉంటాడు......అది అతని అలవాటు.........

పరమార్థం లేకుండా, అర్థం కాకుండా కళ్ల ముందే సాగి మాయమయ్యే పొగ. సాయంత్రం ఆకాశంమీద అక్షర మాలల్ని చిత్రించే పక్షుల ప్రయాణం. చీకటి వేళ దడగా వెలిగే నక్షత్రాల గుండెల పిడలు. చాలా సంవత్సరాలుగా అతనికి రోజూ కన్పించే దృశ్య కావ్యాలు.

అతనికి తెలియంది, కన్పించని విధి—ఆ విధి చుట్టూ గూడు కట్టుకుని వ్యాపించిన దేవుడు. మరి అర్థంకానిది, చెయ్యని నేరాలకి ఆయన మనుష్యుల్ని ఎందుకు శిక్షిస్తాడనేదే........

"సదా కన్నీరు కార్చే మనుష్యుల్ని సృష్టిచేసి—వారి కన్నీటికి కారణం తనేనని సిగ్గుపడ్డం కూడా చేతకాని దేవుడు" అని ఎన్నో సార్లు తనలో అనుకున్నాడు........చాలా మందితో అన్నాడు కూడా.

చిన్నప్పుడు చదువుకునే పాఠాల్లో కల్లా తనకి 'తోడేలూ — మేకపిల్లా' కథ ఎంతో బాగుండేది. ప్రతిసారీ అదే చదువుకునేవాడు........ఈరోజు అనుకుంటే తన జీవితానికీ, మేకపిల్ల బ్రతుక్కూ తేడా ఒక్కటే. తను అందరితో బాధ చెప్పుకొనేందుకు — ఒక్కొక్కసారి స్వగతంగా నరకం అనుభవించడానికే మిగిలి ఉన్నాడు........

అయితే తోడేలు ఎవరు..........రాధా, అమ్మా, లేక అన్నయ్యా. యేమో............రాధని తను ఎవరితో పోలుస్తాడు.

కాలేజీలో వేరే క్లాసులో చదువుతున్న ఓ అమ్మాయి పేరు రాధ అని—పైగా ఆ అమ్మాయే రామమూర్తి మామయ్య కూతురనీ తెలిసినప్పుడు అతనిలో లేత ఆనందపు వేగం తెచ్చిన ఉరవడి చిన్నదే అయినా మరపురానిది..........సెలవులకు ఇంటికి వెళ్ళినప్పుడు తల్లితో చెబితే "రాధా లేదు, కారకాయా లేదు. వాళ్లకీ, మనకూ సంబంధాలు తెగిపోయాయి—పలకరించేవు. నాన్నగారికి తెలిస్తే చంపేస్తారు" అంది తప్ప కారణం చెప్పలేదు. తనూ ఎందుచేతనో అడగలేదు.

ఎప్పుడైనా నాన్నగారి కోపం గురించి ఆలోచిస్తుంటే, ఆలోచనల్లో రాధ జొరబడి, అసలు విషయం అడుక్కి పోతుంది. ఇంటి దగ్గర రాధ గురించి ఏకాంతంలో ఆలోచించుకున్న శేషు, రాధతో మాట్లాడే అవకాశం పొందడానికి చాలా రోజులు..........కాదు నెలలు పట్టింది........దానికి

కారణం అతనికి ఆ అమ్మాయి ఫలానా అని తెలిసినా రాధకు అతను తెలియక పోవడమే....... గుండెల్లో తిష్టవేసుకుని కూర్చున్న రాధ ఛాయ—ఆమెను రూపంగా ఎదిగి పోతూ వుంటే, బాంధవ్యంతో తను రాధ దగ్గరగా వెళ్ళకూడదని''—తల్లి భయ పెట్టిన మూలంగా నిర్ధారణ చేసుకున్నాడు శేషు.........

విద్యార్థి—చేస్తున్న లెక్క తేలిక తలపోటు తెప్పిస్తూంటే — ఆఖరికి ఆన్సర్ చూసి ఆ ప్రకారమే ప్రోబ్లమ్ సాల్వ్ చేసుకుంటాడు......... శేషు ఆ ప్రయత్నమే చేశాడు...........

* * *

కానీ, శేషు అనుకున్న ప్రకారం — అతనికి జీవిత గణితంలో ఎదురయిన మొదటి లెక్క, అటునుంచి చెయ్యడం సాగించినా ఫలితాన్ని ఇవ్వలేదు.

ఓరోజు శేషు, రాధను పలకరించాడు.

''నేను మీకు తెలుసా'' అని.

అతను కాలేజీలో ఫైనార్ట్స్ సెక్రటరీ మూలంగా ఓట్ల గురించి వచ్చినప్పటినుంచీ రాధకు గుర్తుగానే ఉన్నాడు. చాలాసార్లు అతని ఉపన్యాసాలు వింది.........అదే చెప్పింది నవ్వుతూ...

''కాదు........నా పేరు శేషు'' అన్నాడు చాలా ఆశగా— కొన్ని యుగాల క్రితంనుంచీ ప్రపంచ ప్రవేశం చెయ్యని ఆకాంక్షని ఒకేసారి వెదజల్లుతూ.

''మీ పేరు శేషు కాదనలేదే'' అని చిన్నగా నవ్వి, ''సారీ'' అంది. అలా ఎందుకందో ఆమెకే తెలియదు........శేషు పరేసరి......అవుటాఫ్ సబ్జక్ట్ కొద్ది సేపు మాట్లాడి వెళ్ళిపోయాడు.

శేషు వెళ్ళిపోయాకా—ఆ మాటలూ—రూపం అవన్నీ పరిచయమైనట్టు—అని గుర్తు చేసుకుంటూ ఉండిపోయింది రాధ........కొందరినిచూస్తే పూర్వం ఎక్కడో చూసినట్టు—ఆ మాటలు పూర్వం విన్నవే అన్నట్టూ అనిపిస్తుంది......రాధ కూడా అలాగే అనుకుని సరిపెట్టుకుంది ఆ క్షణానికి.

* * *

శేషు తనతో మాట్లాడాలని ప్రయత్నించడం తన గురించే ఆలోచిస్తున్న వాడిలా చూడ్డం అన్నీ రాధ కనిపెడుతూనే వుంది.........వెలలుగా వెనక్కి వెళ్ళి చూస్తే, శేషుని తన పక్కన నిలబెట్టి తల్చుకున్న రోజా 'అతను బావుంటాడు' అన్పిస్తోంది. తనకు తెలియకుండానే అతనిలో ప్రత్యేకతను మెదడు గుర్తు చేస్తుంది. రెండు వేల విద్యార్థుల మధ్య ఇన్ని రోజులుగా మెదలుతున్నా తను ఏ రోజూ సిగ్గు పోలేదు.......తన చదువేదో తనది. అంతేగాని అల్లరిగా మాట్లాడిన వాళ్ళకి, చిలిపిగా చూసే వాళ్ళకి సమాధానం చెప్పాలని లేదు.......అనుకునేది......రెండు తరాల వెనక్కి వెళ్ళి చూస్తే చదువుకుంటున్న ఆడపిల్ల ఇంట్లో తనొక్కతే కన్పిస్తోంది..........బామ్మ ''దానికి చదువు వద్దని'' ఏడ్వడం—అమ్మ ''ఎందుకండీ దానికి చదువు'' అని మధ్యస్థంగా ఆగిపోవడం — శక్తి లేకపోయినా, తన ఇష్టాన్ని కాదనలేని తండ్రి ఔదార్యం ఇవన్నీ మర్చిపోయి తాత్కాలిక ఆకర్షణలో పడి బ్రతుకు రాద్ధాంత సిద్ధాంతం చేసుకోడం ఎవరికైనా ఇష్టమేమోగాని, తనకి భయం.

కానీ—ఏణ్ణర్థం ముందు చూసిన ఆ అబ్బాయి రూపం తనకు నచ్చడం—ఆ ఆకారం తన గుండెల్లో చోటు చేసుకుని ఈ రోజుకు దురాక్రమణ చెయ్యగలిగేటంత శక్తి సంపాదించుకుంది......శరీరంలో రోజా 'కోల్డ్‌వార్' తెస్తోంది.........రెండేళ్ళ చదువు కొద్ది నెలల్లో ముగుస్తుంది......కానీ ఈ పరిచయం ద్వారా కల్గిన అనుభవాలు చదువుకు మించిన సార్థకతను తీసుకు వెడితే—బ్రతుకు ఫలిస్తుంది.........తనకు తెలియకుండానే రెండు సార్లు అతనితో బీచ్‌కి వెళ్లింది......నిశ్చయానికి వచ్చిన—వస్తున్న మూలంగా ఆప్యాయంగా మాట్లాడగల్గింది. మొన్న........బీచ్‌కు తిరిగి వెళ్ళినప్పుడు తన ఉద్దేశ్యాన్ని చెప్పేసింది రాధ........లేక అతను చెప్పిన తర్వాత చెప్పిందో ఇప్పుడు గుర్తే లేదు ఆమెకు..........''మీ ఇంటికి వస్తా నన్నాడు'' శేషు. ఇంటర్ పరీక్షలయిపోయిన తరువాత రాధకు పెళ్ళి ప్రయత్నాలు జరుగుతాయనే అనుమానంతో...... భయం వేసినా రావద్దని అనలేక పోయింది రాధ.

ఓ రోజు మధ్యాహ్నం వదినతో చెప్పింది రాధ 'గెస్ట్'ని తీసుకు వస్తున్నాను మనింటికని.........ఆ మధ్యాహ్నం శేషు రానే వచ్చాడు..... ఆ అమ్మాయి అతన్ని అన్నయ్యకు, వదినకు పరిచయం చేస్తే వాళ్ళు తండ్రికి పరిచయం చేస్తున్నారు వాకిట్లో.........రాధ కాఫీ కలపడం కోసం వంటింట్లోకి పరుగెత్తింది—గుండె గదుల్లో సంగీత లహరి తార స్థాయిలో ప్రవహిస్తూంటే కాఫీ కప్పులు ట్రేలో పెట్టి తీసుకు వస్తోంది రాధ.........ఆమె ముందు అడ్డుగా వున్నది తెర ఒక్కటే............

''క్షమించండి...... ఈ విషయాలేం నాకు తెలియవు వస్తాను.''

''ఇంకెప్పుడూ రావద్దు'' తండ్రి కంఠం..... అడుగులు వీధి గుమ్మంలోకి వెడుతున్నాయి.

రాధకు ఆ క్షణంలో ఏం చెయ్యాలో తోచలేదు. తను నిలబడ్డది భూమి మీదేనని—తనో మనిషననీ మాత్రం మర్చిపోయింది........

రెండు జతల కళ్ళు, తన ముందునుంచి వెడుతూ—తనని మనిషిని చూసినట్టుగా చూడకుండా గుర్తించి ఆ పరిసరాల్లో నిప్పులు గుమ్మరించాయి........తరువాత వదిన వచ్చింది......

''పద లోపలికి రాధా.''

తను చూసింది—వదిన వైపు. అంతే.

''అత నెవరో తెలుసా. విశాఖపట్టణం మీ ప్రకాశం మామయ్య చిన్న కొడుకు.......రాజారావు తమ్ముడు'' ''ఛీ ఛీ — పాడుమేళం .... వెధవ చదువులు'' తండ్రి కంఠం సణుక్కుంటోంది.

''వదినా''

''రా చెప్తాను'' అంది వదిన లక్ష్మి.

భానుమూర్తిగారి పెద్దమ్మాయి సీత. ఆ అమ్మాయి పుట్టినప్పటి నుంచీ 'రాజారావు పెళ్ళాం' అని అందరూ అనుకున్నారు.........అన్నారు. ప్రకాశం గారు కూడా అప్పట్లో సీతను కొడుక్కి చేసుకుందుకు ఇష్టంగానే ఉండేవాడు. కాని, సీత ఎదిగే నాటికి భానుమూర్తిగారి ఆస్తి హరించుకు పోవడం—ప్రకాశం హఠాత్తుగా ధనార్జనాపరుడవడం ఒకేసారి జరిగాయి........దాంతో ఆయన సీతను కోడల్ని చేసుక్కుందుకు మౌనంగానే తిరస్కరించాడు. అంతవరకూ సీతనే పెళ్ళాడతానన్న రాజారావు కూడా తల్లినీ, తండ్రినీ, వంకబెట్టి—యం. బి. చదివిస్తానన్న మామగారికి అల్లుడిగా మారిపోయాడు. ఆ తరువాత సీతకు పెళ్ళవడానికి ఐదేళ్ళు పట్టింది. తీరా పెళ్ళి చేసిన ఏడాదికి సీత—భర్త గుండె జబ్బుతో మరణిస్తే పుట్టింటికి వైధవ్యంతో తిరిగొచ్చింది.

ఒక్కొక్క తరుణంలో మనిషికి—కర్మ సిద్ధాంతం చేతకానితనం కప్పుకుందుకు — ఏవిధమైన ఆత్మవంచన చేసుకుని బ్రతకడానికి ఉపయోగిస్తూ ఉంటుంది.

కానీ, భానుమూర్తిగారు కర్మ సిద్ధాంతంతో కూతుర్ని—సంసారాన్ని—సోదర్నినా ఈ ప్రళయానికి కారణం ప్రకాశంగారి కుటుంబమేనని మర్చిపోలేక పోయాడు........ఇంట్లో ఎవర్నీ మర్చిపోనివ్వలేదు.........అలా ఆ కుటుంబాలు రెండూ విడిపోయాయి. లక్ష్మి ఇవన్నీ చెప్పి, ఆఖరిగా అంది ...

''ఆలోచించుకో రాధా'' అని.

''వాళ్ళ కుటుంబం మన కింత అన్యాయం చెయ్యకపోతే సీత బ్రతుకేకాదు. నా బ్రతుకూ బాగుండేది.........యం. ఏ. చదువుదామను కొనే వాణ్ణి.........సరిగ్గా సీత పెళ్ళితో నా చదు వాగి పోయింది'' అన్నయ్య అన్నాడు.

''పెద్ద బావ చేసిందానికి''.........రాధ అనబోయింది.

''తల్లికి పుట్టిన పదుగురూ సంగీత పాఠకులే'' అంది కోపంగా తల్లి.

''నాకు జరిగిన అన్యాయం ఏలాగూ తీరేది కాదు.......ఆ రోజు మనల్ని తిరస్కరించి పోయిన వాళ్ళ............నువ్వు మాత్రం కోర్చుకో గలవా—నాన్నెంత బాధ పడతారో'' సీత అంది.

రాధకు చెప్పాలంటే ఇక మాటలు రాలేదు. లేచి గదిలోకి వెళ్ళిపోయింది......అందరూ భయంగా ఒకళ్ల నొకళ్లు చూసుకున్నారు.

* * *

వారం తరువాత కూడా రాధ శేషుకి పదిమంది స్నేహితురాళ్ల మధ్య తప్ప కన్పించలేదు. మనకు అందదనుకున్న వస్తువుమీద మమకారం మరింత పెరుగుతుంది అందుకే శేషు రాధకు ఉత్తరం వ్రాశాడు.

నిజానికి రాధ ఎవరితోనూ చెప్పుకోలేక పోయింది గానీ, ఈ వారం రోజులూ నరకాన్నే అనుభవించింది ఉత్తరం చూడగానే వెర్రి నవ్వు వచ్చింది అతని మాట ప్రకారం బీచ్‌కు వెళ్ళింది జరిగిందంతా రాధ చెప్పాలనుకునే లోపునే చాలామటుకు అతనే చెప్పి, పైగా అన్నాడు.

''అయితే అన్నయ్య పొరబాటుచేస్తే—దానికి నేనేం చేస్తాను రాధా దీనికీ మన పెళ్ళికీ సంబంధమేమిటి.''

''ఉంది బావా ... నీ కాళ్ళు నాన్నగారు ఏ మొహం పెట్టుకుని కడుగుతారు — అందులో ఆయన చాలా పట్టుదల మనిషి కూడానూ.''

''రాధా'' అతను ఆవేశంగానే అరిచాడు.

''అవును బావా........మనిళ్ల మధ్య ఎప్పుడో మూసుకున్న తలుపులు—మనిద్దరం కలిసి ఈ రోజు తెరవచ్చు.........కానీ వాటి వెనుక ఇప్పటికే రొంపి పేరుకుపోయి వుంది.......మనం ప్రయత్నం చేసినా తలుపులు తెరిచామన్న సంతృప్తి తప్ప ఎవరూ అడుగు కదపడానికి ఇష్టపడరు.........''

''చదువుకుని—నువ్వూ అలా మాట్లాడితే...''

—42 వ పేజీ చూడండి

పోలీస్ చీఫ్ డాన్ వైసెన్ట్ రెగ్వేన్లో

బడలోనా బంగళాలో స్త్రీ శవం

నా అనుభవంలో కెల్లా పెద్ద పరిశోధన-17 (స్పెయిన్)

ఒక చిన్న తప్పు కనుక చేస్తే దానిని కనుక్కోడం పెద్ద కష్టంకాదు—కానీ ఆ తప్పు ఒప్పుకోవడం, దాన్ని సరిదిద్దడం అనేది తేలికయిన పనికాదు. తప్పుడు సాక్ష్యాలని, ఋజువులను ఆధారంగా చేసుకుని, మనం ముందుకు సాగడం ప్రారంభిస్తే అనేక చిక్కుల వలలో ఇరుక్కోవచ్చు. అదే గనక అపరాధ పరిశోధకుడికి సంభవిస్తే ఆ ఒక్క తప్పువల్ల అతని జీవితమే తల్లక్రిందులై పోవచ్చు కూడా.

'బాడలోనా' హత్య కనుపించినంత తేలికయినది కాదని నే మొదటే వూహించాను. నిజానికది హత్య కేసయినా, చాలా చిక్కులుగల, ముప్పతిప్పలు పెట్టగల ఓ కేసు. నాకు మొదట్లోనే ఒళ్ళు మండింది. ఈ హత్య కేసు మొదట సినిమా కథలా ప్రారంభమయి, ఊహాగానాల మీదుగా నడిచి, ఆనక పత్రికా ప్రతినిధుల మనస్సులకు అనుకూలంగా మెలితిరిగి పోయింది. ఇదంతా 1932 మార్చి చివరి రోజుల్లో ప్రారంభమయ్యింది. 'బార్సిలోనా'కి దగ్గరలోఉన్న బాడలోనాలో ఓ బంగళా వెనుక భాగంలో 'కింద' ఓ స్త్రీ శవం కనుపించింది. ఆమె సుమారు ఓ నెల వెనుక హత్య గావింపబడి ఉండచ్చు. ఆమె చేతులూ, కాళ్ళూ గట్టిగా బంధింపబడి ఉన్నాయి. కన్ను ముక్కుతీరూ, పోలికలు కట్టడానికి వీల్లేకపోయింది. కానీ, ఆమెకో ముప్ఫై ఏళ్ళుంటాయని మాత్రం అపిపించింది.

ఆ మేడ ఒక్క అంతస్తుతో ఓ మాదిరి చిన్నదే! ఆ బంగళా సొంతదారు—ఆన్టానియో కరీరా జావ్కోసా—మూడు నెల్ల క్రితమే తన బంగళాను అర్జంటైనామంచి వచ్చిన ఒక ఆసామీకి అద్దె కిచ్చాడు. అతనిపేరు అరీలియో మార్టిన్జ్.

ఈ హత్య కనుక్కున్న నాటికి ఒక నెల ముందే అతను ఆ ఇంటికి తాళంవేసి, తాళం చెవులు ఇల్లుగలాయనకిచ్చి ఎక్కడికో వెళ్ళిపోయాడు. ఇంటాయన కొన్నాళ్ళు పోయాక తన ఇల్లు తాళాలుతీసి లోపలకు ప్రవేశించేసరికి ఓ రకమైన వాసన వచ్చింది. కొంచెం పరకాయించి చూసేసరికి మొదటి అంతస్తులో గదులలో నేల కొంచెం పైకి పోకం పెట్టినట్టు అనుమానం వచ్చింది. అతనికి 'అనుమానం' వేసి, పోలీసులకు రిపోర్టిచ్చాడు. పోలీసు శాఖ 'ఆ భాగం' తవ్వడానికి ఉత్తరువు పొంది, తవ్వేసరికి ఒక గోనె పరదాలో కుట్టబడిన స్త్రీ శవం కనబడింది.

ఆమె ఒంటిమీద లోపల తొడుక్కునే చిన్న గౌను మాత్రమేవుంది. ఆమె దుడ్డుకర్ర చేత కొట్టబడి గాని, లేక వూపిరాడకుండా గొంతు పిసకడం వల్లగాని చనిపోయి ఉండాలని దిన పత్రిక అభిప్రాయపడ్డాయి. ఆమె శరీరాన్ని పరీక్షించి డాక్టరు ఆమెకు సుమారు ముప్ఫై ఏళ్ళుండవచ్చని చెప్పాడు.

ఈ కేసు నా చేతి కొచ్చింది. నేను బాడలోనా వెళ్ళి ఆ నగరం చుట్టుపక్కల మురికి గుడిసెలు చూసేసరికి జీవితంమీదే విరక్తి కలిగింది. వారికి ఇల్లూ, వాకిలీ లేకపోగా, జీవితానికి ఒక ధ్యేయం అనేది కూడా లేదు పాపం!! ఆ హత్య జరిగిన బంగళా కూడా అసహ్యం పొందడానికి అర్హంగావుంది. లోపల అడుగు పెట్టంగానే దుర్గంధం, కంపు స్వాగతం పలికాయి. 'అసలు గదిలో' నేలలో ఒక శవానికి సరిపడినంత గొయ్యి ఒకటి వుంది.


ప్రతి గదీ నిశితంగా పరీక్షించి, రక్తసిక్తమైన బట్టలు, జత కళ్ళ జోళ్ళు, ఒక ఆడవాళ్ళు పట్టుకునే సంచి పోగు చేశాను. అవన్నీ కూడా 'ఆమెకు' చెందినవే అయివుండా లనిపించింది. ఆ బంగళా 'పీనుగుల బంగళా' అనీ, పోలీసులు కొంచెం జాగ్రత్తగా వెతికితే మరికొన్ని శవాలు కనుపించవచ్చనీ ఆ వూరు ప్రజలు అభిప్రాయ పడ్డారు. 'వెధవ వాగుడు' అనిపించింది నాకు. ఈ కేసు గాభరాపెట్టి, తప్పుడు దారులను పట్టించి నానా హంగామాచేసి ఖంగారు పెడుతుందని నే ముందే అనుకున్నాను.

హత్య గనుక జరిగితే—ప్రతి డిటెక్టివ్ ఆఫీసరు ఆ హత్యకు 'కారణం' కనుక్కోడానికి ముందు ప్రయత్నిస్తాడు. కానీ, ఈ హత్యకు 'అలాటి' అవకాశాలు ఆట్టేలేవు. అనుమానితుడు 'అరీలియో మార్టిన్జ్' యొక్క జీవిత విశేషాలు కించిత్ కూడా మాకు తెలియవు. అతను 'ఎలెనిదా—డి న్యూవ్ (తా—సి పోర—ది—లార్డ్స్' తో (ఒక ప్రదేశానికి పేరు) ఆ బంగళాలో అద్దెకున్నాడు. రెండు నెలలు నివసించి, మరో రెండు నెలల కాలం తాళం వేసేశాడు. సాయంత్రం చీకటి పడితేగాని, ఎవరికి కనబడేవాడు కాదని అతని ఇరుగు పొరుగులు చెప్పారు. సన్నగా కొంచెం పొట్టిగా ఉంటాడనీ, చక్కగా ముస్తాబయేవాడనీ, తన దుస్తులకు, తదితర నియమాలకూ చాలా ప్రాధాన్యత ఇచ్చేవాడని కూడా వారే చెప్పారు.

ఇల్లు అద్దెకు తీసుకున్నప్పుడు అతను 'అద్దె పుస్తకం'లో సంతకం చేసినది చూశాను. సంతకం చాలా జాగ్రత్తగా పెట్టబడివుంది. కనుక అది అతని అసలుపేరు అయి ఉండదని నా కనుమానం వచ్చింది గ్రాఫాలజీ (దస్తూరీనిబట్టి ఆ వ్యక్తి తత్వం నడవడిక చెప్పే ఒకానొక కళ) మధ్ద దండగ అనే వ్యక్తులు చాలామంది ఉంటారు. కానీ, నేను వారితో ఏకీభవించలేను. తన ఎడ్రసు తప్ప ఆ పుస్తకంలో అత నిచ్చిన ప్రతి విషయం కూడా అబద్ధమని నా కనిపించింది. "పదో నెంబరు మేడ, కాలీ—డి—టాలర్స్, బార్సిలోనా" అనే ఎడ్రసు నోట్ చేసుకుని బయల్దేరాను.

'ఆ' చిరునామాకు వెళ్ళి ఆరీలియో మార్టిన్జ్ అనే అతను ఆ ఇంట్లో నివసించాడా అని ఆ మేడ సొంతదారు తరఫునవున్న ఒకామెను అడిగాను. ఆమె ఇంటిగలాయన వద్దకు నన్ను తీసుకువెళ్ళి, "అటువంటి పేరు గల వ్యక్తి మాత్రం ఎవ్వరూ నివసించలేదు" అనే విషయం ధృవపరచింది. మార్టిన్జ్‌ని కొంచెం వర్ణించేసరికి ఇంటాయన జ్ఞాపకం తెచ్చుకుని, "ఓహో! కాను—మీరు చెప్పే

—37 వ పేజీ చూడండి



గ్రహస్థితి

మిధునంలో రాహువు, కర్కాటకంలో సూర్య, శుక్రులు, సింహంలో బుధుడు, కన్యలో అంగారకుడు, ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, మీన మేష వృషభ మిధునాలలో చంద్రుడు.

9-8-1963 శుక్రవారము మొదలు
15-8-1963 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం అన్ని విధాలా బాగుంటుంది. వృత్తిలో అనుకూల వార్తలు తెలుస్తవి. ప్రయాణాలు సుఖంగా సాగుతవి. మీ క్రింద పనిచేసే వారివల్ల నష్ట సూచనలు కనుపిస్తవి. కాని, కొన్ని విషయాలలో బాగా సహాయం లభిస్తుంది. ఆర్థికంగా శ్రమ కనుపించి తిరిగి సర్దుబాటు అయిపోతుంది. ఏ ఆలోచన చేసినా మీకు మీ తోటి వారికి కూడా అనుకూలిస్తూ ఉంటుంది. ఒకానొక సమయంలో అకస్మాత్తుగా దుర్వార్తల వంటివి తెలుస్తవి. విలువగల వస్తువులు కొంటారు. ఇతరులకు ధన సహాయం చేయు సందర్భాలలో ముందు యోచన అవసరం. అధికారుల సహాయం కోసం ఎదురు చూడవద్దు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. సాహస కార్యాలు, తొందరపాటు ప్రస్తుతం అంత మంచిదికాదు. 9, 10 తేదీలలో ధన వ్యయం, సంతోషవార్త.

*　*　*

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

సాధ్యమైనంతవరకు నిగ్రహంతో ఉండటం మంచిది. మీరు ఇతరులకు చెప్పునట్టి సలహా తగినంత మృదువుగా కనుపించటం అవసరం. ఒకరిద్దరు మిత్రులు కలహాలకు దిగుతారు. మధ్య మధ్య మీ మనస్సు సరిగా పనిచేయకపోవటంవల్ల మామూలుగా చేయు పనులు కూడా క్రొత్తగాను, శ్రమగాను తోస్తూ ఉంటవి. ఆహార విహారాలలో మీ ఆరోగ్యానికి లోపం రాకుండా ఉండునట్లు చూచుకొనండి. మీకు సహాయం చేయుటానికి సిద్ధంగా ఉన్నవారు కూడా ఈ సమయంలో తప్పుకొంటారు. ఆర్థిక స్థితి బాగుంటుంది. బంధువులవద్ద మంచి లాభవార్తలు తెలుస్తవి. ఇతరులవల్ల నిరుత్సాహం కలుగుతూ ఉంటుంది. స్వశక్తితో అవకాశాన్ని వినియోగించుకొనండి. వ్యవహారాలలో శ్రమ అధిక మవుతుంది. 10, 11 తేదీలలో పుణ్య కార్యాలు, మిత్రలాభం.

*　*　*

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

వృత్తి ఉద్యోగాలలో మిమ్ములను శ్రమ పెట్టేవా రుంటారు. శక్తివంతంగా పనిచేసి పేరును నిలుపు



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

కొంటారు. మీరు చేయు ఖర్చులకు తగినంత ఉపయోగం కనిపిస్తుంది. బంధు విరోధాలు వచ్చి అణగిపోతవి. శక్తికి మించిన పనులు ఏర్పడే సమయం. సుఖం తగ్గుతుంది. ఇతరులకు చేయు వాక్సహాయమునకు తగిన ఫలితం కనుపించక పోవచ్చు. పుణ్య కార్యాలు నెరవేరుతవి. భాగస్తులతో కలసి చేయు వ్యాపారాలు మొదలయిన వానిలో చికాకు రాగల అవకాశా లున్నవి. వారం రెండవ భాగంలో వస్తువులు పోగొట్టుకొంటారు. తాము తప్పుచేసి మిమ్ములను నిష్ఠురాలు మాట్లాడేవా రుంటారు. సాధ్యమైనంతవరకు చిల్లర గొడవల వల్ల మీ కార్యక్రమాలకు ఆటంకం రాకుండా చూచుకొనండి. 11, 12 తేదీలలో ధనలాభం, భారమైన పనులు, మంచివారి స్నేహం.

*　*　*

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

గ్రహస్థితి అధిక భాగం బాగున్నది. మీ మాటకు గౌరవం లభించే సమయం. బాహ్య విషయాలలో ఉత్సాహంతో పరిశ్రమ చేయగలుగుతారు. లోగడ సాహసంగా ప్రవర్తించిన సందర్భాలలో ఇబ్బందులు ఏర్పడగల సూచన లున్నవి. వ్యవహార విషయాలలో తొందర పడతగిన సమయం కాదు. కొత్త వ్యాపారాలు ఆరంభించే ప్రయత్నాలు చురుకుగా కొనసాగుతవి. ఉత్తర దిక్కు మంచి సంతోష వార్తలు తెలుస్తవి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ప్రయాణాలు చేస్తారు. వారం రెండవ భాగంలో ఆదాయం బాగుంటుంది. గొప్పవారిని కలుసుకొనే అవకాశాలు ఏర్పడుతవి. ఆశ వదులుకున్న పనులలో మంచి మార్పు కలుగుతుంది. సుఖ, సంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. 12, 13 తేదీలలో వృత్తిలో అనుకూలత, శత్రు జయం.

*　*　*

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఒక సమయంలో విరక్తి భావం కలుగుతుంది. కాని మొత్తం మీద కానిపని అంటు ఉండదు. ఆయా సమయానికి తగిన శక్తి ఈశ్వరుడు ఇస్తాడు. తలవని తలంపుగా కార్య భారం మీైన పడుతుంది. అధికారులవల్ల మాట వస్తుందేమో నను కొంటారు. ఇతరుల సొరపిట్లను సవరించుకొనటం తగాదాలను పరిష్కరించటం మొదలయిన వాటి

ఈ వారము ధరలు

నువ్వు ధర మందీ అవుతుంది. నెయ్యి తగ్గవచ్చు, మాసెలకు క్రమంగా గిరాకీ వస్తుంది. మిర్చి ధర వారం రెండవ భాగంలో పెరుగుతుంది. ప్రత్తి ధర గత వారంలో వలె ఉంటుంది. ధనియాల ధర తగ్గే అవకాశా లున్నవి.

వల్ల విశ్రాంతి తగ్గుతుంది. వృత్తిలో అనుకొన్న దానికంటె ఎక్కువ డబ్బు వినియోగిస్తారు. స్నేహితుల మాటలను నమ్మవద్దు. ఈ సమయంలో ఇతరుల చేతికి పోయిన వస్తువులు తిరిగి రావటం కష్టం. వారం రెండవ భాగంలో ఎంతో ఆసక్తితో చేసిన పనులు నిరుపయోగం కాగల సూచన లున్నవి. మీరు ఎదురు చూస్తున్న వారి వల్ల ఆదరాభిమానాలు లభించకపోవచ్చు. మాట మృదుత్వంతో కార్యం సాధించుకొంటారు. 13, 14 తేదీలలో సంఘంలో గౌరవం. ప్రయాణ సూచనలు.

*　*　*

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఈ సమయంలో ఇతరులకు చెప్పిన మాటను జరుపుకొనటమే విశేషం. పై ఆడంబరం ఉన్నంతగా యదార్థమైన ఫలితం కనుపించదు. మీకు నచ్చకపోయినా ఎదటివారి మాటను బలపరచ వలసి వస్తుంది. యదార్థం మాటాడటంవల్ల మీ పనులకే ఆటంకాలు, చిన్న చిన్న కలతలు ఆరంభం అవుతవి. సంఘ కార్యాలలో పాల్గొంటారు. అనారోగ్య సూచన లున్నవి. దూరమందున్న బంధుమిత్రుల వద్ద మంచి శుభవార్తలు తెలుస్తవి. ఆదాయం బాగుంటుంది. వృత్తిలో అభివృద్ధి కనుపిస్తుంది. బంధుమిత్రులతో ఉత్సాహంగా గడపగలుగుతారు. పిల్లల ఆరోగ్యాది విషయాలలో లోపం తోస్తుంది. శ్రమను భరించవలసి వచ్చినా పట్టుదలతో కార్యం సాధించుకొన గలుగుతారు. దుబారా ఖర్చులు పెరగకుండా చూచుకొనండి. ఇతరులతో పోటీ పడతగిన సమయం కాదు. 14, 15 తేదీలలో వృత్తిలో ఆటంకాలు, ఆదాయ భంగం.

*　*　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

మా మీద ఇతరులు తప్పులు వెతుకుతారు. అయినా మీ బాధ్యతలను న్యాయంగా జరుపుకొంటారు. ఇతరులకు సహాయం చేసి స్వవిషయంలో బాధపడతారు. సంఘంలో గౌరవ స్థితి బాగుంటుంది. ఆదాయం కూడా సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితంగా ఉంటున్న స్నేహితులు మీతో కలుస్తారు. కుటుంబంలోనివారి ఆరోగ్యం, మీ ఆరోగ్యం కూడా అంతగా బాగుండదు. వృత్తిలో ఇతరుల సంబంధం వల్ల ఫలితం ఉంటుంది. కాని, ఇబ్బందులను ఎదుర్కొనవలసి

ప్రాధమికి ఆ్త్రి
రూపొందించబడిన
యొక్క వెనుక
పాటులో స్వర్గ పొ
కి అడుగుల వెడ
పిమక తీమక వె

సన్‌డౌనర్ అధి
వారి ఇంద్రజాలం
వరకగా మారుతుం
విశ్రాంతిగది అవ
అతిధిని హృదయ
ఆహ్వానింత వచ్చు
వుండదు...విద్రిం
వ్యుదుకూత సౌఖ్య

వారఫలాలు

వస్తుంది. ఆడంబరం లేకుండా ముందుకు పోవలసిన సమయం. వేళకు సరిగా మీ అవసరాలు నెరవేరకపోవచ్చు. శుభవార్తలు తెలుస్తవి. వారం చివర భాగంలో వితరణ తెలియని ధన వ్యయం కనుపిస్తుంది. మిమ్ములను గురించి అపవాదులు ప్రచారం కాగల సమయం. వస్త్రాలు, అలంకారాలు మొదలయినవి కొంటారు. 9, 10 తేదీలలో దేహబాధలు, ఋణభారం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఒకప్రక్క అమితమైన ఉత్సాహం. మరొక ప్రక్క అందుకు వ్యతిరేక కారణాలు. మీ ప్రయత్నాలు ఏవీ ఆగవు. అన్నివిధాలా ఆదరణ లభిస్తుంది. ఒకటి, రెండు సందర్భాలలో అంతరంగంలోనే నిగ్రహించుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ధనాదాయం గతవారం కన్నా బాగుంటుంది. అధికారులు అనుకూలిస్తారు. ప్రయాణావకాశాలున్నవి. మంచి సలహా లభించి, సక్రమంగా ఫలితం పొందగలుగుతారు. పండితులతో స్నేహ సంబంధము కలుగుతుంది. క్రొత్త క్రొత్త వ్యూహాలు వస్తూ ఉంటవి. విశేషంగా డబ్బును వస్తు రూపంలోకి, స్థిరాస్తి రూపంలోకి తీసుకొని రాగలుగుతారు. మిమ్మలను గురించి పదిమంది ఘనతగా చెప్పుకొన తగిన అవకాశం లభిస్తుంది. ఒక కార్యం సాగిస్తూ అకస్మాత్తుగా దానిలో మార్పులు చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటారు. 10, 11 తేదీలలో కలహ ప్రసంగాలు, కొద్ది లాభం.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఒక విధంగా చిక్కుల నుంచి బయట పడినట్లే భావించ వచ్చు. ఆదాయం పెరుగుతుంది. పదిమందికి మీవల్ల ఉపకారం జరుగవలసిన సమయం. గత కాలంలో జరిగిపోయిన విషయాలను మరచిపోవటం అవసరం. వ్యవహారాలలో మీరు ఒక మెట్టు దిగి సులభంగా పరిష్కరించుకో గలుగుతారు. ఎదుటివారి నిష్ఠుర ప్రసంగాలకు తగిన సమాధానం చెప్పగలుగుతారు. తీర్థయాత్రలు మొదలయిన వాటివల్ల ధనవ్యయం. వృత్తి వ్యాపారాలలో ఇంతకు ముందుకన్నా ఉత్తమమైన అవకాశాలు లభిస్తవి. పడమర దిశనుంచి కాని, దక్షిణ దిశనుంచి కాని కష్టవార్తలు తెలుస్తవి. కొన్ని సమయాలలో కారణం తెలియకుండా భయపడతారు. కుటుంబంలో తలపెట్టిన శుభ కార్యాలు ముందు ఆటంకాలు వచ్చి తిరిగి ప్రయత్నించవలసి వస్తుంది. వారం రెండవ భాగంలో ప్రయాణ సూచన లున్నవి. 11, 12 తేదీలలో కలహ ప్రసంగాలు, శారీరకంగా శ్రమ.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

గత కొన్ని వారాలకన్నా ఎంతో హాయిగా, గౌరవంగా ఉంటుంది. దేని కది స్వల్ప మొత్తంగా

వారఫలాలు

కనుపించినా మొత్తంమీద ఆదాయం బాగుంటుంది. ఎవరివల్ల మీకు కష్టం కలుగుతుందని అనుకుంటున్నారో వారే మీకు ధైర్యం కలిగిస్తారు. వృత్తిలో అయినవారివల్ల పోటీ ఏర్పడుతుంది. కుటుంబంలోనివారు మీ మాటను కొన్ని సమయాలలో అనుసరించక పోవచ్చు. చేతికి అంది వచ్చిన పెద్ద లాభాలు కారణం తెలియకుండా జారి పోగలవు. చేతినిండా తగినంత పని, ఉత్సాహము బాగుంటవి. బంధువులు వస్తారు. వాత దోషంవల్ల అనారోగ్య భావం తోస్తుంది. ఋణ శేషాల విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దు. వ్యాపార వ్యవహార ప్రసంగాలలో స్వయంగా శక్తి, తగినంత ఆసరా చూసుకోకుండా ముందు మాట ఈయవద్దు. దుబారా ఖర్చులు తగ్గుతవి. 12, 13 తేదీలలో ధనలాభం, ధర్మకార్యాలు.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా.)

ప్రస్తుతం ధైర్యం అవసరం. స్వంత మనుష్యులవల్లనే మీ పనులు ముందుకు సాగకుండా మెలికలు పడుతవి. సాధ్యమైనంతవరకు ఇతరుల సలహాను అనుసరించకుండా ఉండటం మంచిది. పిల్లల మూలంగా సంతోషం కలుగుతుంది. మీరు ఇతరులకు ఈయవలసిన డబ్బుకు వత్తిడి కలుగ తగిన సమయం. కార్యభారంతోపాటు ఆదాయం పెరగదు. పెద్ద మనుష్యుల సంపర్కంవల్ల గౌరవ మర్యాదలు పెరుగుతవి. ఇతరులు మిమ్ములను హాస్యంగా మాట్లాడినా ఓర్పుతో ఉండటం అవసరం. మీ సహాయాన్ని ఆశించి స్నేహం కలుపుకొనేవారు ఉంటారు. అలంకారాలు, ఆభరణాలు మొదలయినవి కొనే ప్రయత్నం అనుకూలిస్తుంది., కాని, శ్రమ నిరుత్సాహము కలుగుతవి. వారాంతంలో కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది. 13, 14 తేదీలలో మంచి స్నేహము, ప్రయాణ సూచన, కార్యసిద్ధి.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఇతరుల వల్ల అనవసరంగా మాటలు వస్తవి. ఆదాయం లభిస్తుంది. అయితే, తగినంత సుఖము శాంతి లభించక పోవచ్చు. ముందు ఆటంకాలు వచ్చినా ధర్మ కార్యాలు పూర్తిచేయ కలుగుతారు. వ్యాపారం వంటి పనులలో ధనం అధికంగా పెట్టవలసి వస్తుంది. మధ్య మనుష్యులవల్ల అణగిపోయిన విరోధాలు తలెత్తగల సమయం. జాగ్రత్తగా ఉండండి. అంది వచ్చిన అవకాశాలు కొన్ని చేయిజారి పోయినా ఆదాయము, పలుకుబడి పెరుగుతవి. నరములయందు బలహీనత తోచగల సమయం. అధికారుల విషయంలో కొంచెం జాగ్రత్తగానే యుండండి. అభిప్రాయ భేదాలు వడుతూ స్నేహాన్ని కొనసాగించటానికి ప్రయత్నించే మనుష్యులు తటస్థ పడతారు. కాని, ముందే అట్టి వారితో లావాదేవీలు తగ్గించుకొనటానికి ప్రయత్నించండి. సంఘంలో గౌరవంగా మసలుకో గల్గుగుతారు. 14, 15 తేదీలలో విష్ణు కొట్టు సుఖభంగము. ★



"సుదీర్ఘమైన శతచిత్రయాత్ర అంతా అయ్యాక, అదో చిత్రంగా మనస్సు ఉద్వేలంగా ఉంటుంది" అంజలీదేవి.





శవిత్వమా? లేదా?

సీతగా నాకు మహత్తరమైన అనుభూతి కలిగింది.

తెరమీద-తెరవెనుక

పిరాజీ

విజయవంతమైన శతచిత్రయాత్రలో ఆంధ్రుల అభిమాన కథానాయిక అంజలీదేవి: ఇప్పటికీ వన్నె తరుగని తార!

అప్సరాతలోను, ఇలవేలుపులోను అనే నటన నటన కాదనీ, ఆ పాత్రల కొక గొప్పతనం తన కళా తపస్సువల్ల యిచ్చినదనీ నే ననుకున్నాను. చాలా మంది ఒప్పుకున్నారు.

జయభేరి ప్రభుత్వానికి కూడా వచ్చింది (మెరిట్ సర్టిఫికెట్) ఋణానుబంధం, శాంత, స్వర్ణ మంజరి అనే యిటీవలి చిత్రాలు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంస లిచ్చిన చిత్రాలు.

భూలోకరంభ :

సతీ అనసూయ !

సతీ అనసూయ భూలోకరంభాను, రంభా అన సూయానా ? నేనేదో అబద్ధా లాడుతున్నా ననుకో కండి.

శ్రీ లక్ష్మమ్మ అనార్కలి కూడా అవుతుంది.

తెలుగువాళ్ల అంజలీదేవి వెండితెరమీద గత పది హేను పద్దెనిమిది సంవత్సరాలుగా ఇలాంటి సాధ్యా సాధ్యాలను ప్రజా హృదయరంజకంగా సాధించి, అప్పటికీ యిప్పటికీ ఒకే రకంగా ఆంధ్రుల అభి మాన తారయై ప్రకాశిస్తోంది. విభిన్న తత్వాలు వింత వైజాలు గల పాత్రలన్నీ ఆమె శత చిత్ర యాత్రలో విజయసోపానాలై రాణించాయి.

స్వప్న సుందరి

సువర్ణ సుందరి

శత చిత్ర సుంద

ఇవాళ ప్రేక్షకుల హృదయాల్లో సీతగా నిలిచి పోయింది. లవకుశ వర్ణచిత్రంలో ఆమె రాముణ్ని రామాయణాన్ని గొప్పచేసిన సీతమ్మ పాత్రను పోషించింది.

"ఇంతకంటే క్లిష్టమైన యిష్ట మైన పాత్ర మరొకటి ఎలా ఉంటుంది ?"

(శ్రీమతి అంజలీదేవి మాట (ప్రశ్న) ఇది !)



" ఆంధ్ర సచిత్ర వారపత్రిక వారం వారం చదువుతాను. "



సొగసైనవి,
దర్జాఅయినవి,
సౌఖ్యకరమైనవి

బొంబే డైయింగ్ వారిచే తయారుచేయబడిన వివిధ రకముల సూటుగుడ్డలు మరియు చొక్కాగుడ్డలతో తయారైన దుస్తులలో మీరు సొగసుగా కనపడతారు తెలుపు రంగులో మరియు వివిధ రంగులలో టస్సూర్లు, గేబర్డీన్లు, డ్రిల్లులు మరియు పాప్లిన్లు 'టెబిలైజ్' చేయబడినవి లేక 'సాన్ఫొరైజ్' చేయబడినవి లభిస్తున్నాయి బొంబే డైయింగ్ వారి సూటుగుడ్డలు మరియు చొక్కాగుడ్డలు కొంటే మీ డబ్బుకి మంచి విలువ లభిస్తుంది!

దేశమంతటా మంచి చిల్లర బట్టల దుకాణముల వద్ద మరియు
ఈ క్రిందివారి వద్ద కూడ లభిస్తున్నాయి:

దక్షిణ భారతమునకు డిస్ట్రిబ్యూటర్లు:

చెల్లారామ్స్

మద్రాసు మరియు హైదరాబాదు

బొంబే డైయింగ్

ది బొంబే డైయింగ్ & మ్యాన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్

JWT BD 1149

మెట్లు: మెట్లమీదుగా ఎక్కిన సౌధాలు!

గొల్లభామ, బాలరాజు, కీలుగుర్రం, చిత్రాలు సోపానాలు కాగా పల్లెటూరిపిల్ల, శ్రీలక్ష్మమ్మకథ, నిర్దోషి, చిత్రాలు ఆమెనెగ్గిన అగ్నిపరీక్షలు!

నిలదొక్కుకున్న చిత్రాలూ:

నిచ్చెనలై తారాపథం ఇచ్చిన చిత్రాలూ.

తిలోత్తమ పరదేశి రేచుక్క రాజనందిని చిత్రాలు పేరు నిలబెడితే సువర్ణసుందరి భట్టివిక్రమార్క బాలనాగమ్మ చిత్రాలు తారాపథానికి నిచ్చెనలైయ్యాయి!



"సీత పాత్రను నాకు ఇచ్చినప్పుడు కించిత్ గర్వమూ, బోలెడంత భయమూ, రెండూ వేశాయి! సీతమ్మవారిమీద ప్రజలకున్న భక్తి శ్రద్ధలు వేరు. అంజలీదేవి మీద వారి కున్న ఆదరాభిమానాలు వేరు. అయితేనేం—సీత పాత్రను అంజలీదేవి తన అనుభవాన్ని అధ్యయనాన్ని, కళాతపస్సును ధారపోసి పోషించింది. ప్రేక్షకులు తెలుగు దేశంలో యీ పాత్ర పోషణకు జోహారు లిస్తున్నారని వినికిడి. ఇహాకా పాత్రను తాను వేయకపోతే మరొకరు వేయరా? అన్నది వేరే మాట కాని, 'సీత' గా వెండి తెరమీద సార్థకతను సాధించిన తృప్తి, ఘనతా రెండూ శ్రీమతి అంజలీదేవిని పులకింపజేశాయి!

"మహనీయురా లామె ; ఆ పాత్ర నే నెంతగానో మననం చేసుకున్నా"

శ్రీమతి అంజలీదేవి ఈ పాత్రను తాను ఎంతగా మననం చేసుకుని ధ్యానం చేసుకుని నటించిందో చెప్పినప్పుడు వింటున్న నాకు ఈ అనుభవశాలిని పాత్రలను ధరించే తీరు తెన్నులు—కొత్తవారికి మార్గదర్శకాలైతే ఎంత బాగున్ను! అనిపించింది.

"నటన అంటే అబ్బో అన్నీను"

"నటన అంటే అందమా ? ఎక్స్‌ప్రెషనా ? కళా? తపస్సా ? తెలివా ? కృషియా ? కోర్కెలా ?...."

"ఇవేమీ గాదు, ఇవన్నీను .... నటిస్తున్నప్పుడు సిన్సియారిటీ, భయభక్తులు యివి చాలా ముఖ్యం నటనలో గొప్పదనం కోసరం పట్టుదలా, ఆదర్శం ఉండటమే మార్గం"

శ్రీమతి అంజలీదేవి నటిగా, నాట్యతారగా "నిర్మాత" గా ఇంచుమించు సినీ నాటక రంగాలలో ఇరవై పైచిలుకు సంవత్సరాల అనుభవం ఉన్న అగ్రస్థాయి కళాకారిణి! ఆమెకు ఇలాక ఈవిధంగా కళ గురించి, పాత్రధారణలోని శ్రద్ధాసక్తుల గురించి చెప్పవల్సిన అగత్యంలేదు.

'కళ నన్ను వరించింది' అనో పాత్రలు నే చెప్పినట్లు వింటాయ్ !" అనో గర్వంగా ఒక్కమాట ఒక్క విరుపు చాలు! అనేసినా చెల్లుతుంది. 'అబ్బ! ఎంత గొప్పగా అన్నది' అంటామేమో కూడా—మనం ఇక్కడే అంజలీదేవికీ మిగతావాళ్లకీ తేడా.



"అసలు నేను యిప్పుడు ఎక్కువగా ఎందుకు నటించడంలేదా ?"



ట్రాఫీలు పతకాలు అన్నీ పుచ్చుకున్న అంజలీదేవి యిటు ప్రేక్షకుల మన్ననా, అటు నిర్మాతల ప్రశంసా రెండు పుచ్చున్నది. 'ఆదే జీవితం' కదా అంటుందామె కృతజ్ఞతతో.

సోపినాళ్ళ అగ్రశ్రేణిలో నిలబెట్టి అఖిలభారత ఖ్యాతిని ప్రసాదించింది!

హిందీలో ఆమెకు జూబిలీ చిత్రాలున్నాయి.

1946 సంవత్సరం జనవరి 13 వ తేదీన గొల్లభామలో అడుగుపెట్టిన యీమెకు అడుగడుగున విజయ పరంపర వచ్చి 1950లో మద్రాసు ప్రభుత్వ మోషన్ పిక్చర్ ఎకాడమీవారు ఉత్తమ తారగా సత్కరించడం జరిగింది.

"గ్లామర్ అప్పీలు యీ రెండూ నటన కాటంకాలా ? పాతివ్రత్యం వేషాలవాళ్ళు వేరే ఉంటారా ? ఉండాలా ?" అన్నాను నేను.

"అయితే నేను అసలు తార నెందు కవుతాను ?" మృదువుగా నవ్వుతూ అడిగింది!

ఎందుకంటే ఈమె తొలి చిత్రాల్లో 'గ్లామర్ రాణి' యే, అప్సర రంభా, తిలోత్తమ వేషాలేగా వేసి!" ఉదా॥కి గొల్లభామ తర్వాత బాలరాజు, మదాలస, మాయారంభ చిత్రాలు ఉన్నాయ్.

ఐతే మరి "పల్లెటూరిపిల్ల" ? మళ్ళీ



పరదేశి సెట్టుమీద......

కళాసరస్వతిని ఆమె శిష్యురాలిగా శుశ్రూషచేస్తూ ప్రసన్నం చేసుకున్నది!

"అసలు నేను యిప్పుడు ఎక్కువగా ఎందుకు నటించడంలేదా ?"

చాలామంది అనుకున్నట్లు నేను ఇక చాలనాకు. చాలినంత కీర్తి, ధనమూ వచ్చాయనో లేదా ప్రాణం విసిగింది అనో సినిమాలను తగ్గించుకోలేదు" అని చెప్పిందామె.

"ఏ ఈడుకు తగ్గ వేషం—ఏ స్థాయికి తగ్గ పాత్ర ఆ యీడులో ఆ స్థాయిలో ఒక నటి ధరించాలి. అలా చేస్తే ఒక జీవితమంతా వెచ్చించి, శ్రమించి తపస్సుచేసి సాధించిన కళాతృష్ణ సార్థకమవుతుంది .... అలాగాకండా ఇవాళ కూడా అన్ని రకాల వేషాలకు నేనే తలూపుతే—కొత్తవాళ్ళకు చోటూ ఉండదు—కొత్తదనమూ ఉండదు" అన్నదామె.

"నేను తక్కువ సినిమాలలో వేస్తానూ అవ

తెరమీద తెరవెనుక

దానికి కారణం కాలేజీ అబ్బాయిల ప్రక్కన అమ్మాయిల వేషాలున్న కథానాయిక వేషాలు ఇవాళ నాకు రాణించవు. అవి నేను నటించగలిగితే అది వేరే మాట! కాని అవి నాకు నప్పవు .... ఎందుకంటే ప్రేక్షకుల మనసుల్లో ఒక స్థాయినించి, ఒక స్థాయికి, ఒక పాత్ర నుంచి ఒక ఉదాత్తతకీ నేను 'నటి' గా పెరుగుతూ వచ్చాను. పరిణతికి, ప్రతిభకు గీటురాళ్ళయిన సీత, లక్ష్మీదేవిలాంటి పాత్రలను జీవించాను."

"ఇప్పుడు *గంభీరోదాత్తమైన క్లిష్టమైన* పాత్రలు నా కిష్టం."

పాతకథ [illegible]న!

గజ్జె కట్టినా, గంభీరమైన పాత్రధారణ చేసినా ఆమెలోని పల్లెయూరిటే ఆమెకు బంగారు

క్కువనుకుంటారు, తిలోత్తమ అయ్యాక నిర్దోషి చిత్రం? —అంటాఅ 'సమర్థత' అనే పదార్థం ఒక్కటి ఉంది అది ఉంటే అన్ని రకాల పాత్రలనూ అద్భుతంగా పోషింపగలమూ అని ఆమె అడిగిన ప్రశ్నకు అర్థమూ తాత్పర్యమూను! .... కళా తపస్సు అంటే ఆ సరస్వతీ భక్తులకు ఆమె కటాక్ష ముండాలి అని భావం!

శ్రీలక్ష్మమ్మ కథ తర్వాత కథకీ ఆమె అంతకు క్రితం కథకీ చాలా తేడా ఉంది.

"రాత్రీ పగలూ విపరీతంగా పనిచేశాను శ్రీలక్ష్మమ్మ కథకి — అదో చిరస్మరణీయమైన పాత్ర నాకు—"

కళచిత్ర యాత్రలో అది మంచి మలుపు!

ఆమె ప్రస్తుతం సొంత సంస్థ అంజలీ పిక్చర్స్ కార్యకలాపాలలో భర్త శ్రీ ఆదినారాయణ రావుకు చేదోడు వాదోడుగా ఉంటున్నది. వాళ్లి ప్పుడు పెద్ద తారాగణంతో హిందీ చిత్రం జోరుగా పూర్తి చేస్తున్నారు. ఇందులో వైజయంతీమాల నటిస్తున్నది. ఆమె స్వయంగా నటి మ్మాస్త్న తెనుగులో మరోక సాంఘికం సెట్‌లకు వెళ్లారు!—అంటాఅ ఆమె చాలా బిజీగా ఉన్నమాట వాస్తవం.

పత్రిక అంటే ఉన్న గౌరవం

ఐతేనేం!

గడియారం చూసుకుంటూ పలకరించలే దామె! వస్తూనే "మీరింత ఆలశ్యంగా వచ్చారు. అమూల్యమైన కాలం వృథా అయిపోయింది" అనలేదు.

"రండి! రండి! మీరు వస్తే ఆఫీస్‌కి ఫోన్ య్యమని చెప్పేను. మీరు రాగానే వాళ్లు ఫోన్ శారు. నే వచ్చేశాను—ఆలశ్యమయ్యానా?" ఆమె పలకరింపును అందుకున్న నాకు— అనుకున్న వేళ కన్నా ఆలశ్యంగా వెళ్లిన నాకు గొంతుకలో వచ్చి వెలక్కాయ బడ్డది.

"నేనే చాలా లేట్ అయ్యాను" అని ఒప్పుకున్నాను. పైగా వాళ్లిల్లు కథల్లో రాసే సుందర హార్మ్యంలా ఉందేమో, నేను దాన్ని మెచ్చుకోడంలో మునిగి ఉన్నాను! గమక కాలం గమనం తెలియలే దన్నాను.

శ్రీమతి అంజలీదేవి ఉద్దేశంలో ఔదార్య మున్నది. అభినివేశ మున్నది. కొత్తవాళ్లకు అవకాశ మే కాదు. అభ్యాసాన్ని కూడా ఇవ్వవల్సిన పెద్ద తారలలో ఉండగల లక్షణాలు ఈమెలో చాలా న్నాయి.

తా నెక్కిన మెట్లను, తాను అందుకున్న తారాప థాలను, వాటి విలువను ఆమె పూర్తిగా ఎరుగును. అయినా ఆమెలో గర్వ మున్నది లేదు.



ఋణానుబంధంలో....

"అసలు నేను నటించుదా మనుకున్న హిందీ చిత్రమే యీ 'ఫూలోంకీ సేజ్.' కాని మానే శాను .... అసలు నేను నాలుగైదేళ్ల క్రితం వరకూ విపరీతంగా అనేక చిత్రాలలో, అడిగివి నిర్మాతదే పాపం అన్నట్లుగా, కాల్‌షీట్‌లు యిస్తూ అహర్నిశలు పనిచేశాను .... నిర్మాతలకు మాట యిచ్చిన తర్వాత— స్వార్థపూరితమైన పంతాలే కాదు. ఆరోగ్యంలాంటి కారణాలు కూడా నేను సరకుచేసే దాన్ని కాదు. 'వర్క్' పూర్తి చేస్తేగాని నిద్రపోయే దాన్ని కాదు. అయితే అప్పట్లో నిద్రకు టైము లేనంత వర్క్ ఉండేది. దరిమిలాన కాంట్రాక్ట్‌ లవగానే కొత్త కాంట్రాక్ట్‌లు నిరాకరించి 'విశ్రాంతి' తీసుకోడం మంచిదని హితులూ పెద్దలూ అన్నారు. నేనూ అదే ఫీలయ్యాను."

శ్రీమతి అంజలీదేవి సమర్థవంతమైన నటన నిర్మాతలకు గ్యారంటీ లాంటిదే అయినా ఒక రిద్దరు తప్ప ఆమెను బలవంతాన ఒప్పించలేకపోయారు. ఆమెకు యివాళ 'నటి' గా, 'తార' గా, 'అందాల తార' గా కావల్సినంత పేరు ఉన్నది.

ఇవాళ నా బాధ్యతలు యితరత్రా పెరిగాయి!

శ్రీమతి అంజలీదేవి నేడు ఇల్లాలు, తల్లి, యజమానురాలు, అన్నింటికన్నా మించి దైవభక్తురాలు. వీటి అన్నింటికి తన దైనందిన జీవితంలో అవసరమైనంత సమయాన్ని వెచ్చించాలి! బాధ్యతలను నిర్వహించాలి!

"కాల్‌షీట్‌లకు వెళ్లడం, రావడం, రావడం వెళ్లడంగా గడిచిపోయిన పర్వతదశలో శతదినోత్సవాలు, కొత్త విడుదలలూ, రజితోత్సవాలు, చిత్ర విజయాలు, అపజయాలు మొదలైనవాటి రాపిడిలో, రద్దీలో సతమతమైపోయిన మానసిక, శారీరక యంత్రాలకు కాస్త తెరిపి, తెన్నూ కావాలి."

"ఇంత సుదీర్ఘయాత్రా? అది తల్చుకుంటే యివాళ ఎలా ఉంటుంది?"

ఆశ్చర్యంగా, కుతూహలంగా అడిగాను నేను! పిన్నియర్‌గా ఉదాత్త భంగిమలో చిరునవ్వు నవ్వేసిందామె!

"ఎలా ఉంటుందా?" అని.

(మిగతా పైవారం)

బంగళాలో స్త్రీశవం

26 వ పేజీ తరువాయి.

వర్ణన—బెన్జామిన్ బాల్ఫ్స్ అనే అతనికి సప్పుతోంది. అతను కొన్నాళ్ళిక్కడ ఉన్నాడు. అతను వాగుడుగాయి కాదు. చాలా తక్కువ మాట్లాడేవాడు. ఒక పద్ధతిని జీవితం గడిపే వాడిలా ఉండేవాడు. ఎప్పుడూ మూతి బిడాయించుకుని ఉండేవాడు. ఒక్కసారి మాత్రం నాతో తనకి బార్ని లోనాకి కొంచెం దూరంలో మంచి బంగళా ఉన్నట్లు చెప్పాడు" అని అన్నాడు.

మా రికార్డులు తిరగేయ్యగా, బెన్జామిన్ బాల్ఫ్స్ ఒక మోసగాడని తేలింది. అతను చాలా పట్నాల్లో పోలీసులకు పరిచితుడు. అతను పరిదిద్దడానికి వీల్లేనంతగా పాడైపోయిన మనిషి. జాదగాడు. పైగా చమత్కారంగా తప్పించుకోగల నేర్పు కలవాడు. ఆ రకంవారి జీవితాల లాగానే బాల్ఫ్స్ జీవితం కూడా ఉయ్యాలలా—సుఖ దుఃఖాలమధ్య (డబ్బుకల—లేని స్థితి)వూగిసలాడుతుండేది. బాల్ఫ్స్ అరిలియో మార్టిన్స్ ఇద్దరూ ఒకరేనని వూహించి, నిరూపించడం అంత కష్టమయిన పనికాదు. పోలీసు రికార్డులోవున్న 'అతని' ఫోటో కాల్—ఓ—టాంక్స్ తోనూ, బాడలోనాలోనూ అతని పొరుగింటివారికి చూపించి 'ఇద్దరూ ఒకరే' అనే విషయం తేల్చుకున్నాను.

కనుక అనుమానితుణ్ణి హంతకుడుగా బంధించవచ్చు. కానీ, చనిపోయిన ఆమె వివరా లేమీ తేలలేదు. హత్య నిరూపించడానికి అవే చాలా ముఖ్యం. నల్లని జుట్టుగల ఓ లావుపాటి అమ్మాయితో 'అతను' చాలాసార్లు తిరిగేవాడట. ఆమె పేరు యులేలియా మైనో అని కూడా తెలిసింది. ఆమె వివాహిత! కాల్—డి—లా—కడినా లో ఒక రూములో ఇద్దరూ కొన్నాళ్ళు ఉండేవారనీ, ఆనక మటుమాయం అయిపోయారనీ, ఎక్కడకు వెళ్ళారో తెలీదనీ చుట్టు పక్కల వాళ్ళన్నారు.

యులేలియా—'గ్రానోలర్స్' అనే వూరునుంచి వచ్చిందనీ, ఆ వూళ్లో ఆమె సవతి తల్లి ఉంటోందని తెలిసి, ఆమెను కలవడానికి వెళ్ళాను. నన్ను చూసేసరికి ఆమె గతుక్కుమని, ఆనక తమాయించుకుంది. నే నెందుకొచ్చానో ఆమె గమనించినట్టు కనిపెట్టాను. ఆ ఇంట్లో ముక్కలు ముక్కలుగా చింపివేసిన ఉత్తరం ఒకటి దొరికింది. అవన్నీ కలిపి ఉత్తరం చేసి, చదివాను. అది యులేలియా వద్దనుంచి వచ్చింది. తను ఒక స్నేహితునితో బార్సిలోనా వదలి (వేరేటోటుకు) వెళ్ళిపోతున్నట్టు రాసి, చదవడం అయిపోయాక, ఆ ఉత్తరాన్ని నాశనం చెయ్యమని కూడా రాసింది. 1932, మార్చి 23 వ తేదీ బాడలోనాలో హత్యకు రెండు రోజులముందు ఆ ఉత్తరం రాయబడింది.

బాల్ఫ్స్‌కు ఉలేలియాకు కల సంబంధం ఈ కేసుకు కొంత ముఖ్యం. కానీ, చనిపోయిన ఆమె పేరు యులేలియా అని నిర్ధారణ కాలేదు కదా! పోస్ట్ మార్టమ్ రిపోర్టుతో నేను సంతృప్తి పడలేదు. కానీ, డాక్టరు ఇచ్చిన రిపోర్టులో తప్పులు పట్టి 'మరోసారి సరిగా చూడండి' అనడం అవివేకం. ఆమె వయస్సు ముప్పయి ఏళ్ళకుమించి

ఒక్క గంట కూడా ఎక్కువుండడానికి వీల్లేదని డాక్టరు గట్టిగా చెప్పాడు. కాల్—డి—టాలర్స్‌లో వున్న భోజన గృహం—ఈ అనుమానాల కన్నిటికీ సమాధానం ఇవ్వగలదని తోచి, అక్కడికి వెళ్ళాను.

బాల్స్ప్ర తన గృహంలో ఎమ్మిలేన్గర్ అనే అరవై ఏళ్ళ ఆమెతో కొన్నాళ్ళున్నట్టు అతను చెప్పాడు. ఆమె కీర్తిశేషుడైన ఓ సివిల్ ఆఫీసర్ భార్య అని కూడా చెప్పాడు. ఆమె మరీ త్రాగుబోతుగాక పోయినా, తాగుతుందని చెప్పక తప్పదనీ, దాని క్కావలసిన డబ్బు తన దగ్గరున్న నగలు తెగ నమ్మి తెచ్చుకునేదనీ, ఆమె మకాం ఎత్తేసి వెళ్ళిపోయేటప్పుడు ఒక చిలకని వదిలిలేసిందని చెప్పి, ఆ చిలకని నాకు చూపించాడు. పాపం ఆ చిలుక యజమానురాలి కోసం బెంగ పెట్టుకున్నట్టు కనుపించింది. ఆ చిలుకకు 'జర్మన్ భాష' వచ్చని తెలిసి, దానితో జర్మన్ భాష మాట్లాడే అతన్ని పట్టుకుని వెళ్ళాను. ఈ హత్యకి సంబంధించిన విషయాలుకానీ, వివరాలు కానీ ఆ చిలుక చెప్తుందని నే నాశ పడ్డానుకాని, 'అది' మాత్రం చెప్పలేదు. ఆ చిలుక చెపుతుందేమో అని నే ననుకున్నానుగానీ, అదేం నాకు వాగ్దానం చెయ్యలేదుకదా! బాల్స్ప్ర చంపిన స్త్రీ ఎమ్మిలేన్గర్ అని నాకు నమ్మకం కుదిరింది. ఆనాడు బార్సిలోనాలో 'ఆ' మేడలో నేను చూసిన కొన్ని గృహోపకరణములు, పుస్తకములు కొన్ని ఆమెవేనని ఋజువయ్యింది. ఆమె వస్త్రములు కొన్ని తక్కువ ధరకు బార్సిలోనాలో ఒక వ్యాపారికి బాల్స్ప్ర అమ్మినట్టు కూడా ఆచూకీ తీశాను. కనుక 'ఆ' శవం ఎమ్మిలేన్గర్‌దేననీ, "ముప్ఫైఏళ్ళ వనిత శవం" ఎంత మాత్రం కాదని, నాకు నమ్మకం కుదిరింది. మరో ముఖ్యమైన విషయం కూడా తెలిసింది. ఎమ్మిలేన్గర్ కాలుమీద ఒక అల్సరు పుండు ఉండేదనీ, ఆ పుండు ఆపరేషను చెయ్యడంవల్ల నయమైనా, మచ్చమాత్రం పోలేదని తెలిసింది. కనుక శవ పరీక్ష మరొక్కసారి గనుక జరిగితే నిర్ధారణగా తేలిపోతుంది.

శవ పరీక్ష మరోసారి జరిగింది.

విషయం నిర్ధారణగా తేలిపోయింది.

మొదట్లో అనుకున్నట్టు 'చంపబడిన స్త్రీ'కి

బంగళాలో స్త్రీశవం

(శవం) ముప్ఫై ఏళ్ళు కావనీ, బహుశా అరవైకి దగ్గరగా ఉండవచ్చనీ డాక్టరు ఒప్పుకున్నాడు.

ఇక బాల్స్ప్రను అతనితో వుండే 'ఆమె' (?)నూ పట్టుకోడమే తరువాయి. పేపర్లలో, దిన పత్రికల్లో వారి ఫోటోలు ముమ్మరంగా పడ్డాయి. మాడ్రిడ్‌లో లవిపీన్‌లో ఓ వసతి గృహంలో వారిరువుర్నీ ఆనవాలుకట్టి బంధించారు.

పత్రికలో పడ్డటువంటి హత్య వివరాలు తను ఆమెను పాతిపెట్టిన రూము వివరాలు బాల్స్ప్ర జాగ్రత్తగా దాచుకున్నాడు.

మేమతన్ని తక్కువ బంధించినా—అతను తన నిశ్చింత కోల్పోలేదు. ఎమ్మిలేన్గర్‌ని హత్య చేసినందుకు అతన్ని మేము పట్టుకున్నట్టు తెలిసినా భయపడక, అసలామెను తను ఎరగనట్టు బుకాయించి, హత్యానేరం మరో సోదర నేరస్తుని తల మీద రుద్దాలని ప్రయత్నించాడు. అతను చెప్పిన ఆ వ్యక్తి హత్య నాటి రోజుల్లో జైల్లో ఉన్నట్టు నే నతనికి చెప్పాను. కానీ బాల్స్ప్ర చెక్కు చెదర్లేదు. అతను తన మొండి పట్టు విడవనేలేదు. హత్య జరిగిన బంగళా, చుట్టు ప్రదేశాలకు తీసుకు వెళ్ళి—ఆనమాళ్ళు కట్టగల వాళ్ళకు అతన్ని చూపించాము. అతని ముఖంలో నేరం చేసిన "కళ" కళ కళ లాడినా, తను చెయ్యనేలేదని మంకుపట్టు పట్టాడు.

ఎమ్మిలేన్గర్ 'ఆ' మేడలో చంపబడలేదు. బార్సిలోనాలో కాలే—డి—రోసిలోన్‌లో ఒక ఇంట్లో హత్య చెయ్యబడింది. బాల్స్ప్ర ఎమ్మిలేన్గర్‌తో ఆ ఇంట్లోకి వెళ్ళేముందు కాల్—డి—టాలర్స్‌లో వసంతి గృహంలో ఉన్నాడు. ఆనక ఇద్దరు కలిసి, ఆ హోటలు నుంచి బార్సిలోనాలో కాల్—డి—రోసిలోన్‌లో ఒక ఇంటికి వెళ్ళారు. (అక్కడ అతనామెను చంపాడు.)

ఆ ఇంట్లో వారు ప్రవేశించిన మూడు రోజుల తర్వాత— బాల్స్ప్రని చూసినట్టు ఒక పోర్టర్ చెప్పింది. అతని చేతిలో ఒక పెద్ద ప్యాకేజిపెట్టి ఉన్నట్టు దాంట్లో నుంచి ఒక రకమైన వాసన కూడా వచ్చినట్టు అందుకు తను అతనిని "ఆ పెట్టెనుంచి ఏమిటీ వాసన ?" అని అడిగినట్లు ఆమె చెప్పింది.

"ఇదా— ఇందులో సాసెజ్ (ఒక రకమైన మాంసపుకూర) ఉంది— కొంచెం పాడైపోయినట్టుంది. అందుకని వాసన వస్తోంది అని అతను అన్నట్టు కూడా ఆమె చెప్పింది.


ఎమ్మిలేన్గర్ శరీరంకల ఆ పెట్టెని అతను 'ఆ' బంగళాకి తీసుకువెళ్ళాడు. ఆ పెట్టెను పరీక్షించగా కొన్ని రక్తం మరకలు, మేకులమధ్య చిక్కుకున్న దారపు పోగులూ కనుపించాయి. బాల్స్ప్ర అసలు ఎమ్మిలేన్గర్‌ని ప్రేమించడానికి కారణ భూతమైన 'ధనం' ఆమె దగ్గరసలు లేనే లేదని తెలిసేసరికి బాల్స్ప్రకి కోపం అవధులు దాటింది.

అతనామె మీద చెయ్యి చేసుకోబోయేసరికి, బాగా తాగి ఉన్న ఆమె గోళ్ళతో అతని ముఖమంతా రక్కులు రక్కింది. కోపంతో అతను గమ్మున చాకుతీసి, ఆమె కంఠంలో పొడిచాడు.

ఉత్తరక్షణంలో ఆమె కంఠంలో నుంచి రక్తం వరదలుగా కారింది. అనుకోకుండా జరిగిన ఈ విపరీతానికి బాల్స్ప్ర ఖంగారుపడి, ఆమె మెడ చుట్టూ కాలిమేజోళ్ళు కట్టిరక్తం ఆపబోయాడు. చూస్తుండగానే ఆమె అతని చేతుల్లో చనిపోయింది. శవాన్ని చేతుల్లో పెట్టుకుని, అతను తక్షణ కర్తవ్యం ఆలోచించాడు. ఆ శవానికి మరికొన్ని గాయాలు చేసి, అసలా హత్య ఎలా జరిగిందో కనుక్కోడానికి వీల్లేకుండా చేశాడు.

మొట్టమొదట బాల్స్ప్ర శవాన్ని పెరట్లో పాతిపెడ్దామనుకున్నాడు. కానీ ఆ నాటి రాత్రి కావలా దారుడు తననసుమానించినట్టు పసిగట్టి ఆ పనికి విరమించుకున్నాడు. మ రి కొ న్నే ప్పు మరో ఉపాయం కోసం ఆలోచించి, చివరకు ఆ శవాన్ని ఆ గదిలో భూస్థాపితం చేశాడు. బార్సిలోనాలో అతని కేసు విచారణయ్యేముందు యులేలియా పైనోను కూడా చంప ప్రయత్నించాడు, తను నిరపరాధిననీ, ఏ హత్య తను చెయ్యలేదని ఓ అమాయకుని మీద నిర్దాక్షిణ్యంగా హత్యా నేరం వంటిది మోపడమనేది గొప్ప నేరమని అతడు నిండు కోర్టులో ఉద్ఘాటించాడు. విచారణ జరిగింది. యులేలియా నిరపరాధిగా నిరూపింపబడి, విడుదల పొందింది. బాల్స్ప్రకు మాత్రం—హత్య చేసినందుకు ఇరవై రెండేళ్ళు శిక్ష పడింది. హత్య చేసినా చెయ్యలేదని బుకాయించి కోర్టుతో పరిహాసమాడి నందుకు మరో రెండు సంవత్సరాలు శిక్ష పడింది.

1936లో స్పానిష్ యుద్ధం ఆరంభమయ్యే వరకి బాల్స్ప్ర జైల్లో తనశిక్ష అనుభవిస్తున్నాడు. ఆ యుద్ధం వల్ల జరిగిన అల్లకల్లోలాల వల్ల— బార్సిలోనాలో మిగతా నేరస్థులతో పాటు అతనికీ విముక్తి దొరికింది. కాని మళ్ళీ — కొత్త నేరాలు చేసి, 1955లో పట్టుబడి తిరిగి శ్రీ కృష్ణజన్మస్థానం చేరుకున్నాడు. ★



స్తున్న వనే అనుకున్నాడు జ్యాడిస్ ......

1814 లో నెపోలియన్ పతనం సందర్భంలో ఏర్పడిన రాజకీయ పరిణామాల వల్ల గిల్ ఫుచ్చియో మామగారికి పని పోయింది. బారిచినీ మేయర్ అయ్యాడు. ఇది ఇలా ఉండగా దెల్లా రెబ్బియా మిలిటరీ పని మానివేసి పియత్ర నెరాలో స్థిర పడిపోయాడు. బారిచినీ అప్పుడు కూడా ఆయన మీద ఎన్నో రకాల కుట్రలు పన్నుతూ ఉండేవాడు. చివరికి కర్నల్ గారి భార్య చనిపోయినప్పుడు భూస్థాపితం చేసే విషయమై పెద్ద తగువు వచ్చింది. ఆమె ఒక చిట్టడివిలో పాతిపెట్టమని మరణించే ముందు కోరింది. మేయర్ దీనికి ఒప్పుకోలేదు. స్మశానంలోనే భూస్థాపితం చెయ్యాలన్నాడు. మేయర్ గారి ఆజ్ఞని ధిక్కరించి అడవిలోనే కర్మ చెయ్యబోయాడు కర్నల్ గారు. ఆయన పక్షంవారు నలభయిమందీ, మేయర్ పక్షంవారు అంతకన్నా కొంత తక్కువ మందీ పోగయ్యారు. సంఖ్యలో అధికంగా వున్నారు. కాబట్టి కర్నల్ వైపు వారిదే పై చేయి లాగ కనిపించింది. అయితే దెల్లా రెబ్బియా మాత్రం తను చెప్పందే తుపాకి పేల్చవద్దని తన అనుచరులకి చెప్పటం వల్ల ప్రమాదం ఏదీ జరగకుండానే మేయర్ బలగం వారు తిరిగి వెళ్ళిపోవటానికి ఉద్యుక్తులయ్యారు. ఆ సమయంలో కర్నల్ గారి అనుచరులలో తెలివి తక్కువ వ్యక్తి ఎవరో "చక్రవర్తి (నెపోలియన్) చిరాయువుగా వర్ధిల్లాలి!" అని అరిచాడు. దీనితో కొంత కల్లోలం ఏర్పడినా కర్నల్ గారు సర్ది వేయగలిగారు.

ఇది చాలా స్వల్ప విషయం. ఇంతటితో ఆగిపోవలసినది. కాని మేయర్ గారు, నెపోలియన్ని బలపరుస్తూ దేశద్రోహానికి దోహదం

కొలంబా

23—శేషభాగం

ఇస్తున్నారని దెల్లా రెబ్బియా మీద నేరారోపణ చేయించాడు.

దీని పరిణామాలు : కర్నల్ గారు తన పలుకుబడి ఉపయోగించి తన మీద కేసు రద్దుచేయించుకున్నాడు; నెపోలియన్ వర్ధిల్లాలి, అని అరిచిన తెలివి తక్కువ మనిషికి పన్నెండు రోజుల కారాగృహవాసం విధించారు; కర్నల్ గారి భార్య దేహం శాశ్వతంగా అరణ్యంలోనే ఉండిపోయింది.

బారిచినీ ఎత్తులు మార్చాడు. పాత పత్రాలన్నీ బయటికి తీసి నీటి, పారుదలకి సంబంధించిన హక్కులన్నిటినీ పరిశీలించి ఒక దావా వేశాడు. ఈ దావా ఒక సంవత్సరం దాకా సాగింది. తీర్పు సమీపిస్తోందనగా సాక్ష్యమంతా కర్నల్ గారి పైపే ఉన్నట్లు కనిపించింది. అప్పుడు న్యాయాధిపతికి ఆగొస్టినీ అనే బందిపోటు దొంగ వద్దనుంచి ఒక ఉత్తరం వచ్చింది. తీర్పు 'సరిగ్గా' ఉండకపోతే మరణం తప్పదనే బెదిరింపు అందులో ఉంది. కార్సికాలో దోపిడీ దొంగలు తమ మిత్రుల వ్యవహారాలలో కల్పించుకునే పద్ధతి మొదటి నుంచీ ఉంది. అయినా ఉత్తరం అందిన వెనువెంటనే మరొక ఉత్తరం వచ్చింది. ఇదీ ఆగొస్టినీ వ్రాసినదే; కాని, మొదటి ఉత్తరం తను వ్రాయలేదనీ, ఎవరో తన సంతకం 'ఫోర్జి' చేశారనీ, నేరస్థుడు దొరికితే శిక్షించగలననీ ఆగొస్టినీ వ్రాశాడు. న్యాయాధిపతికి ఏమి ఊహించాలో తెలియలేదు. దొంగ సంతకం పెట్టిన వ్యక్తి దెల్లా రెబ్బియా అయి ఉంటాడో, బారిచినీ అయి ఉంటాడో నిర్ణయించలేకపోయాడు. పరిస్థితి ఇలాగ ఉండగా గిల్ ఫుచ్చియో హత్య చేయబడ్డాడు.

18 * * * ఆగస్టు 2వ తేదీన పియత్రనెరాకి ధాన్యం మోసుకుని వస్తున్న మాదెలెయిన్ పియత్రి అనే స్త్రీకి, ఊరు సమీపిస్తూ ఉండగా రెండు తుపాకి ప్రేలుడు మోతలు వినిపించాయి. ఇవి ఒక పక్క సందులో నుంచి వచ్చినట్లు అనిపించింది, ఆమెకి. ఆ తర్వాత ముఖానికి గుడ్డ కప్పుకుని ఉన్న ఒక వ్యక్తి ఆ సందులో నుంచి వచ్చాడు. ఆ వెలుతురులో అతనెవరో గుర్తు పట్టలేకపోయింది మాదెలెయిన్ పియత్రి. అతను ఇటూ అటూ చూసి ఎవరూ లేరని నిశ్చయించుకుని పొదలలో దూరి మాయమయ్యాడు. అతని వెంటనే మరొక వ్యక్తి కూడా కనిపించి అదృశ్యుడయ్యాడు.

ఆ సందులోకి పరిగెత్తుకుని వెళ్ళిన మాదెలెయిన్ పియత్రి కర్నల్ దెల్లా రెబ్బియా దేహం కనిపించింది. రెండు తుపాకి దెబ్బలూ తగిలి

కుమతి సూక్తులు

క. కాఫీ హోటలు సినిమా
ఏ పురమున మండ పట్టె యీ పురి యందున్
కాపుర ముండుట కష్టము
యీ పశుపతికైన మనుట వెరుగుము కుమతీ.

*   *   *

క. పేకాట రానివాడును
పోకులు తెలియంగలేని శుద్ధ మూర్ఖుడున్
చీకాకులెన్నొ బొందును
ప్రాకటముగ మండు జగతి నిజముగ కుమతీ.

*   *   *

క. చెప్పకుము నిజము చెప్పుడు
అప్పులు దీర్చంగబోకు మెప్పాటికినిన్
గొప్పలు చెప్పుము పేదల
విప్పగిడియు బుజము మండు టెంపగు కుమతీ.

*   *   *

క. మాటకు ప్రాణ మబద్ధము
కోటీశ్వరు ప్రాణ మర్థ కోటి జూడన్
బోటికి ప్రాణము పీటే
చేటయె ప్రాణమౌను బిడ్డకు కుమతీ.

శ్రీ రి. సత్యనారాయణ. (గొన్నవారిపాలెం)

పట్లున్నాయి. చుట్టూ రక్తం మడుగు కట్టి ఉంది. అయితే శ్వాస పూర్తిగా పోలేదు. పక్కనే పడి ఉన్న అతని తుపాకి పేల్చలేదు. అంటే, ముందు నుంచి ఒక మనిషి మీద పడుతూ ఉండగానే వెనకనుంచి మరెవరో కాల్చి చంపేశారన్న మాట. కర్నల్ కొలంబా గారు మాదెలెయిన్ పియత్రికి ఏదో చెప్పబోయాడు కాని నోట మాట రాలేదు. జేబువైపు చేతితో సూచించాడు! ఆమె అతని ఉద్దేశ్యం గ్రహించి లోపలఉన్న ఒక చిన్న డైరీ బయటికి తీసింది. ఆ డైరీలో నుంచి ఒక పెన్సిల్ తీసి అతి కష్టం మీద ఏమిటేమిటో వ్రాశాడు. మాదెలెయిన్ పియత్రికి చదవటం రాదు. ఇదంతా ఏమిటో అర్థం కాలేదు. ఆఖరు సారిగా కర్నల్ గారు ఉన్న బలమంతా సేకరించుకుని, "చాలా ముఖ్యం, నా హంతకుడి పేరు!" అని పడిపోయాడు.

మాదెలెయిన్ పియత్రి వీలయినంత శీఘ్రంగా ఊరు చేరుకుని మేయర్ బారిచినీని కలుసుకుంది. అప్పుడు, అతనితో బాటే, అతని కొడుకు విన్ చెంజెల్లొ కూడా ఉన్నాడు. మేయర్ మాదెలెయిన్ ఇచ్చిన డైరీ తీసుకుని వెంటనే పోలీసు దళాన్ని పోగుచేసే ఏర్పాట్లలో మునిగిపోయాడు. మాదెలెయిన్ పియత్రి విన్ చెంజెల్లోని తనతో బాటు వచ్చి కర్నల్ గారికి సహాయపడమని కోరింది. కాని, తమ కుటుంబాల మధ్య ఉన్న వైరం వల్ల తనే అతన్ని చంపానని నేరం ఆరోపిస్తారని అతను నిరాకరించాడు. మేయర్ తన దళం సేకరించి కర్నల్ గారు పడి ఉన్న చోటు చేరేసరికి అతను చనిపోయాడు.

బారిచినీ అపరాధ పరిశోధన ప్రారంభించాడు. న్యాయస్థానంలో విచారణ జరిగే సమయానికి ఏమీ తెలియలేదు. న్యాయాధిపతి 'చిన్న డైరీ'ని తెరిచి చూడాలన్నాడు. అందులో ఒక కాగితం మీద 'అగోస్టి......' అన్న మాట మాత్రం కనిపించింది. ఆగోస్టినీయే హంతకుడని కర్నల్ రెబ్బియా సూచించాడనే విషయం స్పష్టం అయిందన్నాడు న్యాయాధిపతి కొలంబా డెల్లా రెబ్బియా ఆ డైరీని పరీక్షించటానికి అనుమతి తీసుకుని, కొంతసేపటి తర్వాత మేయర్ ని చూపుతూ, "అదుగో హంతకుడు!" అని అరిచింది. దుఃఖంలో మునిగి ఉన్నప్పటికీ తన

ఆరోపణకి ఆధారం ఏమిటో నిశితంగా చెప్పింది: కొన్ని రోజుల క్రితం ఆర్సో తండ్రికి ఉత్తరం వ్రాశాడుట; అందులో, తను బదిలీ కాబోతున్నాడు కాబట్టి కొత్త చిరునామా ఇచ్చాడుట; ఈ చిరునామా కర్నల్ గారు తన డైరీలో ఒక పేజి మీద వ్రాసుకున్నాడుట; ప్రస్తుతం ఆ పేజీ డైరీలో కనిపించటమే లేదు కాబట్టి బారిచినీ దానిని చింపివేసి వేరొక పేజీ మీద 'ఆగొస్తి...' అనే మాట వ్రాసి నేరం బందిపోటు దొంగ మీదకు తోసివేస్తున్నాడని కొలంబా అనుమానం. కాని జడ్జిగారు ఆమెతో అంగీకరించలేదు. ఆ డైరీలో ఇంకా ఎన్నో పేజీలు చింపివేసి ఉన్నాయని చూపాడు. కర్నల్ గారే పొరపాటున ఆ పేజి చింపి పారవేసి ఉండవచ్చునన్నాడు. మేయర్ కి అసలు పేజీలు చింపి కొత్త పేరు వ్రాసే వ్యవధి కూడా లేదన్నాడు. అంతేకాక డైరీ తీసుకున్న తర్వాత ప్రతిక్షణమూ అతనితో బాటే ఒక బ్రిగేడియర్ ఉన్నాడనీ, ఏదయినా జరిగితే అతను చూసి ఉండేవాడనీ చెప్పాడు. బ్రిగేడియర్ సాక్ష్యంలో ఈ విషయాన్ని బలపరిచాడు. కొలంబా ఆవేశంతో దైవసాక్షిగా అతను ఒక్క క్షణం కూడా మేయర్ ని వదిలి వెళ్ళలేదని చెప్పగలరా అని అడిగింది. బ్రిగేడియర్ ఆమె ఆవేశానికి చలించినట్లున్నాడు. జాగ్రత్తగా ఆలోచించి ఒక నిముషం మాత్రం ఏదో చిన్న పనిమీద మేయర్ ని వదిలి వెళ్ళానని ఒప్పుకున్నాడు కాని ఈ ఒక్క నిముషంలో మేయర్ డైరీ సాక్ష్యం మార్చివేసే అవకాశం ఉండి ఉండదన్నాడు.

తర్వాత బారిచినీ సాక్ష్యం ఇచ్చాడు. కర్నల్ డెల్లా రెబ్బియా గారి కుమార్తె ఆవేశంలో అన్న మాటలు తను పట్టించుకొనదలం లేదన్నాను. సాయంత్రం అంతా, తను గ్రామం వదలి వెళ్ళలేదన్నాడు. నేరం జరిగిన సమయానికి తనూ, తన భార్యా, కుమారుడు విన్ సెంటెల్లో ఒకేచోట ఉన్నామని చెప్పాడు. ఓర్లాండచ్చియో అనే మరొక కుమారుడికి జ్వరంవచ్చి మంచం దిగలేదని చెప్పాడు. తన ఇంట్లో ఉన్న తుపాకులన్నీ చూపి ఒక్కటీ అంత క్రితం పేల్చబడలేదని నిరూపించాడు. అసలు సాక్ష్యం ఎక్కడ చెడగొట్టానంటారో అని డైరీని తన క్రింది అధికారికే ఇచ్చి జాగ్రత్తగా కాపాడమని హెచ్చరించానని చెప్పాడు. ఆగొస్తినీకి కర్నల్ మీద కోపం వచ్చి—

యజమాని:- ఇవ్వాల్టి పత్రిక తీసుకుని రా.

నౌకరు:-నిన్నటి నుండి వెతుకుతున్నాను. కనబడటమే లేదండి!

వాంపెల్లి హన్మండ్లు (నిజామాబాదు)

ఆగొస్తినీ సంతకం 'ఫోర్జి' చేసినది కర్నల్ గారేనని బారిచినీ సూచన— హత్యకి ఉపక్రమించి ఉంటాడనే అభిప్రాయం వెలిబుచ్చాడు. కార్సికా బందిపోటు దొంగలకి ఇటువంటి ప్రతీకారం అలవాటే.

కర్నల్ డెల్లా రెబ్బియా మరణించిన అయిదు రోజుల తర్వాత ఆగొస్తినీ ఒక పోరాటంలో చనిపోయాడు. అతని శవం మీద కొలంబా అతనికి పంపిన ఉత్తరం ఒకటి దొరికింది. ఈ ఉత్తరంలో, కొలంబా హత్య ఆరోపణ నిజమో కాదో తెలుపమని కోరింది. ఈ ఉత్తరానికి సమాధానం ఇవ్వలేదు కాబట్టి ఆగొస్తినీ నేరం ఒప్పుకున్నట్లే ఊహించారు చాలామంది. ఆగొస్తినీతో బాగా పరిచయం ఉన్నవారు కొందరు మాత్రం, ఒకవేళ ఆగొస్తినీ కర్నల్ డెల్లా రెబ్బియాని చంపి ఉంటే, రహస్యంగా ఉంచడానికి బదులు గొప్పలు చెప్పుకునే వాడని అన్నారు. బ్రాండలాచ్చియో అనే మరొక బందిపోటు దొంగ కొలంబాకి ఉత్తరం వ్రాశాడు: 'తన సహచరుడు ఏ పాపమూ ఎరుగడని'. కాని ఇతని 'సాక్ష్యాని'కి విలువ లేక పోయింది...

బారిచినీ మీద ఆరోపణలన్నిటినీ న్యాయాధిపతి కొట్టి పారవేశాడు. అంతేకాక, సరిగ్గా ఆ సమయానికి బారిచినీ తను కర్నల్ డెల్లా రెబ్బియా మీద అంతకు ముందు వేసిన దావాలన్నీ ఉపసంహరించుకుంటున్నానని చేసిన ప్రకటనని చాలా ప్రశంసించాడు.

కొలంబా తన తండ్రి దేహం చుట్టూ ఒక 'బల్లాతా' పాడే ఏర్పాట్లు చేయించింది. బారిచినీ మీద పగ సాధిస్తానని ప్రతిజ్ఞ చేసింది.

మిస్ లిడియా ముందు నావికుడు ఈ బల్లాతానే పాడాడు.

అతని తండ్రి మరణించిన సమయానికి ఫ్రాన్సు ఉత్తర ప్రాంతంలో ఉన్న ఆర్సోకి వెంటనే సెలవు దొరకలేదు. కొలంబా సవిస్తరంగా అన్ని విషయాలూ వ్రాస్తూనే వచ్చింది. రెండు సంవత్సరాలు గడిచిన తర్వాతగాని ఆర్సో సైన్యం వదిలి రాలేక పోయాడు.

అసలు ఆర్సో తన చెల్లెలు వ్రాసినవన్నీ నిజం అని నమ్మలేదు. హంతకుడు ఆగొస్తినీయే అయి ఉండాలనుకున్నాడు. అందుచేత, స్వదేశానికి బయలుదేరినప్పుడు పగ సాధించాలనే ఉద్దేశ్యము అతనికి లేదు. తను ఆస్తి వ్యవహారాలు చూసుకుని వీలయినంత త్వరలో చెల్లెలికి పెళ్ళి చెయ్యాలనుకున్నాడు.

(ఇంకా ఉంది)

ఇది కథ కాదు

25—వ పేజీ తరువాయి

"జరుపుకుంటే ఎగిరి గంతెయ్యమంటావా శేషూ...........నువ్వు ఫలానా అని మొదటే చెప్పి వుంటే, ఏం జరిగేదో.......నేనేం చేసేదాన్నో."

"అదే ఇప్పుడు వెయ్యకూడదా రాధా"

"ఇప్పు డెలా కుదురుతుంది.:.......మీ అన్నయ్య వొగాడయ్యుంటే, ఆడదానికోసం తల్లి దండ్రుల్ని వదులుకోవప్పుడు—నేను మా వాళ్లందర్నీ కాదని రావడం భావ్యంగా ఉంటుందా బావా.....నువ్వే పై వాడి వయితే ఇంకో విధంగా జరుగునేమో" అప్ప టికే రాధ కంఠం రుగ్ధ మవుతోంది.

"నీకు హృదయంలేదు"

"ఉంది......కానీ ప్రదర్శించుకుందుకు అవకాశం లేదంతే.....నాకూ ప్రేమించిన వాణ్ణి—నీలాంటి వాణ్ణే పెళ్లాడాలనే ఉంటుంది. వ్యక్తిగా శేషుని నేను ఇప్పటికీ ప్రేమిస్తున్నాను......కానీ నేను అమ్మా, నాన్న చాటు రాధనై పోయాను. వాళ్లు తెచ్చిన సంబంధాన్ని చేసుకోవాల్సిన బాధ్యత నా మీద లేదా బావా."

"నువ్వు వ్యర్థ త్యాగం చేస్తున్నావు రాధా....... మా అన్నయ్య సీతొదినకు చేసిన అన్యాయానికి నువ్వు నాశనమై, నేను నాశన మవడం అవివేకం...."

"లేదు....వాకిట్లో ఓ దీపం అంటూ వెలుగు తూంటే తద్వారా నాలుగు ప్రమిదలు వెలిగించ వచ్చు.........ఏ ఆసరా లేకుండా వెలుగు కోసరం చీకట్లో మంచుని కేక లెయ్యడం లాంటిది ఈమన ప్రయత్నం.........అసలే ఇంట్లో ఇప్పటికే అల జడిగా ఉంది........అలాంటప్పుడు వున్న ఆ వెలు తురు కూడా నన్ను మింగెయ్యమంటావా......వద్దు శేషూ.........విధి కొందరికి గారడీ ఆటలు చూపించి యదార్థమని భ్రమింప జేస్తుందిట. ఆ మను ష్యులే గత జన్మలో పాపం చేసుకున్న వాళ్లు...... వాళ్లు మనమే అయ్యుంటాం......"

"రాధా"

"నువ్వేం బాధ పడకు బావా........దేవుడు తప్ప మనకి మనం అన్యాయం చేసుకోలేదు......ఆఖరి సారిగా చెప్తున్నాను. నేను ఇష్టంలేక నిన్ను కాదనడం లేదు .... ఆడదాన్ని మూలంగా — చదువుకున్న మూలగా నిన్ను త్యాగం చేసుకుంటున్నాను....."

"అలా అనకు రాధా........వాళ్లకి మన మీద కక్ష ఉండదు.........పెళ్లి రిజిష్టర్ మేరేజి చేసు కుందాం. కొంత కాలానికి మనల్ని వాళ్లు తప్పకుండా ఆశీర్వదిస్తారు......"

"ఆ............"

"నిజం రాధా.........మనం అప్పుడు ఆశ్చర్య పోతాం........అంతేగాని అమాయకంగా ఏమిటిది."

రాధ మాట్లాడలేదు.......శేషే మాట్లాడు తున్నాడు. చాలా సేపు...........

*　*　*

ఏమీ తోచనప్పుడు—తీరికగా ఉన్న సమయాల్లో రాధకు "శేషు" గుర్తుకు వస్తూంటాడు. ఆమె ఏ విషయమూ భర్త దగ్గర దాచుకోలేదు...... సుధాకరం అటువంటి మనిషి......శేషు సంగతి కూడా భర్తకు చెప్పేటంత, ధైర్యం—చనువూ రాధకు ఇచ్చాడు అతను. అతనికీ తోచనప్పుడు అంటూంటాడు.

"కథల్లో అయితే మీరు పెళ్లి చేసుకునే వారే" అని.......

"ఇదేం కథ కాదు........కథలో కూడా మా బావ కింత అన్యాయం జరగదేమో......."

"కారణం నువ్వేగా."

"నేనో కాదో దేవుడికి తెలియాలి......మా అన్నయ్య కూడా ఢిల్లీలోనే ఉన్నారుగా—మనం వెడదాం—మనం చెబితే అతను, తప్పకుండా పెళ్లి చేసుకుంటాడు......"

"ఇంకా నయం—నువ్వే ఓ పెళ్లి కూతుర్ని తీసుకువెళ్లి మెడకు కడతా ననలేదు!!"

"మరేం చేద్దాం.......అందరి మాటా వినకుండా బ్రహ్మచారిగానే ఉండి పోతూంటే."

"రాధా.......నువ్వు మీ బావను కాదని జీవి తంతో రాజీ అవడం ఎంత స్వాభావికంగా ఉందో—అతను బ్రహ్మచారిగా ఉండిపోవడం అంతే స్వభావ సిద్ధంగా జరిగింది......నీకు తెలియదేమో—ఆడది జీవితాన్ని బరువు చేసుకోదు.......అందుకే మగ వాడు కాదన్నా, తను కాదన్నా—ఎవర్నో ఒకర్ని పెళ్లి చేసుకున్న స్త్రీలు కన్పిస్తారుకానీ, బ్రహ్మ చారిణులు కన్పించరు ఈ దేశంలో.

కానీ మగవాడు ఎప్పుడూ బ్రతుకులో లోతుగా ప్రయాణం చేస్తాడు.......ఒక్కొక్కసారి ఆ బ్రతు కునే పద్మవ్యూహం చేసుకుంటాడు......అందుకే మీ బావలాంటివాళ్లు బ్రహ్మచారులుగా ఉండి పోవడం సహజంగా జరుగుతూ ఉంటుంది..."

ఇంకా చెప్పాడు సుధాకరం భార్య రాధతో—చెప్తాడు కూడాను. ఓదార్చడం సహజం కనుక—అదసి బాధ్యత కూడా కనుక. ★

ఆమాట కల్యాణికి కష్టం వినిపించింది. కాని తానేం చెయ్యగలదు ? గొడవలు మటుకు కొంత వరకూ తగ్గేయి.

ఏడెనిమిది నెలల తర్వాత ఒకరోజు భోజనాల దగ్గర అమ్మ మెల్లిగా మొదలుపెట్టింది, "అతనికి నాటకాలూ, పాటా అంటే చాలా ఇష్టంట" అని.

కల్యాణి తలొంచుకుని భోజనం చేస్తోంది.

"ఏమో, నీ అదృష్టం బాగుంటే పెళ్ళయ్యేక అతనే చెప్పించుకోకూడదూ !"

కల్యాణి జ్వాలలా లేచింది "అలాంటి మాటలు నాతో ఎప్పుడూ చెప్పకమ్మా ! పద్దెనిమిదేళ్ళు పెంచిన మీకు అర్థంకాలేదు నా ఆశ లేవిటో. ఇంక .... ఇంక ...." కల్యాణి మాట్లాడలేక లేచి వెళ్ళిపోయింది. వెళ్ళిపోతూ గుమ్మం దగ్గర నిలబడి "ఇంక నన్నేమీ అడక్కండి. నాతో ఏమీ చెప్పకండి. మీ ఇష్టం ఎలా ఉంటే అలా చెయ్యండి" అనేసి వెళ్తున్న కల్యాణికి "దీని కింకా చిన్నతనం వొదల్లేదు" అని అమ్మ అనడం వినిపించింది.

నెల రోజులనాడు కల్యాణికీ, మురారికీ వైభవంగా పెళ్ళి జరిపించారు పెద్దలంతా కలిసి.

పెళ్ళి అవగానే మురారి కల్యాణిని తీసుకుని గుంటూరు వెళ్ళిపోయాడు.

* * *

మురారికి నాటకాలూ, సంగీతం పిచ్చి కొంచెం ఎక్కువ. నాట్యకళా సమితుల్లోనూ, గానకళా సమితుల్లోనూ ఎప్పుడూ మునిగి తేలుతుండేవాడు. కల్యాణి మొదట్లో ముభావంగా ఊరుకున్నా తరవాత తరవాత మురారి బలవంతంమీదా, అతను టిక్కెట్లు కొనేస్తూండడం వల్లా అతనితో పాటు తను కూడా నాటకాలకీ, గాన సభలకీ వెళ్తూండేది. అయితే ఇంటిదగ్గర మాత్రం మురారికి ఆ విషయాలు చర్చించడానికి వీలుండేది కాదు. క్రమంగా ఇంట్లో "సంగీతం" అవాచ్యంగా మారి ఊరుకొంది. అదొక "టాబూ". అనంత వృతం.

రోజులు గడుస్తున్నకొద్దీ కల్యాణికి ఏదో వెలితిగా, చికాగ్గా ఉండసాగింది. ఏదో భరించలేని ఆవేదనగా ఉంటుంటే, ఆఖరికి ఒకరోజు ఆలిండియా రేడియో, బెజవాడ వాళ్ళకి వాయిస్ టెస్ట్ ఇవ్వమని కోరుతూ ఒక ఉత్తరం వ్రాసి పడేసింది. వారం రోజులనాడు జవాబు వచ్చింది. ఆ ఉత్తరం అప్పుడే ఆఫీసునుంచి వస్తున్న మురారి అందుకున్నాడు.

"ప్రభుత్వం మంచి ఉమది కొచ్చే తాఖీదేమిటో ?" అన్నాడు మురారి కవరుమీదున్న సర్విస్ స్టాంపులు పరీక్షగా చూస్తూ.

"విప్పిచూస్తే పోతుందికదా" అంది కాఫీ డికాక్షన్ దింపుతున్న కల్యాణి.

మురారి సావిట్లో కుర్చీలో కూర్చుని కవరు విప్పి చూశాడు. అతని కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ఏమిటిది కల్యాణి ?"

కల్యాణికి తెలీలేదు. "ఏమిటండీ" అంది అక్కడికి వచ్చి.

"రేడియోవాళ్ళు వాయిస్ టెస్ట్‌కి ఈ శని వారం రమ్మని వ్రాశారు. నువ్వు వాళ్ళకి వ్రాసేవా? అడిగాడు మురారి.

అప్పుడు అర్థం అయింది కల్యాణికి. 'ఆఁ, నేనే వ్రాసేను, ఏం తోచకుండా లేదు అంటావని" అంది,

నడుస్తున్న చరిత్ర

21-వ పేజీ తరువాయి

"స్స్. ఇవాళ రేడియోలో, రేపు స్టేజిమీద, ఎల్లుండి డ్యాన్సూ. ఇది నాకు నచ్చదు కల్యాణీ. చట్" అన్నాడు రసజ్ఞుడూ, కళాభిమానీ, గుణవంతుడూ అయిన మురారి.

కల్యాణి తృళ్ళిపడింది. మరు క్షణంలో కల్యాణి అక్కడ లేదు. ఆ సాయంత్రం మురారికి కాఫీ రానూ లేదు.

ఏ మాత్రమో మిగిలిన చివరి తల్లివేరు కూడా ఆ చీత్కారంతో ఊడిపోయింది.

అయితే గియితే

అనురాగం పన్నులు అయితే
ఆనందం డిఫెన్సు అయితే
డిఫెన్సుకే లైఫిచ్చేద్దాం
అగ్రిమెన్ ఆపేశేద్దాం
చౌ-ఎన్-లై నీవే అయితే
చావాన్ భాయి నేనే అయితే
చావన్‌గా శివాజి నవుతా
చౌ-ఎన్-లేనే చీల్చేస్తా
బంగారం కొరవే అయితే
సింగారం సమాధి చేద్దాం
పద్దన్నా డబ్బే ఉంటే
ప్రభుత్వపు బొండ్లల కొంటాం
నీఫా లడక్ నీదే అయితే
పెకింగు చైనా మాదే కాదా
పంచశీలనే పఠనం చేస్తే
పాతన్నెహామే మననం చేద్దాం
పావలా డబ్బులు ఉంటే గింటే
ఆంధ్రపత్రిక మాదే అయితే
హామేషా తమాషా చేద్దాం
ఆనందంగా చదివేశేద్దాం.

శ్రీశ్రీకి కృతజ్ఞతతో సుబ్బరాయులు (కడప)

ఆ తరవాత వారం పది రోజులనాడు మురారి హడావిడిగా వచ్చి, "వంట వేగిరం కానియ్. ఏకాదండయ్య పంతులు హాల్లో గోటు వాద్యకచేరి ఉంది. టిక్కెట్లు తీసుకున్నాను" అని చెప్పాడు.

"నే నివాళ రాలేను. మీరు వెళ్ళిరండి" అంది కల్యాణి చాలా శాంతంగా.

"ఏం ?"

"తల నొప్పిగా ఉంది."

"మాత్ర వేసుకుంటే అదే పోతుంది. ఇతను గోటు వాద్యం చాలా బాగా వాయిస్తాడని అందరూ మెచ్చుకుంటారు. పద" అన్నాడు మురారి.

కాని కల్యాణి మటుకు రానని ఖచ్చితంగా చెప్పింది. ఆ స్వరంలో నిశ్చయాన్ని చూసి మురారి మాటాడకుండా వెళ్ళిపోయాడు.

ఆ తరువాత రెండు మూడు మార్లు కూడా కల్యాణి ఇలాగే చెయ్యడంతో మురారికి ఏదో అనుమానం వచ్చింది.

"ఏం ఈమధ్య నువ్వు అసలు పేటికే రావడం లేదు." అన్నాడు.

కల్యాణి మటుకు సాధారణమే అన్నట్లు, "ఏం లేదు. రావాలని ఉండడంలేదు" అంది.

"తిరిపోయిం దేమిటి నరదా." అని మందహాసం చేశాడు మురారి.

"ఆఁ. మీ సాంగత్యంలో" మెరుపులా జవాబు చెప్పి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది కల్యాణి.

"నేనం చేశాను. లోకాన్ని, మనుష్యుల్ని అర్థం చేసుకోడం నేర్చుకోవాలి" అనుకున్నాడు మురారి నేరం ఒప్పుకోలేని మగతనంతో.

* * *

"నా పుత్రుడు ఉత్తరం వ్రాశాడు." అన్నాడు మురారి కల్యాణి మీదకి హరి వ్రాసిన ఉత్తరం విసిరి.

"ఏం రాశాడు ?" అంది కల్యాణి ఉత్తరం తీసుకుంటూ.

"లక్ష్మీసమానురాలైన అమ్మకి,


నే నిచ్చిన టెలిగ్రాం అందిందనుకుంటాను. పాప ముమ్మూర్తులా నీపోలికే. ఇంకా నెల్లైనాకాలేదు. అప్పుడే కాళ్ళూ చేతులూ కొట్టుకొంటూ ఎలా ఆడుతోంది తెలుసా ? జానకేమో పాప నీలాగే ఉంటుందనీ, నీ పేరే పెడతాననీ అంటోంది. నువ్వు చాలా అదృష్టవంతురాలివిట. పాప కూడా నీ అంత అదృష్టవంతురాలవాలిట. మరి నువ్వెప్పుడొస్తావు దాన్ని చూడ్డానికి ? జానకి పాపకి డ్యాన్సు నేర్పిస్తా నంటోంది !


ఇట్లు,
హరి."

కల్యాణి కళ్ళు మూసుకుంది. పాప తన పోలికట ! ఎలా ఎక్కడ్నుంచి వస్తాయి ఈ పోలికలు ? తనని తన నాయనమ్మ పోలిక అనేవారు. మళ్ళీ తన మనుమరాలు తనని పోలింది. ఇలా ఒకళ్ళ నీడలు మరొకళ్ళమీద ఎందుకు పడతాయి ? ఇలా తాత ముత్తాతలు తరతరాలా ఎందుకు వస్తూనే ఉంటుంది ? తన అదృష్టం ? తను అనుకున్న ఏ విషయం అనుకున్నట్టుగా జరిగింది ? తను సాధించిం దేమిటి ? తనని పోలిందట. డ్యాన్సు నేర్పిస్తారట ! .... ఈ వయసు నుంచి పెంచుకున్న ఆశలు ! !

"మనవరాల్ని తల్చుకుని మురిసిపోవడమేనా ? నాకు కాఫీలాంటిది ఇవ్వడం ఏదేనా ఉందా ?" అని మురారి నవ్వడంతో కల్యాణి కళ్ళు తెరిచి ఈ లోకంలో పడింది.

కాఫీ పెట్టి తెస్తున్న కల్యాణికి హఠాత్తుగా ఒక ఆలోచన తట్టింది. ఔను, నిజం. నాయనమ్మకి రాని విద్య తనకి వచ్చు. తను సాధించలేనిది ఈ పాప సాధించదని ఎందు కనుకోవాలి ? "దానికి "విజయభారతి" అని పేరు పెట్టమని వ్రాయండి. మీకు శలవు దొరగ్గానే చూడ్డానికి వెళ్దాం" అంది కల్యాణి దరహాసితవదనంతో. చాలా కాలానికి కల్యాణి మొహంమీద వెలిగిన చిర్నవ్వుని ఆశ్చర్యంగా చూశాడు మురారి. ★







ప్రేమకు పగ్గాలు

15—వ పేజీ తరువాయి.

జయమ్మ చెప్పిందంతా విని "ఈ పెళ్లి వద్దని బావగారికి నే చెబుతానులే" అన్నాడు సాంబమూర్తి.

జయమ్మకి పూర్తిగా ఆశ తొలగిపోయింది. "ఛీ! నీకు కూడా నామీద అభిమానం లేదు .... నాన్నగారు నీమాట వినరు .... "అన్నది.

నిజం కూడా అంతే .... "వెయ్యి చెప్పు. లక్ష చెప్పు .... ఈ పీడ నిప్పుడు విడిపించుకోకపోతే .... ఇక ఈ జన్మలో సాధ్యపడదు .... ఈ పెళ్లి జరగవల్సిందేనయ్యా" అని నిర్ణయంగా చెప్పేశాడు పాపయ్య.

"నేను నూతిలో పడి చస్తా" నని సాంబమూర్తి మీద ఒట్టు పెట్టుకుని మరీ చెప్పేసింది జయమ్మ.

సాంబమూర్తి విచిత్రమైన పరిస్థితులలో చిక్కుకున్నాడు. బంగారంలాంటి పిల్లను ముసిలాడికి, గడియో ఘడియో అనిపించేవాడికి యిస్తున్న తల్లిదండ్రులను అడ్డలేడు. పోనీ జయమ్మను ....? కాని సాంబమూర్తి జయమ్మను యీ పెళ్లికి ఒప్పుకోమని చెప్పలేకపోయాడు.

"జయం! నేను నీ తండ్రి ప్రాణదానం చేస్తే బ్రతికిన వాణ్ణి ..... ఆ ఋణం ఏదో విధంగా తీర్చుకోవాలి .... అందుకుగాను నా శాయశక్తులా .... కృషి చేశాను .... మూర్ఖుడు .... మాట యిచ్చాను. మర్యాద మంట కలుస్తుందీ అంటున్నాడు .... మరి నువ్వు నాతో వస్తావా? .... " అన్నాడు సాంబమూర్తి.

జయమ్మ కళ్లల్లో ఆశ తొణికిసలాడింది. "వచ్చేస్తా" నంది.

ఆవిధంగా, అప్పటికే ఒక కొడుకును కనుక్కున్న సాంబమూర్తికి జయమ్మ ఒక సమస్యగా మెడను చుట్టుకుంది.

సాంబమూర్తి "సరే" అన్న రెండు మాటలు మాత్రం అని—అక్కణ్ణించి వెళ్లిపోయాడు.

కాని కాలం ఆగుతుందా?

జయమ్మ దుఃఖం కూడా ఆగలేదు.

నిండు చంద్రునిలాంటి, జవ్వని — పెళ్లికూతురైంది కదా? అన్నట్లు—రాత్రి పది గంటలకు ముసురేసి, ఆకాశం మబ్బుపట్టి చెందమామా నక్షత్రాల జాడ లేకుండా పోయింది.

పీటల మీదికి పెళ్లికూతుర్ని తెమ్మని అవతల కేకలు వినిపిస్తున్నాయి.

ఇవతల పెరట్లో నీడలు పడని చీకట్లో నూతి అంచు మీదికి జయమ్మ పాకుతున్నది.

సరిగ్గా అక్కడే సాంబమూర్తి "అమ్మయ్యో అనుకున్నంతా చేసేవే .... " నంటూ ఆ పిల్లను పొదివి పట్టుకుని—నోరు నొక్కి "నేమా, మావయ్య" నన్నాడు.

అలా తప్పింది జయమ్మ పెళ్లి!

అలా తిరిగింది జయమ్మ కథ!

* * *

జయమ్మ కనుల వెంట ధారాపాతంగా కారుతున్న కన్నీటిని చెంగుతో తుడిచి "అమ్మా! బార్లీ" అన్నది పద్మావతి.

"పిపిష్టిదాన్ని! మరి కొంచెం రోజులు నీ మెడను మూడు ముళ్లూ పడేవరకూ అయినా

మీ నాన్న ఉండక పోయేగా" అన్నది నిట్టూర్చిన జయమ్మ.

21

అహంకారాన్ని జయించాలి—అలా చేయడం ఒక గొప్ప పని అనే భావం రావడానికి యవ్వనం కాదు సరియైన వయస్సు. అందమైన ఆడపిల్ల విషయంలో అందమైన అబ్బాయి గురించి చెలరేగే తుఫానులో మరో అమ్మాయి యిరుక్కున్నప్పుడు... ఆ అమ్మాయిని తప్పనిసరిగా ఐతేను—తప్పించుకుందికి అవకాశం లేకపోతేను—తప్పు ఏ ఆడపిల్లా! రానివ్వదు.

సురేఖ చిత్రమైన సమస్యలోనే పడ్డది. పద్మావతి భాస్కరం గురించి చెప్పని క్షణమంటూ ఉండదు.

సురేఖకి అందుకనే భాస్కరం సుగుణాలన్నీ అంతా బాగా తెలిసినవి కూడా. కాని పద్మావతి అనుకుంటున్నట్లు భాస్కరం ఆ పిల్లను ప్రేమిస్తున్నాడా ? అన్న అనుమానం మాత్రం సొంతంగా కలిగింది.

సురేఖ మనస్సులో స్వార్థ పూరితమే ఐనా, అహంకార జనితమే ఐనా ఈ తలంపు మాత్రం ఉండిపోయింది. దాన్నుంచి ఆమె తప్పించుకోలేక పోతున్నది.

అందుకనే తొలినాడు వాల్తేరులో పద్మావతిని కలుసుకున్న క్షణంలోనే "ఏమోయ్ ! ఏమిటి సంగతులు ?...." అని పలకరించింది.

"ఏమున్నాయ్ ! అంతా నీ దయ .... నాలుగు రోజులు నీ రూమ్‌లో ఆశ్రయ మిస్తివో .... ఒక చిన్న గూడు చూసి—మా అమ్మను తెచ్చుకుంటా" నన్నది పద్మావతి.

"భలేదానివేనే .... నీకూ మాకూ ఏదో తేడా ఉన్నట్లు బరువుగా ఎందుకే పద్మా ! మాట్లాడతావూ ? .... మా అందరిలాంటిదానివే గాని నీకేం నాలుగేళ్ళు పైబడి పోలేదు కదా ?" సురేఖ స్నేహితురాలి ఉదాసీనతకి కారణం వెతకబోయింది.

"నా దారి వేరులే, సురేఖా ! .... లోకంలో తల్లి వినా దిక్కులేనిదాన్ని .... దానికి తోడు పై చదువులు చదవాలని మమకారం పెంచుకుంటున్నాను..."

పద్మావతి నిజమే చెప్పింది. కాని సురేఖ నవ్వుతో తోసి పారేసింది విషయాన్ని. "చదువుకోడం దోషమూ కాదు .... అపరాధమూ కాదులే.... ఇంతకీ నీ ప్రేమ ప్రభావం కాదుగదా యిదంతా?" —తనకి ఏమీ తెలియనట్లే అడిగింది.

"ఛీ ! పోవే, అవేం మాటలూ? ఈ మధ్య ఆయన దగ్గర్నుంచి ఉత్తరం లేదే .... వాల్తేరులో కల్సుకుంటాముగా అని మన సీటు వచ్చాక అభినందిస్తూ రాసిం తర్వాత మరి లెటర్ లేదు సుమా..."

"ఏమో మరి .... ఒకవేళ ఏవేనా పెళ్లి చూపులు చూడ్డానికి వెళ్లాడేమో ఆయనగారు.... బహుశా తీరిక ఉండి ఉండదు." సురేఖ నవ్వులో కృత్రిమ ధ్వని పద్మావతి గమనించనే లేదు.

"చాల్లే! సరసం .... అసలూ: అమ్మాయ్! నీకూ ఎవర్నేనా ప్రేమిస్తేగాని తెలియదులే"—అన్నది పద్మవతి సురేఖ బుగ్గ మీద చిన్న దెబ్బవేసి.

సురేఖ అవతల నుంచి ఎవరో కేక వేయడంతో విషయం అక్కడే వదిలేసింది. "ఇప్పుడే వస్తా" నంటూ లేచిపోయింది.

ఆ అమ్మాయి అన్న మాటలు పద్మావతిలో చాలినంత ఆందోళన మాత్రం రేపకపోలేదు.

"అయ్యో ! ఎన్నడూ లేంది సురేఖ యిటువంటి హాస్యం ఆడిందేమా"అని అని ఆపిల్ల గుండెపీకింది.

ఐతే ఇల్లు చూసుకోడం .... తల్లికి ఉత్తరం రాయడం .... ఆమెనూ తెచ్చి "కాపురం" పెట్టడం యిత్యాది అనేక బరువు బాధ్యత లున్నవి. పద్మావతి తలమీద నప్పుడు—నిట్టూర్చి వూరుకుంది.

అన్నా ? .... నాన్నా ? ఎవరు చూస్తారు ఆపిల్ల అవసరాలు .... అమ్మ తప్ప ఎవరూ లేరు పద్మావతికి.

* * *

విశ్వవిద్యాలయం తెరిచేసరికి వసంతం విశ్రమిస్తూన్నది గాని .... విద్యార్థినీ విద్యార్థుల రాక .... సందడి సంబరంతో .... ఇంకా గొంతుకపోని కోకిలల కుహూ రవాలతోనూ; అమని అప్పుడే వచ్చిందా అన్నట్లు ఉంది.

పద్మావతికి జలజ అనే అమ్మాయి వాళ్ల బంధువుల ఇంటికి దగ్గరగా అప్‌లాండ్సు వాల్తేరులోనే ఒక ఇల్లు చూపెట్టింది.

ఇల్లు ఇరుకుగా ఉంది. చీకటిగా ఉంది. కాని అద్దె మాత్రం విపరీతంగా చెప్పేడు ఆసామీ. ముప్పయి మూడు రూపాయలు.

"అసలు ... మా యావిడ, కుటుంబం, మర్యాదస్తులూ ఐనవాళ్లకు యిమ్మన్నది గాని లేపోతే స్టూడెంట్సుకిస్తే అరవై రూపాయ లొస్తాయమ్మా" —అన్నాడు అందులో అబద్ధమేమీ లేదు. "వరే" ఆలోచిస్తే అదీ దొరకదని తలపోసి పద్మావతి ఎద్వాన్సు కట్టేసింది.

జలజకీ, పద్మావతికీ కూడా వాల్తేరు కొత్తే .... సురేఖకీ కొత్తే ....

భాస్కరం కనిపిస్తాడేమోనని వెయ్యి కళ్లతో వెతకసాగింది పద్మావతి.

సురేఖ తన పెళ్లి చూపుల ఉదంతం చెప్పాలనే అనుకుంటూనే ఎందుకో ఉకేక్షించి వూరుకున్నది.

"ఒకవేళ దీనికి యీ వార్త చెప్పగానే .... వెంటనే చదువు మానేసి గుంటూరు వెళ్లిపోతుందేమో .... " ఎందుకేనా మంచిది. ఇది నాలుగు క్లాసులకి వచ్చేకానేసరి" అని సమాధానపడింది తనలో తాను.

పద్మావతి భాస్కరం కనిపించకపోగా ఇంకా రాలేదేమోలే అనుకుని గుంటూరు బయలుదేరింది.

"ఓయ్ ! సురేఖా .... ఇక కాపురం పట్టుకొచ్చేస్తానోయ్ .... దొరికిందిగా ఇంద్రభవనం .... " అన్నది సురేఖ దగ్గరికి వెళ్లి.

"త్వరగా రా ! పాఠాలు మొదలెట్టేస్తారేమో ?' నన్నది సురేఖ. "ఎంతేనా యూనివర్సిటీ కదూ" అన్నది మళ్లీ.

యూనివర్సిటీ ఐనా కాలేజీ ఐనా, విద్యా విధాన మదే .... వ్యక్తుల వైజమూ అదే .... కాని కొత్త పిల్లలు ... పద్మా, సురేఖలకేం తెలుసూ ? "ఎంతైనా యూనివర్సిటీ కదూ" అని ఉబలాట పడ్డారు.

"భాస్కరంగారు రాలేదేమోవే"—సురేఖ కంటే ఎవరున్నారు పద్మావతికి చెప్పుకుందికి ....

"అదా ? నీ బాధ .... ఓసి వెర్రిదానా .... వస్తారులే .... రాక ఎక్కడికి పోతారు ? ఫైనలియరేమో. కాస్త జాగర్త పడ్తారులే .... వాళ్ల చెల్లెలికి ఈ ఏడాది పెళ్లి చేస్తారుట కదూ ?" అన్నది సురేఖ.

"ఆఁ .... అరె .... నీ కెలా తెలుసే ?"

పద్మావతి ఆశ్చర్యపోయింది. నిజమే .... మొన్న నేమో పెళ్లిచూపులకు "వెళ్లేరేమో" నన్నది. నేడేమో .... "చెల్లెలి పెళ్లి"మాట.

ఇవి దీనికెలా తెలుస్తా యనుకుంది పద్మావతి.

"ఉత్తదేనే....అంతా థాట్ రీడింగు! అంతే. దివ్య దృష్టి అనుకుంటున్నావేమిటి .... ? నిశ్చింతగా పోయిరా .... " అన్నది సురేఖ.

పద్మావతి రైలు కదిలిపోయింది. కాని పద్మావతి మాత్రం నిశ్చింతగా లేదు.

"అయ్యో ! దీనికి నేను అసలు సంగతి ఏమని చెప్పను ?" అని బాధపడింది సురేఖ. రైలు కదిలి పోయేకా తదేకంగా అటే చూస్తూ కొన్ని క్షణాలుండిపోయింది.

* * *

సురేఖను పదేపదే భాస్కరం ఆలోచన వెంటాడసాగింది.

"సరే! ఆ భాస్కరంగారినే అడుగుతా" నన్నది అద్దంలోకి చూసుకుని. ఆపిల్ల నా ఆలోచనలు సాయంకాలం కూడా వదలడంలేదు.

"ఏమిటోయ్ ! నీ అందం సంగతా ? అడుగు అడుగు .... ఆ మహానుభావు డెవరో అతగాడి నోటి మీదుగా వింటేనే హాయి" అంటూ ప్రవేశించింది. సుందరి. సుందరి కెంతసేపు ప్రియుల నాలా తీయడమే సరదా.

సురేఖ ఉలిక్కిపడ్డది. తన గుండెల్లో రాయి పడ్డది .... "అబ్బే ! అప్పలామాట అనందే" అన్నది. స్నేహితురాలి నాహ్వానిస్తూ కొంచెం తడబాటుతో "ఇదింకొక విషయంలే" నన్నది.

" .... తెలిసింది లేవోయ్ కథా .... ఇంకో విషయమంటేనే ప్రేమా .... " అన్నది సుందరి. సురేఖ కలవరపాటును గమనించకుండా .... అసలు ఆ "కుర్రాడె" వరో ఆరా తీయాలనే విఫల ప్రయత్నంలో సుందరి సురేఖ నా సాయంకాలం ప్రాణాలు కొరికేసింది. సురేఖ కన్నీళ్ల పర్యంతమైంది.



"మీ నాడి ఆడినంత వరకూ ... మీగుండెకేం ఢోకా లేదండి..."

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

ప్రేమకు పగ్గాలు

22

"తన గురించి తనకు తెలుసు ననుకోడమే అసలు భ్రమ అంటారుకదా విజ్ఞులు. ఇక పరాయివారి గురించి తనకు తెలుసు ననుకోడం మూర్ఖత్వమే కద ?"

భాస్కరం సురేఖ గురించి మంచిగానూ అనుకో లేదు. చెడ్డగానూ అనుకోలేదు. అసలా పిల్లను కలుసుకుని నాలుగూ చెప్పి .... తన చెల్లెలికి జరుగ మన్న యీ పెళ్ళి తప్పించవద్దని అడగా లను కున్నాడు గాని .... తీరా ఏమో .... సురేఖ ధనమ్మ గారికి చెప్పి ఆమె ముకుందం తండ్రిని పిలిచి .... పెళ్ళి రసాభాస చేయడమే గాకండా తనమీద కసి తీర్చుకుంటే ? ...

తనను కన్న బిడ్డ కంటే ఎక్కువగా, పెంచి పెద్ద వాణ్ణి చేసిన జానకమ్మ పట్ల చూపాల్సిన విశ్వాసం "వసంతకి ఈ చక్కని సమ్మంధం చెదిరిపోయేలా చేయడం కాదని" భాస్కరానికి తెలుసు.

అవసరమైతే తనేనా త్యాగం చేయాలి. అంటే సురేఖను పెళ్ళాడాలి ?! అది త్యాగమా ? స్వార్థమా ?

"ఛీ ! ఛీ ! ఎంత నీచంగా అనుకున్నాను."

భాస్కరానికి రెండో ఆలోచన బొత్తిగా నచ్చ లేదు. "అరిటాకు" లాంటి ఆడపిల్లల జీవితాలతో చెలగాటం ఆడకూడ దనుకున్నాడు. పద్మావతికి అనుమానం రావచ్చును. కోపమే రావచ్చును. ఇక సురేఖకి కూడా అహంకారం దెబ్బతిని క్రోధంలో ఆపిల్ల తనకు గాకపోయినా తన చెల్లెలికేనా అప కారం తలపెట్టవచ్చును. "ఏమేనా అందర్నీ దగా చేయగల్గడం తనవల్ల గాదు" దుఃఖమే వొచ్చిం దతనికి.

ఎంతపని చేశాను ? అని బాధపడ్డాడు పదేపదే భాస్కరం.

జయమ్మ అనే పేరు పిన్ని నోట విన్నాడు భాస్కరం. అదే పేరు పద్మావతి తల్లిదనీ కూడా తెలుసు భాస్కరానికి. సంప్రదాయాలన్నా, సంస్కార మన్నా జానకమ్మకున్న అభిప్రాయాలు వేరు. వాటిని మార్చాలనుకోడం, నదిని మరోమార్గ మంటా నడిపించాలనుకోడమే !

ఆరోజు తాను తల వూపకపోతే వసంతకు వచ్చిన సంబంధం, అందరూ మెచ్చిన సంబంధం పోతుంది. పిన్ని హృదయంలో కూడా తనకు గల స్థానం చెరిగిపోతుంది !

"అట్నుంచి నరుక్కురమ్మన్నారు !" పిన్నికి కోపం తెప్పించి, ఆమెకు దూరమైపోతే దాని దారి వేరుగాని, ఆమెకు, వసంతకూ అపకారం జరగడం తను చూడలే ననుకున్నాడు భాస్కరం. తనను పెంచినందు కామె గుండెలుదీసిన బంటును కాలేనని అధైర్యపడిపోయాడు భాస్కరం.

* * *

పద్మావతిని కలుసుకోగల ధైర్యం మనస్సుకి చిక్కలేదుగాని, విశ్వవిద్యాలయావరణలో అడుగు పెట్టిందగ్గర్నుంచీ కళ్ళు ఆమె కోసరమే వెదుక సాగాయి.

ఏ నలుగు రమ్మాయిలు కలిసి అట్నుంచి, ఆడ పిల్లల విశ్రాంతి భవనం వేపు నించి దిగుతూ ఉన్నా అందులో 'పద్మ ఉందేమో' ననే ఆదుర్దాతో అతని కళ్ళు అటే తిరుగుతున్నాయి.

"ఊహుఁ .... పద్మతో ఈ సంగతులన్నీ చెప్తే స్తాను" అనుకున్నాడు.

అనుకుంటూ అటునించి వస్తోన్న మూర్తిని గుద్దేశాడు పరధ్యానంలో. "ఒరే, ఒరే" నేను గనుక సరిపోయింది .... యిదే ఆశమంతకమణి ఐతేనా ?" అన్నాడు మూర్తి.

"సారీ ! నువ్వు అదృష్టవంతుడివి, ఆ శమం తకం అంత అదృష్టం చేసుకోలేదుగా మరి!" అని నవ్వు తెచ్చుకుని క్షమాపణ చెప్పుకున్నాడు భాస్కరం.

"అది సరేగాని, ఏమిట్రా? ఎవరిమీదో ఉంది నీ దృష్టి .... " రెక్క పట్టుకుని క్యాంటీనులోకి లాక్కుపోతూ అడిగాడు మూర్తి.

"మా చెల్లాయ్ పెళ్ళి .... " అన్నాడు భాస్కరం.

"భేష్ .... బాగుందిరా, అనక నీకు పెళ్ళి గనక యిలా పరధ్యాన్నంగా వెతుక్కుంటున్నా వన్నమాట?" భుజంమీద ఒక్క చరుపు చరిచి మరీ నవ్వేడు మూర్తి.

"ఛా ! నీ గోల నీది .... అది కాదురా" అన్నాడు భాస్కరం.

"ఏది కాదు ? ఆ రెండో అమ్మాయి ఆ నీలం చీరె చిన్నది అది కాదా ?" అన్నాడు. మూర్తి

విలేఖరి:- మీ భర్తగారు ఏం చేస్తుంటారు?

తార:- ప్రయివేటు సంగతులు అడగమన్నారుగా !

జి. సుబ్బారావ్ (గుంటూరు)

దూరాన వస్తోన్న యువతుల బృందాన్ని చూపించి

"చచ్చేం ! .... రా ! .... లోపలికి" భాస్కరం మిత్రుణ్ణి లోపలికి లాగేశాడు.

మూర్తికే అర్థం అవలేదు. కాఫీ తాగుతూ ఉన్నంతసేపూ భాస్కరం పరధ్యానంలోనే ఉన్నాడు. ఆ నీలం చీరె చిన్నది సురేఖ. మూర్తి పేర్కొన్న సురేఖను తనెందుకు తప్పించుకోవాలి ? సరే యివాళ తప్పించుకున్నాడు. రేపు ? సురేఖ పద్మ యిద్దరూ యూనివర్సిటీలో జాయిన్ అయ్యారు కదా. ఎలా ? తప్పించుకుంటాడు ?

'ఒరేయ్ ! మూర్తీ నే నొకటి అడుగుతాను చెప్తావా ?" ఆ సమయంలో మూర్తి భాస్కరానికి చాలా ఆత్మీయుడిలా అగుపించాడు. కాని అంతలోనే మూర్తి 'ఏమిటని' భావయుక్తంగా కనుబొమ ఎగుర వేసే లోపునే "ఊహుఁ .... ఏం లేదులే" అని మనసు మార్చుకున్నాడు.

"ఒరేయ్ ! భాస్కరం .... నేను నీకు స్నేహితు ణ్ణేరా ?" అన్నాడు మూర్తి.

తలూపాడు ఇంకా పరధ్యానంలోనే ఉన్న భాస్కరం.

"అయితే పద .... " లేచి దారితీసి తిన్నగా సముద్ర పొడ్డుకి తీసుకుపోయాడు మూర్తి.

ఇద్దరూ ఇసుకలో కూలబడ్డారు.

"ఎందుకురా అదోలా ఉన్నావ్ ?" ఒడ్డున విరిగిపడే కెరటాలను చూస్తూ అడిగాడు మూర్తి.

"మనం ఎవరి జీవితంలోను అడుగుపెట్టనే రాదూ. అథవా పెడితే వాళ్ళ జీవన రంగంలో నము చితమైన పాత్ర వహించాలి కావా ?" అన్నాడు. భాస్కరం.

"మీ పిన్నిగారేమేనా అన్న దేమిట్రా ?" తను యిసికెలో కూచుని మిత్రుణ్ణి కూచోబెట్టాడు మూర్తి.

"ఊహుఁ .... నా ప్రశ్న."

"కాను .... నువ్వు స్థిరసంకల్పం లేనివాడి వైతే తొందరపడి, ఎవరి జీవితంలోను ప్రవే శించకూడదు."

"అదే వచ్చింది చిక్కు .... మరి యిప్పుడు ఒక కథ చెప్పనా ?" కాని భాస్కరం మూర్తికి కథ చెప్పలేదు. ఆ యిద్దరి మధ్య అరమరికల్లేవు. అందు కనే నిజమే చెప్పాడు భాస్కరం.

సూర్యుడు సముద్రపొడ్డున దోబూచులు మానే శాడు. దీపాలు వెలుగుతున్నాయి. లైటు హౌసు ఉండి వుడిగీ సముద్రంమీద ప్రసరిస్తోంది.

"ఇప్పుడు వెళ్ళి ఎవరికి ఏమని నేను చెప్పనురా" అన్నాడు భాస్కరం.

"ఎవరికి ఏం చెప్పినా పద్మావతికి మాత్రం ఏమీ వొద్దు. ఈ సంప్రదాయాలు పిన్ని పట్టిం పులు .... గట్రా చెపుతే ఆ అమ్మాయి .... ఏ కొరగాని త్యాగమో చేయొచ్చును. నీకు దూరం కావచ్చును కూడా" చెప్పేడు మూర్తి.

"అదీగాక పద్మావతి సంప్రదాయం చెడ్డదనే శంక మనకు లేదుకదా ?" అని అడిగేడు మూర్తి మళ్ళీ. "లేదు" అన్నాడు భాస్కరం. కాని అతనికి ఉన్నది అదేనని తనకే తెలీదు."

"మీ పిన్నికి ఇష్టంలేదు. అంటే చాలదా ? ... వెంటనే ఆ పిల్ల చదువు మానేసి అవతలికి పోయిం దనుకో .... "

జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి ఉస్సురనడం తప్ప మరో జవాబు చెప్పలేదు భాస్కరం.

"పోనీ సురేఖతో చెప్పనా ?" అన్నాడు స్వగతం పలుక్కున్నట్టు.

"ఏమో మరి .... నాకేం తెల్సు .... ఆ సురేఖను నే చూడలేదు కదా .... చెప్పలేమ్ .... ఆవిడ ఎలా రియాక్టవుతుందో మరి" మూర్తి అనుమానంతో అసందర్భం ఏం తోచలేదు భాస్కరానికి. "ఏమో .... మొత్తంమీద అసలు వసంత పెళ్ళికే చిక్కు రావచ్చును."

"జానులే ! సరే ! నువ్వు ఇదంతా మరిచిపోరా భాయ్ ! మొదట మా వసంత అత్తారింటికి వెళ్ళాలి. మా పిన్ని మనస్సు కుదుటపడాలి. అప్పుడు చూద్దాం" అన్నాడు భాస్కరం

మూర్తి రెక్క పుచ్చుకుని లేచాడు భాస్కరం. "సురేఖ కూడా పద్మకి నువ్వు నా కయినంత నేస్తంరా" అన్నాడు. మళ్ళీ ఏదో స్ఫురించిన వాడిలా.

"కాని, మనిద్దరి మధ్య పరువు ప్రతిష్ఠల గొడవ .... పెళ్ళి చూపుల బెడద జరుగలేదుగా .... ఆడపిల్లల అహంకారం చెడ్డదని మా మావయ్య చెప్పాడు" మూర్తి నవ్వేడు కాని భాస్కరం ఆ మాటలను మరోసారి మననం చేసుకొంటూ ఆలోచించాడు. "వాళ్ళ మావయ్య ఎవడోగాని సరిగ్గానే అన్నాడు" అనుకున్నాడు. తన "పిన్ని ని తల్చుకుని.

(ఇంకా ఉంది)

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడు తుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకిదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందు వలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజూ MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వెంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రై॥ లి॥

రిజిస్టర్డ్ ఆఫీసు మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

ప్రచారం పొందు లేదనటంలో సందేహంలేదు. ఈ పాటలకు రెండవ ప్రక్క చల్లని, చక్కని శ్రీ మల్లాది రచన. ఒకోపంక్తిలోనూ కనబడు తున్న అందాన్ని చూచి పూర్తిగా వూహించకుండా ఉండలేకపోతున్నాను.

"పన్నజాజి తీవలోయ్ సంపంగి పూవు
లోయ్
చిలిపీ సింగారులోయ్ పాటలు సిరులొలికే
చిన్నారులోయ్
కన్నుల విందులోయ్ వెన్నెల బిందులోయ్
వచ్చని బ్రతుకులో పన్నీడి జల్లులోయ్
బాలల సందడే పరువూ వేడుకా
ఇలువాసికి మరోపేరు ఈ చిన్నారులే
లోగిలి బలిమే బాలల నవ్వులూ
ఇల్లాలి కలిమే పిల్లల కిలాకిలా
ఊరికి పండుగే ఇంటను వూయలా

సరాగమాల

9 వ పేజీ తరువాయి

సిరీ సంపద మరోపేరు ఈ చిన్నారులే
దాగుడు మూతలాడితే సూరీడు మెచ్చేను
చెమ్మచెక్క లాడితే చందమామ మెచ్చేను
చెమ్మచెక్క చేరడేసి మొగ్గ
ఇల్లుదీసి పందిరేసి పకపక లాడితే
పిల్లలున్న లోగిలని దేవుడే మెచ్చేను.


మల్లాదివారి రచన ఒకసారి యెంత దుర్భేద్యంగా ఉంటుందో మరొకసారి అంత సులభంగా వలిచిన ద్రాక్షలా, వలచిన కన్యలా మెత్తగా, మృదువుగా ఉంటుంది "కలిమిలేము"లో యెండను గురించి వీరల్లిన మల్లె పందిరి "కొమ్మల మీద కోతి కొమ్మచ్చులాడింది" గుర్తుందా ?

ఆ తరువాత ఆ తెగకు చెందిన ఆ పాట ఇదే. జాతీయతను, జాను తెనుగు తనాన్ని ప్రతి అక్షరంలోనూ ప్రతిబింబించే రచనకు కొన్ని మచ్చుతునకలు "ఇలువాసికి మరోపేరు ఈ చిన్నారులే," "వూరికి పండుగే ఇంటను వూయలా," "ఇల్లుదీసి పందిరేసి పకపకలాడితే పిల్లలున్నలోగిలని దేవుడే మెచ్చేను." సామాన్యపు సామెతలు తీసుకొని సాహిత్యంలో మలచటం ఆటువంటి సరస్వతీ స్వరూపాలకే చెల్లింది. చేతనయింది.

పిల్లలతో బాటు తానూ ఒక్క చిన్న పిల్లయి "ఆ చెమ్మచెక్క" అని పాడింది భానుమతి, ఊపుతో ఉత్సాహంతో వినేవారిని పరుగులెత్తిస్తుంది. పెండ్యాల వాద్యాలనుసరణ ఈ మూడు పాటలకూ అతిలలితంగా రసభరితంగా ఉంది.

ఆగస్టు పన్నెండే కృష్ణాష్టమి. వచ్చేవారం మరికొన్ని కృష్ణగీతాలు. ★

చదువ ల్రావ - బి. వి. సత్యామూర్తి



'కీలర్-వార్డ్' కేసు

'తీగెతీస్తే డొంకంతా కదిలింది'



ఎవరెస్ట్ ఎక్కిందా?
అంతరిక్షయానం చేసిందా ?
ఏం లేదు కాని కీలర్ ! హా ! కీలరే !

క్రి ర్ కథంతా కోర్టులో చెప్పి జాన్ 'ప్రొఫ్యూమో'తోనే కాదు మరింత మందితో తనకున్న సంబంధా లన్నీ కేవలం ప్రేమకలాపాలే, ఏ సమయంలోను ఒకేసారి 'నాకిద్దరు ప్రియులు లేరు'. అని ధీమాగా అన్నది "అంచాత నేను వ్యభిచారిణి కాదు" అన్నది.

అయితే అసలు ముద్దాయి 'వార్డ్'తో మాత్రం ఈమెకు ఏ సంబంధమూ లేదు. 'కేవలం అన్నా చెల్లెళ్లంగా గడిపాం' అన్నదామె. కీలర్ (22 సంవత్సరములు) మాండీ రైస్ డేవిస్ (17 సంవత్సరములు) ఇంకా 'ఎక్స్'లు 'ఆర్'లు, గ్రిఫిత్‌లు ఇలా అనేక మంది కోర్టులో వార్డ్ కేసులో సాక్ష్యాలిచ్చారు. చాలామందికి వార్డ్ 'అన్నయ్య' కాదు !

అన్నిరకాల సాక్ష్యాల వల్ల తేలింది, (మునిగింది జాన్ ప్రొఫ్యూమో) 'వార్డ్' క్లివ్‌డెన్ మాయామందిరంలో తన మీద మోపిన నేరాలన్నీ అత్యంత జుగుప్సాకరంగా చేసి ఉంటాడేమో నన్నదే!

లండన్ పేరు తెలియని వాళ్లకి కూడా 'కీలర్' పేరు తెలిసింది ? పత్రికల ముఖపత్రాల మీద పతాక శీర్షికలలోను ఈ కీలర్ కథ కుతూహలంగా జనం విరగబడి చూస్తున్నారు. కాని రాను రాను ఇది 'జుగుప్సను' అసహ్యాన్ని రేకెత్తిస్తున్నది. దీనికింత ప్రచారం ఇవ్వడం 'సెక్స్ భ్రమణాని'కి యువతీ యువకుల పతనానికి దారితీస్తుంది అనేటంత వర్కా వచ్చింది.



కీలర్ సాక్ష్యంగా !
క్లివ్‌డెన్ మాయా మందిరంలో వార్డ్ అవినీతి కరమైన వృత్తులను నెరపినాడని నేరారోపణ



సోదరుడు వార్డ్!
'నేను కీలర్‌ని భ్రష్టుచేయలేదు ఆమె అన్నీ అబద్ధాలు చెబుతోంది'

'కీలర్' కథ న్యూస్ ఆఫ్ ది వరల్డ్ కొన్నది. కీలర్ బొమ్మలు వేడివేడిగా చెల్లుతున్నాయి. కోర్టులో ఈ 'వారకాంత' రత్నం సాక్ష్యం చెబుతున్నప్పుడు, ఘన వైద్యుడు "వాళ్లన్నయ్య ?" వార్డ్ ఈమె చిత్రాన్ని స్కెచ్ చేస్తున్నాడు ! పైగా సినిమాలో నటిస్తుందంటారు కొందరు? "మోడల్' అని పిలిస్తే "మోడల్ గర్ల్స్‌కి అవమానం "అట్టే పత్రికలు ఇలా అలా రాస్తుంటే ఆ కీలర్‌ను మేం జర్నలిస్ట్ అనేస్తాం" అని మరికొందరు బెదరించడం !

కాని 'కీలర్' మాత్రం 'తల ఎత్తుకునే' తిరుగుతోంది !

'ఇలా తీగెతీస్తే డొంకంతా కదిలి, 'కుళ్లు' అంతా వెలికివస్తున్న ఈ వార్డ్ కేసు వివరాలు కొన్ని పత్రికలు వెయ్యకూడదని(గుజరాత్)తీర్మానించు కొనేవరకూ వచ్చింది. 'ఇవనోవ్' రష్యా వెళ్లిపోయాడు.

కీలర్‌ని సినిమాతార చేస్తారా ? వార్డ్‌కి ఎలాంటి శిక్ష వేస్తారూ ? కొన్నాళ్ల స్తోత్రాలు

అవీ - ఇవీ - అన్నీ

సెట్టుమీద అరుణాచల ప్రొడక్షన్ నెం 1

అదో లాయరు గది. లాయరు దిగాలుగా కూర్చొని ఉంటాడు. లాయరు రెండవ కొడుకు శంకరం ప్రవేశిస్తాడు.

"నాన్నా"

"ఎవరు ?"

"నేను నాన్న— శంకరాన్ని"

"ఆహా ! నువ్వెవరో— ఏ నాడో మరచిపోయా— పో— బైటకి."

"నాన్నా" (ఏడుస్తుంటాడు)

"ఒరేయి — ఏమిట్రా ఏడుపు. మీ అమ్మ వస్తానన్నా, నువ్వు ఏడుస్తానన్నా, నాకు చచ్చేంత భయం.—పూరుకోరా !"

"మరి బైటకి పొమ్మంటావేం నాన్నా ?"

"ఇంట్లో కేసులు కొన్ని, కోర్టులో కేసులు బోలుడన్ని— అసలే ఖాళీలేక చస్తుంటే మరో కేసా ?"

"నా ప్రాణ స్నేహితుడు నాన్నా— చిన్న పొరపాటు చేశాడు. నువ్వు సలహా ఇవ్వక తప్పదు."

"ఏడిరా— ఆ స్నేహితుడు ?"

"భయపడుతూ బయట ఉన్నాడులే నాన్నా— ఏమీలేదు. వాళ్లమ్మా నాన్నాతో చెప్పా చెయ్యకుండా ఒక అమ్మాయిని లౌవ్మేరేజి చేసుకున్నాడు."

"ప్రబుద్ధుడు."

"వాళ్ల ఇంటికి అమ్మాయిని తీసుకొని వెళ్లలేక తికమక పడిపోతున్నాడు."

"ఏం వాళ్లింటి ఎడ్రస్సే మర్చిపోయాడా ?"

"అదికాదు నాన్నా— వాళ్ల తల్లి దండ్రులకు తెలియదుగా— తీరా ఆ అమ్మాయిని తీసుకు వెళ్తే పొమ్మంటారేమో."



"అమరశిల్పి జక్కన' లో నాగేశ్వరరావు, జరోజాదేవి

"కాక స్వాగత మిమ్మంటావా ? జరక్క, జరక్క ఒక్క పెళ్లి మనింట్లో జరగబోతూంటే పెద్దవాడూ గప్లంటై— వాడి తమ్ముడూ చటాయిస్తే ఏమవాలిరా ?"

"ఏమిటీ అన్నయ్య పెళ్లి జరగలే — పొరపాటైందే!"

"ఏమిట్రా పొరపాటు ?"

"అదికాదు నాన్నా— అన్నయ్యకు ఆ అమ్మాయి నచ్చకపోతే ఆ అమ్మాయిని నాకిచ్చి, అన్నయ్యకు మరో అమ్మాయినిచ్చి ఒకేసారి పెళ్లిచేస్తానన్నావుగా — ఏది జరిగిపోయిందిగా— నా న్న ఒక చిన్న కేసు అచ్చి!"

"ఛ ! ఛ ! ఏం కేసురా ఇది వాడు ప్రయోజకుడైతే ఆ అమ్మాయితో వేరే కాపరం పెట్టాలి. నీలాంటి చవట్టైతే తల్లి దండ్రుల కాళ్లమీద పడి క్షమాపణ చెప్పుకోవాలి అంతే"

"కరక్టు" (వెళ్లబోతాడు)

"ఒరేయి "

"సారీ— నాన్నా! ఫీజు మాట మరచే పోయా"

"ఫీజు ఏమిటేది ? పెళ్లి బటువులా ఉందేమిటి ? పాపం— ఒరేయి— ఏమిటేది ? ఎవ్వరా ఈ అమ్మాయి "

"మా కోడలు ఇంటుంటి"



'నేను వారకాంతను కాను'

కోర్టు కెక్కుతున్న ఈ కీలర్, ఆమె మిత్రబృందం ఆపేకముంది నెరజాణాలు వీళ్ల భవిష్యత్ ఎలా ఉంటుంది? ఈ గొప్పవారంతా వాళ్ల తలకాయలు ఎలా ఎత్తుకోగలరు ? ఇవన్నీ ప్రశ్నలు కాని కీలర్ మాత్రం "వార్డ్ వశంలో పూర్తిగా లొంగిపోయి అతనేం చెబితే అదే చేశాను" అంటోంది వార్డ్ ఆమె అబద్ధాలు చెప్పింది అన్నాడు కోర్టులో తాను 'ఆమెను భ్రష్టు చెయ్యలేదు" అంటున్నాడు —ఏమైనా, లేరస్టార్టికి 'మంచి రోజులు వచ్చాయి' అంటారు ఎక్కులు! — క్రిటిక్ ★



"లక్షాధికారి" లో కృష్ణకుమారి.



"ఇంటిదోటు" లో సరోజ.



"మంచిరోజులు వస్తాయి" సెట్ మీద ఒక దృశ్యం. (రూప)

అవీ - ఇవీ - అన్నీ

"నా కోడలు !"

"నమస్కారం— మామగారూ !"

"ఈ కేసుతో ఉన్న బుర్రకాస్తా వూడిపోయిందిరో."

"ఇప్పుడేకద నాన్నా చెప్పావ్ ! కాళ్ళమీదపడి క్షమాపణ కోరితే క్షమించిపారేస్తానని."

"లాయర్ని— నన్నే బోల్తా కొట్టిస్తావురా ?"

"అవును నాన్నా— ఒకనాడు నువ్వే చెప్పావుగా— పిల్లను సెలక్టు చేసుకోమని."

"ఒరేయి పిల్లను సెలక్టు చేసుకోమన్నానుగాని గాని— చెప్పకుండా పెళ్ళిచేసుకోమన్నానురా ?

"సెలక్టు చేసుకుని వూరుకుంటే బాగుండదు నాన్నా ! అందుకే పెళ్ళిచేసుకుని పెద్ద మనిషి ననిపించుకున్నా."

"ఇంతకూ అమ్మాయి ఎవర్రా !"

"మన బంధువులే నాన్నా— వైద్యుడు పీతాంబ రేయులుగా రమ్మాయి."

"తిరగ బడిందే వ్యవహారం. సరే— జరిగిందేదో జరిగిపోయింది. ఒరేయి మీదటికి నన్ను తాతా అనిపిలిచేవాణ్ణి తయారుచేశావా పళ్ళు రాలగొడతాను."

"పుట్టినవాడికి పళ్ళెక్కడుంటాయి నాన్నా— పీదంతా ఇదిగాని— నాన్నా— అమ్మ ఎక్కడ నాన్నా—"

"ఈ గొడవలో ఆవిడ సంగతే మరచి పోయానే. ఒరేయి ! ఆమెకేం సమాధానం చెబుతావురా !"

"కరక్టుగా అమ్మకాళ్ళమీద కూడా పడిపోతా నాన్నా !"

"ఎక్కువ్చిగా ఓ తాపు తంతుందిరా బాబూ ?"

(బాల ఏడుస్తుంది.)

"ఏమిటిది— రాగానే రాగాలు మొదలు పెట్టింది కోడలు. ఇదిగో అమ్మాయి— ఉన్న మాట చెప్ప పద్దూ. కోర్టులో కొమ్ములు తిరిగిన వాళ్ళంతా మన ముందు గడగడ. కాని మా ఆవిడ దబ దబలకు నా గుండెలు దడ దడ."

"అంటే మా నాన్న వీధిలో హిట్లర్. ఇంట్లో బట్లర్."

"ఒరేయి !"

"నువ్వన్న మాటేగా నాన్నా !— మేం ఈ గండం గడిచి గట్టెక్కే మార్గం చూడు నాన్నా ?"

"చేసేది నువ్వూ— మోసేది నేనునా— సరే— తప్పదుగా— ఆలోచిస్తామరి— చూడు— ఇదిగో ఈ ఫీజు నీదగ్గరే ఉంచుకో."

"మా నాన్న చాల మంచివాడు"

"ఆఁ.... ఆ.... ?"

ఈ సన్నివేశం అరుణాచలం ప్రొడక్షన్‌వారి ప్రథమ తెలుగు చిత్రంలోనిది. ఈ చిత్రంలో యన్. టి. రామారావు, పద్మనాభం, రమణారెడ్డి, సీతారాం, వై. వి. రాజు, దేవిక, హేమలత, రమాదేవి, అరుణశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి మాటలు : పినిసెట్టి, సంగీతం : టి. వి. చలపతిరావు, ఛాయ : వై. వి. సత్యనారాయణ, కళ : ముత్తు, అసోసియేట్ దర్శకుడు : గౌతమ్, కథ : దర్శకత్వం : ఏ. కే. వేలన్, స్టూడియో **అరుణాచల స్టూడియో.**

44 చిత్రాల ఛాయా దర్శకుడు

విక్రమ్ స్టూడియో— విక్రమ్ ప్రొడక్షన్స్— విక్రమ్ ఫిల్మ్ లేబరేటరీ అధినేత ఒకనాడు ఛాయా గ్రహణంలో ప్రవేశించేడు. ప్రప్రథమంగా 1937 సంవత్సరంలో అసిస్టెంటుగా, ఆపరేటర్‌గా బొంబాయిలో రంజిత్ కంపెనీలో 7 చిత్రాలకు పనిచేశాడు. వాటిలో హోళి, పాగల్, పరదేశి, ప్యాస్, కాంచన్ మొదలగునవి ఉన్నవి.

ఛాయా దర్శకుడుగా నందవార్, శారద, బాల సన్యాసమ్మ, దాసి, అపరంజి, భక్త తులసీదాసు, శైలామజ్ను, స్త్రీ సాహసం, సావిత్రి, దేవదాసు, మొదటి రాత్రి, దీక్ష, నిరుపేదలు, మాయలమారి, మాయక్కారి, తిరుగుబాటు, పీటుక్కారి, కె. కె. దైవం మొదలగు తెలుగు— తమిళ చిత్రాలకు పనిచేశారు. ఇందులో కొన్ని డబుల్ వెర్షన్‌లో తీసిన వాటికి కూడా పనిచేశారు. ఇప్పటి వరకు మొత్తం ఇతర పిక్చర్సుకు ఛాయా దర్శకునిగా నిర్వహించిన చిత్రాలు 22.

విక్రమ్ ప్రొడక్షన్స్ పేర మొత్తం అన్ని భాషలలో అనగా తెలుగు తమిళ, కన్నడ, హిందీ భాషలలో తీసినవి 23 చిత్రాలు "దశావతారములు" చిత్రం విక్రమ్ ప్రొడక్షన్స్ పేర తీసినదే. కాని ఆ చిత్రానికి నిర్మాతగానే ఉన్నారు. మిగిలిన చిత్రాలన్నింటికీ దర్శకుడుగా— నిర్మాతగా— ఛాయా దర్శకుడుగా ఉన్నారు.

విక్రమ్ ప్రొడక్షన్స్ పేర తీసిన చిత్రాలు మాగోపి తెలుగు, తమిళం, తెనాలి రామకృష్ణ తెలుగు, తమిళం, భక్తమార్కండేయ తెలుగు, తమిళం, కన్నడ, కుటుంబగౌరవం తెలుగు, తమిళం, రాజామలయసింహ తెలుగు, తమిళం, హిందీ డబ్బింగ్, మహిషామర్దని తెలుగు, కన్నడ, హిందీ డబ్బింగ్, దశావతారములు నిర్మాతగా మాత్రం వ్యవహరించారు, పెళ్లితాంబూలం తెలుగు తమిళం, ప్యార్‌కియాతో డర్నాక్యా, అమరశిల్పిజక్కన తెలుగు, కన్నడ, — ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ప్రొడ్యూసర్‌గా, ఛాయా దర్శకుడుగా, విక్రమ్ ప్రొడక్షన్స్ పేర తీసిన చిత్రాలు 22.

మొత్తం ఛాయా దర్శకుడుగా పనిచేసిన చిత్రాలు 44. తన ఛాయా గ్రహణ దర్శకుడుగా చలన చిత్రరంగంలో అతనికిగల అనుభవంను పురస్కరించుకొని అర్థశత చలన చిత్రోత్సవం చేయనున్నారు. త్వరలోనే మరో 50 చిత్రాల నిర్మించి శత చిత్రోత్సవం జరిపించుకుంటారని ఆశిస్తున్నాం.

బి. యస్. రంగా నిర్మాతగా— దర్శకుడుగా— ఛాయా గ్రాహకుడుగా చిత్రీకరించిన చిత్రాలలో "తెనాలిరామకృష్ణ" చిత్రానికి దక్షిణభారత దేశం నుండి ఉత్తమ చిత్రంగా "సిల్వర్ మెడల్" మరియు, "ఆల్ ఇండియా సర్టిఫికేట్ ఆఫ్ మెంట్" వచ్చినవి. "మహిషాసుర మర్దని" చిత్రంనకు ఫిలింఫేన్సువారు ఉత్తమ చిత్రంగా అవార్డు ఇచ్చారు.

అంతర్జాతీయ పోటీకి నిలిచే ఉత్తమచిత్రాలు నిర్మించండి అని శ్రీ గోపాలరెడ్డి హితవు

కేంద్ర రేడియో సమాచార శాఖామంత్రి



"పునర్జన్మ" లో కృష్ణకుమారి, నాగేశ్వరరావు.



"తోబుట్టువులు"లో ఒక దృశ్యం.

అవీ - ఇవీ - అన్నీ

శ్రీ గోపాలరెడ్డి మదరాసురాక సందర్భంలో దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలివారు తమకు, ఫిలిం సంస్థ సభ్యులకు అల్పాహారవిందు ఏర్పాటు చేశారు.

ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ఏ. ఎల్ శ్రీనివాసన్ స్వాగతమిచ్చారు.

శ్రీ గోపాలరెడ్డి మాట్లాడుతూ "గత సంవత్సరం బొంబాయిలో 125 చిత్రాలు, మద్రాసులో 148 చిత్రాలు తీశారు. ఇది గర్వకారణం. అంతే గాదు. ప్రపంచంలో మనం ద్వితీయస్థానం ఆక్రమిస్తున్నాము. మనదేశంలో 14 భాషల్లో చిత్రాలు నిర్మిస్తున్నారు. ఇది కూడ ఒక విశేషమే. ఇటలీ, ఫ్రాన్సు, బ్రిటన్‌లలో ఇన్ని భాషల్లో చిత్రాలు నిర్మించటంలేదు. ఈ ఏడాది మొదటిసారిగా "కొంకిణి" భాషలో కూడ చిత్రం తీసారు. ఇది గోవన్లకు గర్వకారణం. భాషా రాష్ట్రాలవల్ల కాని స్వండి, మరే కారణంవల్ల కానివ్వండి భాషాభిమానం ఎక్కువవుతుంది. గత సంవత్సరం హిందీ చిత్రాలు 96, ఆ గత సంవత్సరం 105, ఈ సంవత్సరం మొదటి ఆరునెలల్లో 42. కాని ఈ సంవత్సరం ఇప్పటివరకు తమిళంలో 62, తెలుగులో 48 చిత్రాలు నిర్మించారు. ఇది దక్షిణాది ఫిలిం పరిశ్రమ సాధించిన విజయమే. దక్షిణాది ఫిలిం చిత్రాలు నిడివి ఎక్కువ అని తరచూ విమర్శనలు వినవస్తున్నవి. బెంగాలీ చిత్రాలు నిడివి అన్ని భాషలలో తీసిన చిత్రాల నిడివికంటే తక్కువ అన్న సంగతి తెలిసినదే. తెలుగు, తమిళ చిత్రాలలో పాటలు, నృత్యాలు అధికంగా ఉంటాయి. కనీసం మూడు గంటలైనా చిత్రం చూపకపోతే ప్రజలు చూడరు. డబ్బురాదని అంటారు ఇక్కడ నిర్మాతలు. ఏది ఏమైనా డబ్బుతోపాటు దేశానికి అంతర్జాతీయ గౌరవ ప్రతిష్ఠలు కూడ చాలముఖ్యమని గుర్తించండి. తీసిన చిత్రాలలో 10 శాతం అయినా ఉత్తమ కళా ఖండాల స్థాయిలో నిర్మించండి. ఆర్థికంగా దెబ్బతిన్నావరే అటువంటి చిత్రాలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా సహాయపడాలో ఆలోచిద్దాం. కాబట్టి ఉత్తమ చిత్రాలు నిర్మించి అంతర్జాతీయ పోటీలకు పంపించి మనం కూడా ప్రశంసలు, బహుమతులు అందుకొందాం. బెంగాలీ చిత్రాలకు స్వర్ణ పతకాలు లభిస్తున్నాయి. సత్యజిత్ రాయ్‌కు విదేశాలలో మంచి మన్ననా పరిగణన లభిస్తున్నాయి. భారతీయుడు, తను నిర్మించే చిత్రాలు ప్రశంసలు, బహుమతులు పొందుతున్నందుకు మనం అందరమూ సంతోషించవలసిన విషయమే. అయితే దక్షిణాదిన నిర్మించే చిత్రాలు మెడ్రాసు, విజయవాడ, మధుర, కోయంబత్తూర్‌లలో హిట్‌కోసమేనా ? ధైర్యంచేసి, స్థాయిని పెంచి, ఉత్తమ చిత్రాలు నిర్మించే నిర్మాతలు ఇక్కడ లేకపోలేదు. అంతర్జాతీయ ఉత్సవాలకు మన చిత్రాలు ఎన్నిక చేసి పంపించుటకు తగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కమిటీ ఈ విషయం ఆలోచిస్తున్నది.


సి. ధర్మారావు. ★

'మరువలేని మనిషి'

రచన: ప్రదీప్‌కుమార్

లోక విశ్వం చాలా విశాలమైంది. ఇందులో ఎన్నో రకాల సంఘటనలు, వివిధ మనస్తత్వాల వ్యక్తులు తటస్థపడుతుంటారు అయితే సంఘటనలన్నీ గానీ, వ్యక్తులందరూ గాని జ్ఞాపకంలో ఉండటం జరగదు. కావాలని గానీండి, సహజంగా కానీండి కొందర్ని మనం మర్చిపోతాం, మన్ని కొందరు జ్ఞాపకం ఉంచుకోరు. కొంతమంది ఛాయా మాత్రంగా జ్ఞాపకం వస్తారు.

కాని వీటన్నిటికి అతీతమైన వ్యక్తి ఒకరున్నారు. అతడు మరపురాని, మరువకూడని వ్యక్తి. ఈనాడు



పాఠకులకు నా శుభాకాంక్షలు

ఆ వ్యక్తి భౌతికరూపం కళ్ళముందు కన్పించక పోయినా కళ్ళముందు కదులుతున్నట్లే, నాలో మెదులుతున్నట్లే, నా ఆశయాలకు తన ఆదరం, ఆశీస్సులు జోడించి తోడై నడుస్తున్నట్లే భావన గలుగుతూ ఉంటుంది.

అతడే నందలాల్ జస్వంతలాల్. నేను మరిచిపోలేని వ్యక్తి. నాకు ఆయనతో మొదటగా అనార్కలీ చిత్రంలో పరిచయం కలిగింది. ఆ చిత్రంలో నేనూ బీనారాయ్ నటించాం. స్వర్గీయ నందలాల్ జస్వంతలాల్ దర్శకత్వం వహించారు. తర్వాత నాగిన్ చిత్రంలో కూడా ఆయనకింద పనిచేసే అవకాశం కలిగింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ హిట్ కావటం ప్రజలకు తెలిసినా అందుకు కారణం తెరవెనుక సూత్రధారి నందలాల్ జస్వంతలాల్ ప్రతిభా విశేషాలన్న సంగతి వాళ్ళకు తెలియదు.

కాని, కాలం కదలిపోయింది. నా మదిలో మెదిలే మనోహర స్మృతులు మాత్రం మళ్ళీ మళ్ళీ జస్వంతలాల్‌నే స్మరింపజేస్తున్నాయి. ఆ రెండు చిత్రాల తర్వాత నందలాల్ జస్వంతలాల్ ఓ భారీ చిత్రం సంకల్పించి నాకొక ముఖ్యపాత్రను కూడా నిర్ణయించాడు. ఆ చిత్రమే ఈ 'తాజ్ మహల్.'

కానీ దైవేచ్ఛ ఇంకో రీతిగా ఉంది. చిత్రం సరిగా ప్రారంభంకాకముందే, ఫిలిం పరిశ్రమకు గొడ్డలిపెట్టు తగిలింది.

నందలాల్ జస్వంతలాల్ ఆకస్మికంగా మరణించారు! ఈమాట వింటే నిజమనిపించదు. ఏదో భ్రాంతి అనే ఊహ కలుగుతుంది. పైగా నమ్మబుద్ధి కూడా కాదు. కాని నమ్మకం కన్న నిజం బలీయం మరి!

ఆయన్ని గురించి ఇంతగా చెప్పటం కేవలం పొగడ్త కాదు. ఆ వ్యక్తిలో అన్ని రంగాలలోను అంతటిటి విశిష్టత ఉండటమే.

నందలాల్ జస్వంతలాల్ కేవలం దర్శకుడు మాత్రమే కాదు. పాత్రలకు జీవం పోయగల నటుడు కూడా. ఈ విషయంలో ఈ నాటికీ ఏకాభిప్రాయం ఉంది.

దర్శకుడుగా ఆయన ఎవర్నీ పీడించటం అధికారం చెలాయించటం నే నెరగను. ఎంతో ఆత్మీయుడుగా మనలో అనుభూతులను రెచ్చగొట్టి ఉత్తమ నాటికను ప్రదర్శించే అవకాశం కల్గించేవాడు.

అన్ని సద్గుణాలు గల్గి, సజ్జనుల్లో సజ్జనుడుగా పేరుపొందిన మా నందలాల్ జస్వంతలాల్ 'మరువలేని', మరువరాని మనిషి, మనీషి కూడా

★

నక్షత్రకుని నసుగుడు

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్మిటర్ ఒప్పందం మనకి ఉపయోగకరం కావచ్చు! కాకపోవచ్చు—కాని అది మనం అవలంభిస్తున్నామని చెబుతూ వచ్చే తటస్థ విధానానికి విరుద్ధం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అయితే తటస్థ విధానం ఏ మంత్రిత్వ శాఖ క్రింద వస్తుంది ? విదేశాంగ వ్యవహారాల శాఖ క్రిందనే కదా! ఈ శాఖ ఎవరు 'చూస్తున్నారో' వేరే చెప్పనక్కర్లేదు. పరిపాలకులకు తమ క్రిందివారు చేసేవి అన్నీ తెలియవు. కాని, ఇంత ముఖ్యమయిన విషయం సరిగ్గా పరిశీలించకుండానే ఆమోదించి, తర్వాత క్రింది అధికారుల మీద బాధ్యత వదిలివెయ్యటం హర్షనీయం కాదు.

ప్రయివేటు కంపెనీలలో 'నిర్వహణ' ఎంత అసమర్థంగా జరిగినా, సంస్థ పూర్తిగా దెబ్బతినే వరకూ అధిపతులని ఎవరూ ఏమి చెయ్యరు—సాధారణంగా. మన ప్రభుత్వంలో మాత్రం ఎంత సేపూ జరిగిన అభివృద్ధికి మాత్రం కొందరికి పొగడ్తలు, తప్పులకి మాత్రం ఇతరులకి శిక్ష విధించటం జరుగుతున్నది. మీనన్, శ్రీ బహీంత్ విక్రమణలే దానికి నిదర్శనాలు ...... ★

అలాంటి భ్రమేమీ పెట్టుకోకుండా, స్వశక్తి మీదే ఆధారపడాలి అని ఉచిత సలహా ఇస్తారు. ఇది మామూలుగా జరిగే ధోరణి. మరి ఈ రజతోత్సవాలు అట్లాకాదే! లాల్ బహదూర్ శాస్త్రిగారే, ఆర్థిక స్థితి ప్రస్తావన తెచ్చి, ఇప్పుడిస్తున్న ప్రభుత్వ సహాయం చాలా తక్కువని ఇంకా పెంచవలసి ఉంటుందని నొక్కి వక్కాణించారు రెండు లక్షల రూపాయలతో, హైదరాబాదులో హిందీ భవనాల నిర్మాణానికి, చందాల కోసం బయలుదేరాలసిన శ్రమ పడక్కర్లేదేమో! హిందీ ప్రచారమవుతే, దేశవ్యాప్తంగా భారీ ఎత్తున జరుగుతోందనటంలో సందేహమేమీలేదు. అందరూ కూడా దీని అవశ్యకతను అంగీకరిస్తున్నవారే! అయితే అధికార భాషగా యెప్పుడు స్వీకరించాలి అనే దాని మీదే తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఉద్యోగాల విషయంలో, ఉద్యోగస్థుల ప్రమోషన్ విషయంలోనూ, ఈ భాష అడ్డం రాకూడదని, దక్షిణాత్యుల అభిమతం, లాల్ బహదూర్‌గారు తమ ఉపన్యాసంలో ఈ విషయాన్ని సుదీర్ఘంగా ప్రస్తావించారు. హిందీ పరీక్ష ప్యాసవుతేనే ఉద్యోగాలు ఇస్తామనిగాని, ప్రమోషన్లకు అవకాశం ఉంటుందనికాని, యేమీలేదు. అయితే ప్రతి ఉద్యోగస్థుడు హిందీ భాషను తప్పనిసరిగా నేర్చుకు తీరాల్సిందే అంటూ సందిగ్ధంగా వదిలేశారు. డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ, మాతృ భాష తప్పనిసరిగా నేర్చుకుంటారు. ఇక హిందీ భాష, దేశావసరాలకు, ఇంగ్లీషు భాషవుతే అంతర్జాతీయ ప్రాముఖ్యత దృష్ట్యా నేర్చుకోవాలి అన్నారు ఇక పండిట్ నెహ్రూ ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ, భాష నేర్చుకోవటాన్ని

రాజధాని కబుర్లు

11—వ పేజీ తరువాయి

రాజకీయాలతో ముడిపెట్టకూడదని, ఇంగ్లీషు నుంచి హిందీకి మార్చటంలో ప్రధానంగా ఉద్యోగాల విషయాల్లో భయాందోళనలు దక్షిణాదివారు వ్యక్తపరుస్తున్నారు, ఇది గట్టిగా ఆలోచించాల్సిందే అన్నారు. హిందీ భాషా వ్యాప్తికి యెవ్వరూ వ్యతిరేకులు కారని, కాని భాషా బద్ధమైన నిరంకుశత్వం వచ్చి పడుతుందేమోనని భయపడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ సభలకు విచ్చేసిన కొంత మంది ప్రతినిధులు, ఉత్తరాది వెళ్లినప్పుడు, హిందీ భాష మాట్లాడేవారి ప్రవర్తన, వారి దృక్పథం యెట్లా ఉందో చెపుతుంటే దక్షిణాదివారి భయాలు నిజమైనవే అని తేలుతోంది. ఏ భాషకైనా సహజంగా పెరిగి, పెద్దదయి, ఓ స్థానాన్ని ఆక్రమించుకునే సమయం రావాలి గాని, ఫలానా, సంవత్సరం నుంచి ఈ భాషకు ఈ స్థానం ప్రాప్తిస్తుంది అనటం అసహజం. అయితే ఆ స్థాయికి రావటానికి ఇప్పటి నుంచి సక్రమంగా ప్రయత్నించటం సమర్థనీయమే!

ఈ ఉత్సవాలతోపాటు అఖిలభారతీయ భాషా సమ్మేళనం కూడా జరగటం ఒక ప్రత్యేకత. ప్రఖ్యాత హిందీ కవి దిన్‌కర్‌జీ అధ్యక్షత వహించటం సముచితమని అందరూ శ్లాఘించారు. రెండు నదులు కలిసే చోట సంగమం అనటం, మన భారతీయ సాంప్రదాయం. ఆ విధంగానే వివిధ భాషల సమ్మేళనం కూడా అంత పవిత్రమైనదే, మనందరం కూడా మన దేశీయ అభ్యున్నతికి పాటు పడాలని, ఒకరొకరు అర్థం చేసుకోవటానికి ఇలాంటి సమ్మేళనాలు యెంతో అవసరమని అన్నారు. అన్నారు. బూర్గుల రామకృష్ణారావుగారు కూడా హైదరాబాదు పట్నం పంచవేణీ సంగమం అన్నారు. తెలుగు, కన్నడ, మరాఠీ, హిందీ, ఉర్దూ భాషల కలయికే, హైదరాబాదు ప్రత్యేకత, అందువలన ఇలాంటి భాషా సమ్మేళనం, ఈ నగరంలో జరపటం సార్థకమయిందన్నారు. ప్రజానంద శర్మగారు, ఆంధ్రప్రాంతం వదిలిపెట్టి పదహారేళ్లయిందిట. బీహార్‌లో స్థిరనివాసం యేర్పరచుకున్నారు. ఆ తర్వాత ఇటువైపుకు వచ్చే అవకాశం లభించలేదు. హిందీలో అనర్గళంగా ఉపన్యసిస్తూ, సభికుల కోరికమీద నాలుగు ముక్కలు తెలుగులో కూడా మాట్లాడారు. కాస్త తడుముకున్నా ఆయన తెలుగు ఉపన్యాసం, అందరికీ ఆనందాన్ని కలిగించింది. హరివంశరాయ్ 'బచ్చన్'గారి కావ్య పఠనం కూడా ఒక ప్రత్యేకాకర్షణ!

దక్షిణ భారత హిందీ ప్రచార సభ రాష్ట్రీయ స్థాయిలో పరిగణింప బడబోతోంది. ఈ సభ కార్యకలాపాల విషయం వచ్చినప్పుడు మాత్రం, పద్మభూషణ మోటూరి సత్యనారాయణగారి మూర్తి కళ్లల్లో మెసలక మానదు. ఆయన అచంచల కార్యదీక్ష, పట్టుదల, దీక్షతలవలనే, ఈ సభ ఈ నాటికి ఇంతవరకు వచ్చిందనటంలో సందేహంలేదు. ఇది కేవలం ప్రచారం కోసం యేర్పాటు చేసింది కనుక, కాలక్రమాన, ఆ అవసరం తీరిపోయిం తర్వాత, ఇతర నిర్మాణాత్మకమైన కార్య క్రమాన్ని రూపొందించటంలో కూడా, శ్రీ సత్యనారాయణగారు శ్రద్ధా శక్తులు కనబర్చగలరని ఆశించవచ్చు.

—ఐ. ఎల్. ఎన్. ★

ఏ కోణం నుంచి చూసినా ఈ ఒప్పందం మంచిది కాదు. పోని మానుకుందామంటే మరి కాస్త అప్రతిష్ఠ, లేనిపోని కొత్త యిబ్బందులు ఎన్నో ఏర్పడతాయి. మాటవరసకి ఆ నిరాకరణం — ఈ దేశంలో మంత్రిమండలి సంప్రతించుకునే అవసరమే లేదు, ఏ మంత్రైనా ప్రధానమంత్రి ఒప్పుదలమీద ఇట్టే చేసెస్తాడు—అవే దురభిప్రాయాన్ని కల్గించవచ్చు. పైగా ఇలాంటి ఆరోపణలు కొత్తేం కాదాయె! లోగడ శ్రీ చింతామణి దేశముఖ్ ఇలాంటి ఆరోపణ చేశారు. మంత్రి మండలికి అంటే కాబినెట్‌కు చెప్పకుండా పని చేయటంలో శ్రీ కృష్ణమీనన్ అఖండుడు మరి. కాబినెట్‌కు తెలియకుండా ఎన్నిసార్లు పనులు జరిగాయో ప్రతి మంత్రికీ లెఖ్ఖే. ఏమైనా, ఈ ఒప్పందం నిరాకరించటం అంటే—పదిమంది జనం మార్చుకోవయ్యా అంటే ఆఖరికి ప్రధాన మంత్రి కూడా తమ నిర్ణయాన్ని మార్చుకుంటారన్నమాట. అంతేకాక అంతర్జాతీయంగా ప్రధాని పరువు ప్రతిష్ఠలకు ప్రమాదం ఏర్పడటం జరుగుతుంది. మన దేశానికి వీలైనంత ఎక్కువ ఆర్థిక సైనిక సహాయం చేయాలని ప్రయత్నించే కెన్నెడీ పరిపాలనకు కొంచెం ఇరుకున పెట్టే అవకాశం పాకిస్తాన్‌కు కలుగుతుంది.

* * *

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో కుమ్ములాట మరో పసందైన విషయం. ఈ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ గుప్తాకే చట్టరీత్యా బలం ఉంది. తన మంత్రిమండలి నిర్మించుకోటం గాన్ని, తన కిష్టం

న్యూఢిల్లీ లేఖ

7— వ పేజీ తరువాయి

లేని మంత్రిని ఏ కారణం చెప్పకుండానే మంత్రివర్గంలోంచి రాజీనామా ఇవ్వమని అడిగేందుకు గాని ఆయనకు అధికారం ఉంది. కాని, కాంగ్రెస్ నిర్వహణ శాఖ అధిపతిగా ఉంటున్న శ్రీ ఎ. పి జైన్, ఆఖరికి ఉత్తరప్రదేశ్ గవర్నరుగారు జోక్యం కల్పించుకోవటం చాలా సంప్రదాయ విరుద్ధమైన విషయం.

పంజాబ్‌లో జరుగుతున్నది ఇంకో రకమైన తమాషా. అక్కడ ముఖ్యమంత్రిమీద ప్రతిపక్షాలే కాక స్వపక్షంలోనే పలువురు సభ్యులు నిర్దిష్టంగా నేరారోపణ చేయటమే గాక పైగా ఆ నేరాలు తప్పయితే శిక్ష భరించటానికి కూడా సిద్ధపడ్డారు. ఈలోగా ఆయా ప్రతిస్పర్థులలో ఒకాయనకు బాగా 'సన్మానం' జరిగింది. పరిపాలనలో న్యాయమే జరుగుతున్నట్లు అందరికీ తెలిసేందుకుగాను శ్రీ కైరాన్‌ను పదవినుండి తప్పుకోవలసిందిగా ఒకప్పుడు పంజాబ్ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ సలహా ఇచ్చారు. అయితే శ్రీ కృష్ణమీనన్ అండదండలున్న శ్రీ కైరాన్ పదవీ త్యాగానిక్కాని, తనపై జరిగే విచారణను అనుమతించటానిక్కానీ సిద్ధపడ్తారా అనేదే అనుమానం. ఆ! ఆయనకిదో లెక్క! ఇదో తుంపర జల్లులాంటిది.

* * *

ముగ్గురు కాబినెట్ మంత్రులు రాజీనామా చేయటంతో మంత్రివర్గంలో జరిగిన మార్పులు ఇటీవల ప్రకటించారు. పండిట్ కె. డి. మాలవ్య, హఫీజ్ ఇబ్రహీం (ఈయన ఇదివరకే రాజీనామా చేశారు.) రాజీనామాలతోపాటు ఆరోగ్య కారణాలను పురస్కరించుకొని శ్రీ కె. సి. రెడ్డి చేసిన రాజీనామాను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

ఈ ముగ్గురు రాజీనామాలు చేసినా ప్రధాన మంత్రి వీటికిగాను కొత్తవాళ్లెవర్నీ నియమించలేదు. బహుశా తాత్కాలికంగానే కావచ్చు, పరిశ్రమల, వాణిజ్య శాఖను రద్దు చెయ్యడమే కాక ఆ శాఖలను విడదీసి ఇప్పుడున్న సహాయ మంత్రులకే అప్పగించారు. అంటే ఇప్పుడు శ్రీయుతులు నిత్యానంద కనుంగో పరిశ్రమల శాఖను, మనూ భాయ్‌షా విదేశీ వాణిజ్యాన్ని చూస్తున్నారు. డా. కె ఎల్. రావును కొత్తగా సహాయ మంత్రిగా నియమించి ఆయనకు నీటిపారుదల(ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి) శాఖను అప్పగించటం జరిగింది. ఈవరదాకా ఈ శాఖలో సహాయ మంత్రిగా ఉన్న శ్రీ ఒ. వి. అళగేశన్‌ను అదే హోదాలో గనులు, ఇంధనాల శాఖకు మార్చారు. అంటే కేంద్రమే పూర్తిగా బాధ్యత వహించే ముఖ్యమైన శాఖలు—వాణిజ్యం, పరిశ్రమలు, గనులు, ఇంధనాల శాఖల్లాంటి వాటికి కాబినెట్ హోదాలో ప్రాతినిధ్యం లేక పోగా, 1921 లో రాష్ట్రాలకు బదలాయించిన శాఖలను చూస్తున్న మంత్రులకు కాబినెట్ హోదా ప్రాతినిధ్యం ఉంటూనే ఉంటుందన్నమాట. ఈవిధంగా పరిశ్రమల శాఖను ఇష్టం వచ్చినట్టు ఆట

న్యూఢిల్లీ లేఖ

లాడించటమనేదాన్ని కొంచెం తీవ్రంగా పరిశీలించాలి. వివిధ శాఖలను అప్పగిస్తూ, నార, మిల్లు వస్త్రాల పరిశ్రమలను వాణిజ్యశాఖకు బదిలీచేస్తూ ఇవి వ్యాపార ప్రధానమైన పరిశ్రమలు కాబట్టి వాణిజ్య శాఖకు బదిలీ చేశామని సమర్థించటం జరిగింది. ఈ సిద్ధాంతం ప్రకారం చూస్తే చిన్న పరిశ్రమలు కూడా వ్యాపార ప్రాధాన్యం క్రిందకి వచ్చేవే. వాటిని కూడా వాణిజ్య శాఖలో చేర్చాలి. ఉదాహరణకి చక్కర విషయం తీసుకోవచ్చు. మరి అది కూడా ఎగుమతి వాణిజ్యాని కుపయోగిస్తుంది కదా! కనుక అస్తవ్యస్తంగా ఉన్న ఈ పరిపాలనను సరిచేసి సుసంఘటితం చేసే ప్రయత్నము జరగటంలేదని తేలుతోంది

వివిధ రాష్ట్రాల్లోను పర్యటిస్తున్న కేంద్ర వ్యవసాయ సంఘాలు ఒక విడత తమ పర్యటన ముగించుకుని నివేదిక తయారు చేశాయి వ్యవసాయోత్పత్తికి సంబంధించిన వివిధ సంస్థలలోను పరస్పర సహకారం లోపించిందని ఆ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది. అంతేకాక ఈ సంఘాలు, వ్యవసాయ, సమాజ వికాస, నీటి ప్రణాళికల శాఖలకు ప్రాతినిధ్యం వహించే ఓ పరస్పర సహకార మండలిని ఏర్పాటు చేయవలసిందిగా కూడా సలహా ఇచ్చింది. ఇందుకు ప్రతిగా పూర్వం వాణిజ్యం పరిశ్రమలు విడిగా ఉండటంవల్ల విఫలమవుతున్నదన్న ఉద్దేశ్యంతో ఏర్పాటైన వాణిజ్య పరిశ్రమల పరస్పర సహకార మంత్రిత్వాన్ని కూడా రద్దుచేయటం జరిగింది.

ఫెర్టిలైజర్లతో సహా పెద్ద పెద్ద పరిశ్రమలు ఓ మంత్రి చేతుల్లోను, పారిశ్రామిక పథకాలు, అనుమతులు మంజూరు ఓ మంత్రి క్రింద, పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం మూడో మంత్రి క్రింద ఉంటే, దిగుమతి విధానం నాలుగో మంత్రి, పెట్టుబడి అదుపు ఐదో మంత్రి క్రిందా తయారై అధిపతి పంచకం గల ఈ పునర్నిర్మాణం కలిగించగల ఇబ్బందులను రేఖా మాత్రంగానైనా ఊహించుకోవచ్చు.

ఓ పెద్దమనిషి గొట్టముల 'ఫ్యాక్టరీ' నిర్మించాలనుకున్నా డనుకోండి అందుకు లైసెను భారీ పరిశ్రమల క్రింద ఆ శాఖకు పెట్టుకోవలసిన దరిమిలా ఆ దరఖాస్తును, రక్షణ ఆర్థిక సహకార శాఖ క్రింద ఉన్న అభివృద్ధి విభాగానికి పంపిస్తారు. తరువాత పరిశ్రమల మంత్రిగారికి లైసెన్సుకోసం చేరుతుంది. ఇహ దీనికి కావలసిన అవసర సామగ్రికి ఎంత విదేశీ మారకద్రవ్యం ఎంత అనే విషయంపై ఆర్థిక శాఖ కుస్తీ పడ్తుంది. కంపెనీ చట్టాల శాఖతో సంప్రతింపులు జరుపుతారు. ఇంక దీనికి కావలసిన అవసర సామగ్రే గాక, మన దేశంలో దొరకని ముడిపదార్థం దిగుమతికి లైసెన్సు ఇవ్వటమనేది కూడా ఆ వాణిజ్యం—కాదు. ఇప్పటి అంతర్జాతీయ వర్తకశాఖ దయాధర్మం మీద ఆధారపడి ఉంటుంది. ఇంత శ్రమా, కాలయాపన లేకండా ఓ చోటనే పని జరిగిపోయే విధంగా పరిపాలనను క్రమబద్ధం చేయుమని ప్రణాళికా సంఘం, వాణిజ్య మండలుల సమాఖ్య గోలపెడుతూనే ఉన్నాయి ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor S. Sambhu Prasad



అమరశిల్పి జక్కనలో సరోజాదేవి.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



ఇందిరాదేవి